

సీఎంను కలిసిన ఎమ్మెల్యేలు నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి

మాట నిలుపుకొన్నాం

ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టండి

ఎమ్మెల్యేలు కందుల, ముత్తుములతో సీఎం

4

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

3

ప్రకాశం

జిల్లా వార్తలు

శుక్రవారం 28, నవంబరు 2025



ఇటు పరిశ్రమలు అటు వెలిగొండ

- మార్కాపురం జిల్లాలో పెరగనున్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు
- భూముల ధరలకు రెక్కలొచ్చే అవకాశం
- పారిశ్రామికాభివృద్ధికి ప్రకాశంలో మరిన్ని వనరులు
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన నేతల ఉమ్మడి ప్రయత్నం
- గిద్దలూరు మార్కాపురం డివిజన్‌లోనే

జిల్లాల పునర్విభజన ప్రకాశం జిల్లాకు బాగా కలిసొచ్చింది. రాజకీయంగా జిల్లా నేతల ఐక్యత ఇందుకు దోహదపడింది. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి, మార్కాపురం జిల్లా ఏర్పాటుకూ నేతలంతా ఒకేమాటపై ఉండటం, సీఎంను పదేపదే కలిసి విన్నవించడం లాంటి ప్రయత్నాల కారణంగానే అది సాధ్యమైంది. చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారమే చకచకా పునర్విభజన కార్యక్రమాన్ని పూర్తిచేశారు. ఫలితంగా ఇటు ప్రకాశం, అటు మార్కాపురం జిల్లాల రూపురేఖలు మారబోతున్నాయి. ప్రకాశం పారిశ్రామికంగా బలోపేతమయ్యే అవకాశాలున్నాయి. మార్కాపురం జిల్లా నీటివనరులతోనూ, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలతోనూ, అనువైన భూములతోనూ మెరుగైన అభివృద్ధి సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి జిల్లాలోని టీడీపీ ప్రజాప్రతినిధులు ఒకేమాటపై ఉన్నారు. వైసీపీ హయాంలో జిల్లాల విభజన సందర్భంగా జరిగిన అన్యాయాన్ని మిగతా 4లో...



కొత్త జిల్లా, డివిజన్లకు గ్రీన్‌సిగ్నల్

ప్రాథమిక నోటిఫికేషన్ జారీ

అభ్యంతరాలు, సవరణలకు 28 రోజుల గడువు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

కొత్త జిల్లా, డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. తదనుగుణంగా పూర్తి సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచి విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. వాటిపై అభ్యంతరాలు, సవరణలకు ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి వినతులు, ఫిర్యాదులకు గురువారం నుంచి 28 రోజులు గడువును ఇచ్చింది. ఆ తర్వాత ప్రభుత్వం దృష్టికి వచ్చిన ఫిర్యాదులు, వినతులకు అవసరమైతే మార్పులు చేసి డిసెంబరు 30వ తేదీ లోపు తుది నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీ చేస్తుంది. ఆ రోజు నుంచి మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పాటు కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలు ప్రకాశం జిల్లాలోకి తిరిగి కలుస్తాయి. సవరణ చేసిన డివిజన్లు కూడా ఆ రోజు నుంచి అమల్లోకి వస్తాయి.

మార్కాపురం జిల్లాలో 21 మండలాలు

ప్రాథమిక నోటిఫికేషన్ ప్రకారం మార్కాపురం జిల్లా నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి రెండు రెవెన్యూ డివిజన్లతో ఏర్పాటు కానుంది. మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలు అందులో ఉంటాయి. ప్రస్తుతం మార్కాపురం డివిజన్‌లో ఉన్న 13 మండలాలతో పాటు కనిగిరి డివిజన్‌లో ఉన్న రెండు మండలాలను కలిపి 15 మండలాలతో మిగతా 4లో...

ధాన్యం సేకరణకు చర్యలు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన కలెక్టర్

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో లేట్ రబీలో వరి ధాన్య సేకరణ డిసెంబర్ లేదా జనవరి నుంచి ప్రారంభమవుతుందని కలెక్టర్ రాజాబాబు తెలిపారు. గురువారం అమరాతి నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ దృష్టికి కలెక్టర్ రాజాబాబు తీసుకెళ్లారు. అందుకు సంబంధించి ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వ వసతిగృహాల్లో కమ్యూనిటి కాంప్లెక్స్ పనులు వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాలు, గురుకుల పాఠశాలలకు ప్రభుత్వం మంజూరు చేసిన కమ్యూనిటీ కాంప్లెక్స్ నిర్మాణాలను వెంటనే పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నాక్యాంటీన్ల పనితీరు మెరుగు పర్చడంతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంతృప్తిచెందేలా పరిష్కారం ఉండాలన్నారు. రాష్ట్రంలో కోస్తా జిల్లాల్లో రానున్న రెండు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం సేకరణ నిలుపుదల చేయాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీసీలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లాసంక్షేమశాఖ అధికారి లక్ష్మానాయక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

రుచిగా.. శుచిగా..!

ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనానికి పెరిగిన ఆదరణ

వైసీపీ హయాంలో విద్యార్థుల సగటు శాతం 80

ప్రజా ప్రభుత్వం వచ్చాక 98 శాతానికి పెరుగుదల

సన్న బియ్యంతో ఆహారం వండటంపై హర్షం

5

కదులుతున్న అవినీతి డొంక!



మెప్మా కార్యాలయంలో విచారణ జరుపుతున్న అధికారులు

విచారణలో విస్తుపోయే వాస్తవాలు

సీవో, ఆర్పీలు డొంక తిరుగుడు సమాధానాలు

మెప్మాలో నిరక్షరాశ్యులను మోసం చేశారని

విచారణ కమిటీ ప్రాథమిక నిర్ధారణ

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో అవినీతి డొంక కదులుతోంది. అమాయకులైన సభ్యులను మోసం చేసి ఆర్పీలు భారీగా దోచేసినట్లు నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. మొత్తంగా ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనాలపై మెప్మా ఉన్నతాధికారులు స్పందించారు. ఈ మేరకు మేనేజింగ్ డైరెక్టర్ సునీల్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో మెప్మా స్టేట్ మిషన్ మేనేజర్లతో కూడిన ఐదుగురు బృందం వి.ప్రభావతి, ఆర్.ఆదినారాయణ, కే.రాధాకుమారి, శ్రీనివాస్, రమేష్ గురువారం ఒంగోలు వచ్చారు. మెప్మా జిల్లా కార్యాలయంలో విచారణ చేపట్టారు. కేశవస్వామిపేటలోని యానాది సామాజికవర్గానికి చెందిన 40 గ్రూపులు ఉండగా, రోజువారీ కూలి చేసుకునే మహిళలు కొందరు హాజరు కాలేకపోయారు. ఎనిమిది గ్రూపులకు సంబంధించి సభ్యులు హాజరై తమకు జరిగిన అన్యాయాన్ని విచారణ అధికారులకు వివరించారు. దీంతో ఆ గ్రూపు బాధ్యతలు చూసే దివ్య శాంతిని, సీవోలు మాధవీలత, ఉషారాణి, అప్పటి సీఎంఎం కొండయ్యను బాధితుల ఎదుట ఉంచి ప్రశ్నించారు. ఒక్కొక్కరు చెప్పిన వివరాలను వీడియో ద్వారా రికార్డు చేయడంతోపాటు, రాతపూర్వకంగా రికార్డు చేశారు. అయితే తమకు తెలియకుండా ఆర్పీ దివ్యశాంతి రుణాలు తీసుకుందని వారు వివరించారు. అయితే తాము తీసుకోని రుణాలకు బ్యాంకర్ల నుంచి నోటీసులు రావడంపై బాధిత మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో వారి ఫిర్యాదులను నమోదు చేసుకున్న విచారణ అధికారులు ఆర్పీ దివ్యశాంతి, సీవో మాధవీలతను గట్టిగా ప్రశ్నించారు. ఏ విధంగా రుణాలు తీసుకుంటారని నిలదీశారు. అయితే వారి నుంచి పొంతన లేని సమాధానాలు రావడంతో విచారణ అధికారులు సీరియస్ అయ్యారు. అసలు మీ విధులేమిటి? ఏం చేస్తున్నారు? సమావేశాల నిర్వహణ రికార్డులు చూపించాలని ఆదేశించారు. వారి వద్ద ఎలాంటి రికార్డులు లేకపోవడంతో ఆర్పీ, సీవో తెల్లమొహం వేశారు.

అవినీతి వాస్తవమే..

2022 నుంచి జరుగుతున్న భాగోతాలు ఒకొక్కటిగా వెలుగులోకి రావడంపైనా విచారణ అధికారులు ఆశ్చర్యపోయారు. అమాయక మహిళలను, ముఖ్యంగా నిరక్షరాశ్యులను మోసం చేసిన వారిపై శాఖపరంగా కఠిన చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. ప్రత్యేకించి రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించే విధంగా వారు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అనంతరం విచారణ అధికారులైన ఆదినారాయణ మీడియాతో మాట్లాడుతూ ఎండీ ఆదేశాలతో ఒంగోలులోని ఎస్టీలకు జరిగిన అన్యాయంపై విచారణకు విచ్చేసినట్లు వివరించారు. అయితే తమ విచారణలో అవినీతి వాస్తవమే అని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా పేదలైన మహిళల పేరుతో భారీగానే రుణాలు పొందారని తెలుస్తోందన్నారు. పూర్తిస్థాయి విచారణ నివేదికను సిద్ధం చేసి ఎండీకి నివేదిస్తామని, మిగతా 4లో...



రాష్ట్రీయ రహదారికి మరమ్మతులు చేస్తున్న అధికారులు

రూ.15లక్షలతో ఆర్‌అండ్‌బీ రోడ్డుకు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కొమరోలు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పామూరుపల్లి శివాలయం ఎదురుగా రహదారిపై లోతైన గుంతలతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారని ఈనెల 18న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'గుంతల బొమ్మాళి' కథనానికి ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించారు. కథనాన్ని చూసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి రహదారికి వెంటనే మరమ్మతులు చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు జిల్లా సరిహద్దు గ్రామమైన తిమ్మారెడ్డిపల్లి నుంచి తాటిచెర్లమోటు వరకు ఉన్న రోడ్డుకు గుంతలు పూడ్చి తారు వేసేందుకు ప్రభుత్వం రూ.15లక్షల అత్యవసర నిధులను మంజూరు చేయించి పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆర్‌అండ్‌బీ డీఈ ఆలపాటి రాంబాబు, ఏఈ సుధాకర్‌రావుల పర్యవేక్షణలో పామూరుపల్లి శివాలయం వద్ద నుంచి పనులను ప్రారంభించారు. గుంతలను పూడ్చేందుకు నాణ్యమైన మెటీరియల్ వాడి భవిష్యత్తులో మళ్లీ గుంతలు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. వీరి వెంట కాంట్రాక్టర్ కృష్ణమోహన్ రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

పాలకూట విషం

విచ్చలవిడిగా కల్తీపాల తయారీ

నిద్రపోతున్న ఆహార భద్రతాశాఖ అధికారులు

ఆరు నెలలకొకసారి మొక్కుబడిగా తనిఖీలు

అక్రమార్కులతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలు



దర్శి ప్రాంతంలో పాలు కొనుగోలు చేసి తాగాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఇక్కడ గేదెల పాలకు బదులు కాలకూట విషంతో సమానమైన కల్తీపాలు విచ్చలవిడిగా తయారవుతున్నాయి. కల్తీపాలు తాగితే ప్రజలు ఒళ్లునొప్పులు, జ్వరాలబారిన పడుతున్నారు. దీంతో పాలు కొనుగోలు చేయాలంటేనే భయపడుతున్నారు. దర్శి ప్రాంతంలో కల్తీపాల తయారీ కుటీర పరిశ్రమగా తయారైంది. కొంతమంది అక్రమార్కులు ఎలాంటి పెట్టుబడి లేకుండా కల్తీపాల తయారీతో ప్రతినెలా లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు. వీటిని అరికట్టాల్సిన ఆహార భద్రతాశాఖ అధికారులు మొద్దు నిద్రపోతున్నారు. ఆరు నెలలకొకసారి మొక్కుబడిగా తనిఖీలు చేసి వెళ్లిపోతున్నారు. దీంతో కల్తీ వ్యాపారులు ఆడిందే ఆటగా మారింది.

దర్శి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కొన్ని నెలలక్రితం పోలీసు అధికారులు నియోజకవర్గంలో పాల కేంద్రాల్లో, డెయిరీల్లో విస్తృతంగా తనిఖీలు చేశారు. ఆ సమయంలో అక్రమార్కులు భయపడి కొంతకాలం కల్తీపాల తయారీని మానుకున్నారు. ప్రస్తుతం మళ్లీ కల్తీపాల తయారీ జోరుగా సాగుతోంది. ప్రస్తుతం గేదెలు ఈనే సమయం కావటంతో సాధారణంగా మార్కెట్‌కు పాలు అధికంగా వస్తాయి. ఇదే అదునుగా భావించిన అక్రమార్కులు ముమ్మరంగా కల్తీపాలు తయారుచేసి విక్రయిస్తున్నారు. పాల విక్రయ కేంద్రాల నిర్వాహకులు కల్తీపాలు ఏవో, నిజమైన పాలు ఏవో గుర్తించలేకపోతున్నారు. దీంతో పాలన్నీ కలిపి విక్రయిస్తుండటంతో ఆ పాలు తాగిన ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. కల్తీపాలల్లో చిక్కగా వచ్చేందుకు పాలపొడి జిగురుగా వచ్చేందుకు పామాయిల్, నురుగు వచ్చేందుకు యూరియా లేదా సల్ఫర్ పొడి కలిపి కొద్దిపాటి మామూలు పాలు అందులోపోసి మిక్సీ ద్వారా కలిపి కల్తీపాలు తయారుచేస్తున్నారు. తొలిరోజు కల్తీపాలు గుర్తించే పరిస్థితి ఉండదు. మరుసటి రోజుకు కల్తీపాలు దుర్వాసన రావటంతో పాటు విరిగిపోతున్నాయి. పాల కొనుగోలుదారులు పాలు విరుగుతున్నాయని విక్రయ కేంద్రాల వారిని అడుగుతుండగా ముర్రుపాలు కావటంతో చిక్కగా వస్తున్నాయంటున్నారు. కానీ కల్తీపాలు తయారు చేసి కేంద్రాలకు సరఫరా చేస్తున్న విషయాన్ని గుర్తించటంలేదు. కొంతమంది కల్తీపాల ఉత్పత్తిదారులు పాలశీతల కేంద్రాలదారులతో కుమ్మకై తక్కువ ధరకు తరలిస్తున్నారు. పాల శీతలకేంద్రాల నిర్వాహకులు ల్యాక్టో మీటర్ల ద్వారా పరిశీలించి మంచిపాలుగా నిర్ధారించుకున్న తర్వాతే కొనుగోలుచేయాలి. కొంతమంది పాలశీతల కేంద్రాల నిర్వాహకులు కల్తీపాలు తక్కువ ధరలకు వస్తుండటంతో వ్యాపార లబ్ధికోసం ఆ పాలు కొనుగోలుచేసి మామూలు పాలలో కలిపి విక్రయిస్తున్నారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కల్తీపాల మిగతా 4లో...

ఎస్బీ డీఎస్పీగా చిరంజీవిరావు

- బాధ్యతల స్వీకరణ



ఒంగోలు క్రైం,నవంబరు 27(ఆంధ్రజ్యోతి): జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా టి.చిరంజీవిరావును నియమించారు. ఆ మేరకు ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు వెయిటింగ్‌లో ఉన్న చిరంజీవిరావును ఎస్బీ డీఎస్పీగా నియమిస్తు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రాయలసీమ ప్రాంతంలో పోలీసు శాఖలో వివిధ హోదాలలో పనిచేసిన ఆయన ప్రస్తుతం డీజీపీ కార్యాలయంలో వెయిటింగ్‌లో ఉన్నారు. అయితే ఏడాదిన్నర కాలంగా స్పెషల్ బ్రాంచ్‌కి డీఎస్పీ లేకుండానే విధులు నిర్వహిస్తున్నారు. గతంలో సురేష్‌బాబుకు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా పోస్టింగ్ ఇచ్చినప్పటికి ఆయనకు ఎస్సీ, ఎస్టీ సెల్ విధులు అప్పగించారు. అనంతరం రెండు నెలల క్రితం ఆయన ఉద్యోగ విరమణ చేయడంతో ఖాళీ ఏర్పడింది. దీంతో డీఎస్పీ చిరంజీవిరావుకు పోస్టింగ్ ఇచ్చారు. బాధ్యతలు చేపట్టిన చిరంజీవిరావును స్పెషల్ బ్రాంచ్ అధికార్లు, సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

సినీ పక్కీలో చోరీ ఆపై డ్రస్ మార్చి పరారీ

రైలులో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

రూ.48.10 లక్షలు విలువైన సొత్తు చోరీ

సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు

వివరాలు వెల్లడించిన రైల్వే డీఎస్పీ

మెయిన్‌లో

మాట నిలుపుకున్నాం

ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టండి

ఎమ్మెల్యేలు కందుల, అశోక్‌లతో సీఎం

(ఒంగోలు, ఆంధ్రజ్యోతి)

'ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం. మీ వంతుగా జిల్లా అభివృద్ధిలో కీలక బాధ్యత పోషించి రాజకీయంగా పార్టీ బలోపేతం అయ్యేందుకు కృషి చేయండి' అని సీఎం చంద్రబాబు మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డిలకు సూచించారు. గురువారం మధ్యాహ్నం సచివాలయంలో ముఖ్యమంత్రిని ఇద్దరు ఎమ్మెల్యేలు కలిశారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయటం పట్ల ధన్యవాదాలు తెలిపారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి గిద్దలూరు నియోజకవర్గాన్ని మార్కాపురం డివిజన్‌లో ఉంచటం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆ సందర్భంగా చంద్రబాబు వారితో మాట్లాడుతూ 'ప్రజలకు మనమిచ్చిన అన్ని హామీలనూ నెరవేర్చుతున్నాం. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. మీరు ప్రజలతో మరింత చేరువగా ఉండి పార్టీని కూడా బలోపేతం చేయండి' అని సూచించారు. పాలనా, పార్టీ వ్యవహారాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా సహించేది లేదని కూడా హెచ్చరించారు.



Vamsi Nandipati Entertainment LLP release

విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ సస్పెన్షన్

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన స్కూలు అసిస్టెంట్(తెలుగు) ఉపాధ్యాయుడు బక్కమంతుల వినయ్‌కుమార్ సస్పెన్షన్ చేస్తూ గురువారం రాత్రి డీఈవో కిరణ్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. నాగులుప్పలపాడు మండలం హెచ్.నిడమానూరు జడ్పీ హైస్కూలు ప్లస్‌లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న వినయ్‌కుమార్ విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో బుధవారం వారి తల్లిదండ్రులు దాడి చేసిన విషయం విదితమే. దీనిపై స్పందించిన కలెక్టర్ రాజాబాబు సమగ్ర విచారణకు ఆదేశించడంతో విద్యాశాఖాధికారులు విచారణ చేపట్టారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించడంతో వినయ్‌కుమార్ విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తనపై విచారణ

నాగులుప్పలపాడు: కళాశాల విద్యార్థినుల పట్ల ఉపాధ్యాయుడు బక్కమంతల వినయ్‌కుమార్ అసభ్యంగా ప్రవర్తించినట్లు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు హెచ్‌ఎం లింగంగుంట శ్రీనివాసరావు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో బి.నిడమానూరు హైస్కూల్‌లో డిప్యూటీ డీఈవో చంద్రమౌళేశ్వరరావు, బాలికలు, చిన్నారుల అభివృద్ధి అధికారి హేమలత గురువారం విచారణ చేపట్టారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులను విడివిడిగా విచారించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నటు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవోలు తిరుమలశెట్టి రవి, ఈవీ రమణయ్య పాల్గొన్నారు.

కదులుతున్న అవినీతి డొంక

(3వపేజీ తరువాయి)

బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పీడీ శ్రీహరి మాట్లాడుతూ ఒంగోలులోని ఒక్కొక్క సీవోకు మూడు గ్రూపుల బాధ్యతలు అప్పగించి, విచారణకు ఆదేశించామన్నారు. సమావేశాలు, బుక్ నిర్వహణ, బ్యాంకు పాస్‌పుస్తకాలు, తీర్మాన పత్రాలు తదితర అంశాలపై విచారణ చేయడంతోపాటు బాధితుల ఫిర్యాదులను రాతపూర్వకంగా, వీడియో రికార్డు ద్వారా నమోదు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. రెండు, మూడు రోజుల్లో విచారణ పూర్తిచేసి, మెప్మా ఎండీ, కలెక్టర్‌లకు అందజేస్తామని వివరించారు.

నేటి నుంచి జేసీ కమిటీ విచారణ

మెప్మాలో జరుగుతున్న బోగస్ గ్రూపుల తయారు, పొదుపు సభ్యుల పేరుతో భారీగా దోచేసిన కథనాలపై స్పందించిన కలెక్టర్ రాజాబాబు ఇప్పటికే జేసీ గోపాలకృష్ణ చైర్మన్‌గా, డీఆర్‌డీఏ పీడీ నారాయణ, జడ్పీ సీఈవో చిరంజీవి నేతృత్వంలో విచారణకు ఆదేశించారు. జేసీ కమిటీ శుక్రవారం నుంచి విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. అయితే మెప్మాలో జరిగిన అవినీతి వ్యవహారాలపై వరుసగా విచారణలు మొదలుకావడంతో అవినీతికి పాల్పడిన ఆర్పీలు, సీవోలు, సీఎంఎంలు, బ్యాంకు లింకేజీ అధికారితోపాటు అందులో భాగస్వాములైన వారిలో వణుకు మొదలైంది.

వెటర్నరీ పదం వాడకూడదని మాట్లాడటం బాధాకరం

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : పశువైద్య విద్యలో డిగ్రీ లేకుండా వెటర్నరీ పదం వాడకూడదని రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ పీవీ లక్ష్మయ్య మాట్లాడటాన్ని రాష్ట్ర పశుసంవవర్ధకశాఖ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్స్ ఫెడరేషన్, జిల్లా శాఖ వీఏ, ఎల్‌ఎస్ఏ, జేవీవో అండ్ వీఎల్‌వో కార్యవర్గ సభ్యులు ఖండించారు. గురువారం ఆ మేరకు పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఎస్.వెంకటేశ్వరరావుకు ఏపీఎన్‌జీవీవో చైర్మన్ టీవీ రమేష్‌బాబు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర పశుసంవర్ధకశాఖ పారా వెటర్నేరియన్స్‌కు, అధికారుల మధ్య లేనిపోని అపోహలు, వివాదాలకు తావిస్తూ గందరగోళానికి గురిచేస్తున్న పీవీ లక్ష్మయ్యను ఆ పదవిని నుంచి వెంటనే తొలగించాలని ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కో చైర్మన్ కే శంకరరావు, కార్యవర్గ సభ్యులు ఎం. కోటేశ్వరరావు, పీ. శ్రీనివాసరావు, బి. ప్రభావతి, తులశమ్మ, సుశీల, శాంతకుమారి, పీ వెంకటేశ్వర్లు, ఎం.అంకమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పశుసంవర్ధకశాఖ అధికారి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఫెడరేషన్ నాయకులు

రాజ్యాంగ ద్రోహి మోదీ

ఏఐసీసీ కార్యదర్శి జావేద్

ఒంగోలు క్రైం, నవంబరు 27(ఆంధ్రజ్యోతి) : భారతదేశం కోసం అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని హక్కులను ఉల్లంఘిస్తూ పేదప్రజలపై పన్నుల భారం మోపి కేంద్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఏఐసీసీ కార్యదర్శి నదీమ్ జావేద్ విమర్శించారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై జరిగిన సమావేశానికి డీసీసీ అధ్యక్షుడు షేక్ సైదా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జావేద్ మాట్లాడుతూ టీడీపీ బీజేపీతో పొత్తుపెట్టుకొని ప్రశాంత రాష్ట్రంలో మతం పేరుతో చిచ్చు పెడుతున్నాయని మండిపడ్డారు. అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలివేసి చంద్రబాబునాయుడు, జగన్‌మోహన్‌రెడ్డిలు ఇరువురు నరేంద్ర మోడీతో అంటకాగుతూ వ్యవస్థలను నిర్వీరం చేస్తున్నారన్నారు. పేద ప్రజలకు అండగా ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు జాన్‌బాబు, బీవై కిరణ్, మేకల సతీష్, వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నదీమ్‌జావేద్, పక్కన సైదా తదితరులు

కొత్త జిల్లా, డివిజన్లకు గ్రీన్‌సిగ్నల్

(3వపేజీ తరువాయి)

మార్కాపురం డివిజన్ ఏర్పాటు అవుతుంది. అందులో గిద్దలూరు నియోజకవర్గంలోని గిద్దలూరు, బేస్తవారపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు, మండలాలతో పాటు ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు, అలాగే మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం రూరల్, తర్లుబాడు మండలాలు, ప్రస్తుతం కనిగిరి డివిజన్‌లో ఉన్న పొదిలి, కొనకనమిట్ల మండలాలతో కలిపి మార్కాపురం డివిజన్ కొనసాగుతంది. కనిగిరి రెవెన్యూ డివిజన్‌లో హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పిసీ పల్లి, సీఎస్‌పురం, పామూరు మండలాలు మార్కాపురం జిల్లాలో ఉంటాయి.

అద్దంకి రెవెన్యూ డివిజన్

కొత్తగా ఏర్పడే అద్దంకి రెవెన్యూ డివిజన్‌లో అద్దంకి, దర్శి నియోజకవర్గాల్లోని మండలాలు ఉంటాయి. ప్రస్తుతం చీరాల డివిజన్‌లో ఉండి బాపట్ల జిల్లాలో కొనసాగుతున్న అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, పంగులూరు, కొరిశపాడు మండలాలతో పాటు దర్శి నియోజకవర్గంలో ఉండి ఒంగోలు డివిజన్‌లో ఉన్న ముండ్లమూరు, తాళ్లూరు, కనిగిరి డివిజన్‌లో ఉన్న దర్శి, దొనకొండ, కురిచేడు మండలాలు ఈ డివిజన్ ఉంటాయి. ఈ 10 మండలాలతో కూడిన అద్దంకి, దర్శి నియోజకవర్గాలు ప్రకాశంలో కొనసాగుతాయి.

కందుకూరు డివిజన్

ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ఉన్న కందుకూరు నియోజకవర్గంలోని కందుకూరు, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు, వలేటివారిపాలెం మండలాలతో పాటు కనిగిరి డివిజన్‌లో ఉన్న కొండపి నియోజకవర్గానికి చెందిన మర్రిపూడి, పొన్నలూరు మండలాలు కందుకూరు డివిజన్‌లో ఉంటాయి. ఆ తర్వాత డివిజన్ మొత్తం ప్రకాశం జిల్లాలో కలిసి పోతుంది. ప్రస్తుతం ఒంగోలు డివిజన్‌లో ఉన్న మండలాల్లో తాళ్లూరు, ముండ్లమూరు, అద్దంకిలోకి పోయినందున ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాలోని మొత్తం మండలాలతో పాటు కొండపి నియోజకవర్గంలోని టంగుటూరు, కొండపి, జరుగుమల్లి, సింగరాయకొండ మండలాలు ఒంగోలు డివిజన్‌లోనే కొనసాగుతాయి.

ఇటు పరిశ్రమలు.. అటు వెలిగొండ

(3వపేజీ తరువాయి)

ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానే ఉన్నారు. మంత్రులు రవికుమార్, స్వామి సారథ్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులంతా గత ఏడాదిన్నర కాలంలో ఆరుసార్లకుపైగా ముఖ్యమంత్రిని కలిసి జిల్లా పునర్విభజన అంశాన్ని ప్రత్యేకంగా గుర్తుచేశారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు, అద్దంకి, కందుకూరు తిరిగి ప్రకాశంలో కలిపితే రెవెన్యూ డివిజన్లు, మండలాల చేర్పులు, మార్పులపై జిల్లా నాయకులు నివేదిక రూపొందించి ప్రభుత్వానికి ఇచ్చారు.

మంత్రి రవికుమార్ కృషితో అద్దంకి డివిజన్

మంత్రి రవికుమార్ మంత్రి అయిన తర్వాత అద్దంకి డివిజన్ ఏర్పాటును కోరుతూ తొలి లేఖను సీఎంకు ఇచ్చారు. అదే ఇప్పుడు దర్శి నియోజకవర్గం ప్రకాశంలో ఉండేందుకు దోహదపడింది. దర్శి, అద్దంకి రెండు నియోజకవర్గాలను కలిపి అద్దంకి కేంద్రంగా డివిజన్ ఏర్పాటు వల్ల దర్శి నియోజకవర్గ ప్రజలకు చిరకాలం నుంచి ఉన్న పెద్ద సమస్య తీరినట్లు అయింది. అటు కందుకూరు డివిజన్‌లో సుమారు 40ఏళ్లపాటు దర్శి నియోజకవర్గం ఎక్కువ ప్రాంతం ఉంది. తాళ్లూరు ప్రాంతం మాత్రమే ఒంగోలు డివిజన్‌లో ఉంది. అయితే మొత్తం దర్శి నియోజకవర్గం అద్దంకి డివిజన్‌లో ఉండటం వల్ల వారికి చేరువలో డివిజన్ కేంద్రం వచ్చినట్లు అయింది.

కొండపి విషయంలో మంత్రి కృషి

కందుకూరును ఒంగోలు జిల్లాలో కలిపినా ఒంగోలుకు చేరువలో ఉన్న కొండపిలోని నాలుగు మండలాలను కందుకూరు డివిజన్‌లో కలపకుండా చూసుకోవటంలో మంత్రి స్వామి ముందు నుంచి ప్రయత్నించి సఫలీకృతులయ్యారు. ఒక నియోజకవర్గం మొత్తం ఒక డివిజన్‌లో ఉండాలనే నిబంధనపై ఆయన మంత్రివర్గ ఉపసంఘం సభ్యులతో భేటీ అయి సమస్యను వివరించారు. నాలుగు మండలాలను ఒంగోలు డివిజన్‌లో, రెండు మండలాలను కందుకూరులో ఉండేలా చేసుకోగలిగారు.

● అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను తిరిగి ప్రకాశంలో కలిపే విషయంలో రవికుమార్, కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు పదేపదే ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్‌లను కలవటంతోపాటు మంత్రివర్గం ఉపసంఘంతో అనునిత్యం టచ్‌లో ఉండటం కూడా కలిసొచ్చింది. అద్దంకిని బాపట్లలోనే ఉంచాలని ఆ జిల్లా కలెక్టర్ నివేదికలు పంపగా రవికుమార్ ఆ ప్రయత్నాలను ఆపుకోగలిగారు. కేవలం బల్లికురవ ప్రాంతంలోని గ్రానైట్‌ను దృష్టిలో ఉంచుకని అద్దంకిని బాపట్లలో ఉంచుకోవాలనే ప్రయత్నం తీవ్రంగానే జరిగింది. పట్టువదలని విక్రమార్కుడిలా అద్దంకి ప్రకాశంలో కలిసేలా మంత్రి రవికుమార్ చేసుకోగలిగారు.

● రామాయపట్నం ఓడరేవును దృష్టిలో ఉంచుకొని కందుకూరును నెల్లూరులోనే కొనసాగించేలా ఒక బలమైనవర్గం ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. ప్రకాశంజిల్లాలోని టీడీపీ నేతలందరి సహకారంతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు సరైన సమయంలో స్పందించి ఆ ప్రయత్నాలను అడ్డుకోగలిగారు.

● గిద్దలూరు మార్కాపురం డివిజన్‌లోనే

ప్రస్తుతం గిద్దలూరు నియోజకవర్గం కనిగిరి డివిజన్‌లో ఉండబోతుందనే సమాచారం చర్చనీయాంశంగా మారింది. మంత్రివర్గ ఉపసంఘం అలాగే ప్రతిపాదించినట్లుగా వార్తలు వచ్చాయి. అయితే ఆ ప్రతిపాదనలను వెనక్కు తీసుకున్నారని గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. గిద్దలూరుకు ప్రత్యేక డివిజన్ కేంద్రం ఇవ్వలేకపోతే ప్రస్తుతం ఉన్నట్లు మార్కాపురం డివిజన్‌లోనే తమ ప్రాంతాన్ని ఉంచాలని మంత్రివర్గం ఉపసంఘం సభ్యుల వద్ద వత్తిడి చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి నుంచి కూడా ఆమోదం లభించిందని గిద్దలూరు నియోజకవర్గం మార్కాపురం జిల్లాలో ఉండటంతో పాటు మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లోనే ఉంటుందని అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు.

పారిశ్రామిక ప్రకాశం

● అందుబాటులో ఉన్న వనరులను పరిశీలిస్తే ప్రకాశం జిల్లా పారిశ్రామిక జిల్లాగా మారే అవకాశం కనిపిస్తోంది. చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ నిక్షేపాలకు తోడు అద్దంకి నియోజకవర్గం రావటంతో బ్లాక్ గ్రానైట్ గనులన్నీ జిల్లాలోకి రానున్నాయి.

● రామాయపట్నం ఓడరేవు నిర్మాణం కూడా శరవేగంగా జరుగుతున్నందున దాని అనుబంధ పరిశ్రమలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి.

● దర్శి నియోజకవర్గం ప్రకాశంలోనే ఉంటున్నందున దొనకొండ కారిడార్‌లో ఏర్పడబోయే పరిశ్రమలు ప్రకాశం జిల్లా పరిధిలోనే ఉండబోతున్నాయి.

● ఇక తీర ప్రాంతం, రైలు, రోడ్డు సౌకర్యాలు ఉండటం కూడా ప్రకాశం అభివృద్ధిలో కీలకంగా ఉన్న విషయం తెలిసిందే.

మార్కాపురానికి వెలిగొండే ప్రాణం

● కొత్తగా ఏర్పడే మార్కాపురం జిల్లా అభివృద్ధిలో వెలిగొండ ప్రాజెక్టే కీలకం కానుంది. జిల్లా ఏర్పాటుతోపాటు ప్రభుత్వం చిత్తశుద్ధితో వెలిగొండ ప్రాజెక్టు పూర్తిచేస్తేనే ఫలితం ఉండబోతుంది.

● రైల్వే, రోడ్డు రవాణా సౌకర్యాల విస్తరణ ఇప్పటికే ప్రారంభం అయినందున ఆ జిల్లా అభివృద్ధిలో కీలకం కానున్నాయి.

● సాగునీటి ప్రాజెక్టులకు తోడు అపారంగా ప్రభుత్వ భూములు కూడా ఉన్నందున విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఆ జిల్లాలో పెరిగే అవకాశం ఉంది.

● పాలన అందుబాటులోకి రావటంతోపాటు సాగు, తాగునీటి సౌకర్యాలు మెరుగుపడి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు కూడా పెరిగే అవకాశం ఉన్నందున భూముల ధరలకు రెక్కలు రాబోతున్నాయి.

● నాలుగున్నర దశాబ్దాల క్రితం వెనుకబడిన ప్రాంతం అభివృద్ధే లక్ష్యంగా ఏర్పాటైన ప్రకాశం జిల్లాకు ఈ పునర్విభజన అనంతరం ఎంతో కొంత కలిసిరావటం ఖాయమన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

'పాల'కూట విషం

(5వపేజీ తరువాయి)

తయారీ కుటీర పరిశ్రమగా మారింది. అనేక గ్రామాలకు విస్తరించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమార్కులు తొలుత బయపడి కొంతకాలం మౌనంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం మళ్లీ రెచ్చిపోతున్నారు. కల్తీ పాల తయారీని అరికట్టకపోతే ప్రజలు రోగాల బారినపడి మరికొంత ఇబ్బందులు పడే ప్రమాదముంది. ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గుర్తించి కల్తీపాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank – స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్, కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ఫోన్: 7901626759

బుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

తేది: 17.11.2025 ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank – స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్, కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. 7901626759

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

తేది: 25.11.2025, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ICICI Bank – బహిరంగ ప్రకటన – బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

తేది: 28.11.2025 సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

SHRIRAM Finance – శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డిమాండ్ ప్రకటన

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. TENALTF1912190001

ప్రదేశం: గుంటూరు అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రుచిగా.. శుచిగా...!



కొత్తగొల్లవిడిపిలోని జెడ్పీహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి పెరిగిన ఆదరణ

వైసీపీ హయాంలో విద్యార్థుల సగటు శాతం 80

ప్రజా ప్రభుత్వం వచ్చాక 98 శాతానికి పెరిగిన వైనం

గతంలో అన్నం లావుగా, మెత్తగా ఉండేదంటున్న విద్యార్థులు

ఈ ఏడాది నుంచి సన్న బియ్యంతో ఆహారం వండుతుండడంపై హర్షం

ఎర్రగొండపాలెం రూరల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి ఆదరణ పెరిగింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మధ్యాహ్న భోజన పథకంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చింది. బడులకు వచ్చే పేద విద్యార్థులకు రుచికరంగా, శుచికరంగా నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకుంది. ఈ ఏడాది నుంచి పాఠశాలలకు సన్నబియ్యం సరఫరా చేస్తోంది. దీంతో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తినేవారి సంఖ్య గణనీయంగా పెరిగిందని విద్యాశాఖ అధికారుల లెక్కలు చెబుతున్నాయి.



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న సిబ్బంది, పరిశీలిస్తున్న అధికారులు

ఎర్రగొండపాలెం మండలం వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలు 49, ప్రాథమికోన్నత పాఠశాలలు 3, ఉన్నత పాఠశాలలు 10 ఉండగా మొత్తం అన్ని పాఠశాలలు కలిపి 62 ఉన్నాయి. వీటిల్లో మొత్తం 6,579 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో సగటున 5,346 హాజరు కాగా 5,251 మంది విద్యార్థులు మధ్యాహ్నభోజనానికి హాజరవుతారని అధికారులు తెలిపారు. సన్న బియ్యం సరఫరాకు ముందు మధ్యాహ్న భోజనం తినే విద్యార్థుల 80 శాతం ఉంటే ప్రస్తుతం 98 శాతం ఉందని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.

జూనియర్ కాలేజీలో కూడా 97శాతం

గత వైసీపీ పాలనలో జూనియర్ కాలేజీలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని నిలిపివేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి ఆ పథకాన్ని అమలు చేసింది. కళాశాలలో మొత్తం విద్యార్థులు 226కు గాను సగటున 180 హాజరు కాగా 175 మంది 97 శాతం విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

పెంచిన వంట చార్జీలు

మధ్యాహ్న భోజనం(వంట చేసే) వారి ఇబ్బందులు, పెరిగిన కూరగాయలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి చార్జీలు కూడా పెంచడంతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులకు మంచి రుచికర, నాణ్యమైన భోజనాలు అందించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యాశాఖకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ఇంటి భోజనాన్ని మైమరిపిస్తుంటుంది



ఎం. సాయివైశాలి, 8వ తరగతి, కొత్త గోళ్లవిడిపి, (జెడ్పీహెచ్ఎస్)

పాఠశాలలకు సన్నబియ్యం సరఫరా చేసనప్పటి నుంచి అన్నం నాణ్యత చాలా బాగుంది. ఇంటిలో అన్నం తిన్నట్టే రుచిగా ఉంటోంది. రోజుకో కూర రుచికరంగా వండుతున్నారు. గతంలో అన్నం లావుగా, మెత్తగా ఉండేది. సరిగా తినే పరిస్థితి ఉండేది కాదు. కాని ఇప్పుడు అందరం కడుపునిండా తింటున్నాం.

98 శాతం విద్యార్థులు భోజనం చేస్తున్నారు



మల్లునాయక్, ఎంఈవో 2, వై పాలెం

ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో చాలా మార్పులు వచ్చాయి. సన్న బియ్యం సరఫరా తర్వాత మధ్యాహ్న భోజనం తినే విద్యార్థుల శాతం గణనీయంగా పెరిగింది. నాణ్యత, రుచికి తగ్గకుండా భోజనం అన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్నాం.

పొదిలి, టంగుటూరులో ముగిసిన పొగాకు వేలం

పొదిలి వేలం కేంద్రంలో రూ.304.23 కోట్ల మేర కొనుగోలు

అనుమతి ఇచ్చింది 11.11 మిలియన్లు

కొనుగోలు చేసింది 15.04 మిలియన్లు



చివరిరోజు పొగాకు వేలం నిర్వహిస్తున్న అధికారులు

పొదిలి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : పొదిలిలోని పొగాకు వేలం కేంద్రం నిర్వహణ 208 రోజులు ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా సాగి గురువారంతో ముగిసింది. చిన్నచిన్న అవాంతరాలు మినహా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ జరగడం ఇదే మొదటిసారి. వేలం కేంద్రం పరిధిలో పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి, తర్లుపాడు, దొనకొండ, కురిచేడు, కంభం, గిద్దలూరు, పెదారవీడు, అర్ధవీడు, బేస్తవారిపేట, మార్కాపురం, తాళ్లూరు మొత్తం 13 మండలాల రైతులు వేలంలో పాల్గొన్నారు. వేలం కేంద్రం పరిధిలో 2400 బ్యారన్‌లు, 5000 మంది రైతులు ఉన్నారు. అందుకుగాను ప్రభుత్వం అధికారికంగా 11.11 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు అనుమతి ఇచ్చింది. వేలం ముగిసే సమయానికి 15.04 మిలియన్ల పొగాకు అమ్మకానికి వచ్చిన ట్లన్లు వేలం నిర్వహణ అధికారి గిరిరాజ్ కుమార్ తెలిపారు. మొత్తం రూ.304కోట్ల 23లక్షల, 52వేల రూపాయల అమ్మకం జరిగినట్లు ఆయన చెప్పారు. గత నాలుగేళ్లలో అత్యధికంగా ఈ ఏడాది పొగాకు సాగు చేశారన్నారు. గతేడాది తుఫాన్ ధాటికి కురిసిన వర్షాలకు, ప్రతికూల వాతావరణ పరిస్థితులతో ఎక్కువ శాతం లోగ్రేడ్ వచ్చిందన్నారు. మిగిలిన వేలం కేంద్రాలకంటే పొదిలిలో ఎక్కువ లోగ్రేడ్ వచ్చిందన్నారు. సరాసరి ధర రూ.202.18రాగా అత్యధిక ధర రూ.366, కనిష్ఠ ధర రూ.50గా ఉందని ఆయన చెప్పారు. వేలంలో మొత్తం 36 కంపెనీలు పాల్గొన్నాయన్నారు.

టంగుటూరులో సరాసరి ధర కేజీకి రూ.341

టంగుటూరు (కొండపి), నవంబరు27 (ఆంధ్రజ్యోతి): టంగుటూరులోని పొగాకు వేలం కేంద్రంలో గురువారంతో పొగాకు కొనుగోళ్లు ముగిశాయి. ఆ మేరకు వేలం నిర్వహణాధికారి ఎ. శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు. గత సీజన్‌లో 11.80 మిలియన్ కేజీల అమ్మకానికి పొగాకు బోర్డు రైతులకు అనుమతిచ్చింది. రైతులు వేలం ముగిసేనాటికి 15.81 మిలియన్ కేజీలను విక్రయించారు. వేలం కేంద్రంలో గరిష్ఠ ధర కేజీకి 366 రూపాయలు లభించగా, కనిష్ఠ ధర 50 రూపాయలు పలికింది. రైతులకు కేజీకి సరాసరి ధర 231 రూపాయలు లభించింది. మొత్తం 200 రోజులు వేలం జరిగిందని వేలం నిర్వహణాధికారి వివరించారు.

పొగాకు నియంత్రణపై రైతులకు అవగాహన

2025-26 పంటకాలానికి పొగాకు సాగును నియంత్రించుకోవాలని ముగింపు సందర్భంగా వేలం కేంద్రంలో జరిగిన సమావేశంలో వేలం నిర్వహణాధికారి ఎ. శ్రీనివాసరావు రైతులకు సూచించారు. ప్రత్యామ్నాయ పంటలను రైతులు సాగు చేసుకుని లాభాలు పొందాలని ఆయన చెప్పారు.

ఈనెలాఖరులోపు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి 'సర్'

కలెక్టర్ రాజాబాబు వెల్లడి

ఒంగోలు కలెక్టరేట్ నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో జరుగుతున్న ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) మ్యాపింగ్ ఆన్‌లైన్ ఈ నెలాఖరులోపు పూర్తవుతుందని కలెక్టర్ పీ రాజాబాబు చెప్పారు. ఇప్పటికే ఫిజికల్ పరిశీలన పూర్తయిందన్నారు. గురువారం జిల్లా కలెక్టర్లతో ఎన్నికల రాష్ట్ర ప్రధానాధికారి వివేక్‌యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాకు సంబంధించిన పలు అంశాలను ఎన్నికల ప్రధానాధికారి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో ఫిజికల్ వెరిఫికేషన్ పూర్తయిందని, వాటిని ఆన్‌లైన్ చేయాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలను ఎన్నికల ప్రధానాధికారి దృష్టికి కలెక్టర్ తీసుకెళ్లారు. అంతకుముందు ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్‌ను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి చినఓబులేశు, ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలు లక్ష్మీప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, జాన్సన్ పాల్గొన్నారు.

నకిలీ బంగారంతో టోకరా

తాకట్టు పేరుతో రూ.1.50 లక్షలు స్వాహా

కేటుగాళ్ల చేతిలో మోసపోయినట్టు గుర్తించిన వ్యాపారి

పోలీసులకు ఫిర్యాదు



సీసీ పుటేజీలో ఉన్న అనుమానిత వ్యక్తులు

త్రిపురాంతకం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): తమ వద్ద ఉన్న బంగారం తాకట్టుపెట్టుకొని నగదు కావాలని వచ్చిన ఇద్దరు వ్యక్తులు జ్యూయలరీ షాపు యజమానిని నకిలీ బంగారంతో బురిడీ కొట్టించిన సంఘటన త్రిపురాంతకంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు రెండు రోజుల క్రితం త్రిపురాంతకంలోని వాసవీ జ్యూయలరీ షాపు వద్దకు ఇద్దరు వ్యక్తులు వచ్చారు. వారి వద్ద 28 గ్రాముల బంగారం ఉందని అవసరం నిమిత్తం దానికి కొంత నగదు కావాలని కోరారు. దీంతో షాపు యజమాని ఆ వస్తువులను తీసుకుని వాటికి లక్షా 50 వేల రూపాయలు ఇచ్చేలా ఒప్పందం చేసుకుని వారికి నగదు అందజేశాడు. నగదు తీసుకున్న తరువాత వారు వెళ్లిపోగా తీసుకున్న వస్తువులు పరిశీలించిన వ్యాపారి అవి నకిలీ బంగారు వస్తువులని గుర్తించి మోసపోయానని ఆలస్యంగా తెలుసుకున్నాడు. వచ్చిన వ్యక్తులు చెప్పిన చిరునామా మేరకు అక్కడ వ్యక్తులను విచారించగా వారు అసలు ఈ ప్రాంతం వారు కాదని తేలిపోయింది. దీంతో బాధిత వ్యాపారి పోలీసులను ఆశ్రయించాడు. అయితే నకిలీ బంగారంతో వ్యాపారిని మోసగించి డబ్బుతో వెళ్లిపోయిన కేటుగాళ్లు ఇచ్చిన ఫోన్ నెంబరు పరిశీలించగా అది ఏదో కంపెనీ పేరుతో రిజిస్టర్ అయి ఉందని, వాళ్లు ఇచ్చిన ఏ ఆధారం సరిగా లేదని కేవలం సీసీ పుటేజీలో కనిపిస్తున్న వ్యక్తుల గుర్తింపు ఆధారంగా విచారణ జరుగుతుందని ఎస్సై శివబసవరాజు తెలిపారు. అయితే ఇదే కేటుగాళ్లు దొనకొండలోని ఒక షాపులో కూడా ఇలాగే మోసం చేసి వెళ్లారని సోషల్‌మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. కానీ అక్కడ సంఘటన జరిగినట్టు ఎవరూ పోలీసులకు ఫిర్యాదు చేయలేదని చెబుతున్నారు.

అమ్మాయి అబ్బాయిగా..అబ్బాయి అమ్మాయిగా..

కొలుకులలో వింత ఆచారం

వివాహం తర్వాత దుస్తులు మార్చుకొని ఊరేగింపు

ఎర్రగొండపాలెం రూరల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): పెళ్లి అంటే కుటుంబ సభ్యులతో సందడి సందడిగా ఉంటుంది. అయితే ఆ గ్రామంలో వివాహమంటే వింతగా ఉంటుంది. వివాహం అనంతరం అమ్మాయి అబ్బాయిగా.., అబ్బాయి అమ్మాయిగా మారాల్సిందే. అదే ఎర్రగొండపాలెం మండలంలోని కొలుకుల గ్రామం. ఆ గ్రామానికి చెందిన బత్తుల వారి కుటుంబంలో ఈఆచారం ఉంది. నూతన వధూవరులు తాళి కట్టిన తర్వాత అబ్బాయి అమ్మాయిగా, అమ్మాయి అబ్బాయిగా వేషాలు (దుస్తులు మార్చుకొని) వేసుకొని ఊరేగింపు నిర్వహిస్తామని వధువు కుటుంబ సభ్యులు తెలిపారు. బత్తుల పెద్ద గంగురాజు(లేటు) బత్తుల గంగమ్మ ఏకైక కుమారుడు శివ గంగురాజుకు నందినితో బుధవారం రాత్రి వివాహం జరిగింది. వారి ఆచారం ప్రకారం పెళ్లి తర్వాత ఇద్దరూ దుస్తులు మార్చుకొని బొల్లావుతో ఊరేగింపుతో (జమ్మిచెట్టు) దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఇది యాదవ సామాజిక వర్గంలోని కొన్ని కుటుంబాల్లో అనాదిగా వస్తున్న ఆచారం అని వధూవరుల కుటుంబ సభ్యులు చెబుతున్నారు.



అబ్బాయి, అమ్మాయి వేషధారణలో నూతన వధూవరులు

అనారోగ్యం పాలైతే ఆస్తులు కోల్పోకూడదు

● మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

● 106 మందికి రూ.55 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



చెక్ అందజేస్తున్న మంత్రి స్వామి

తూర్పునాయుడుపాలెం(కొండపి), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): పేదలు అనారోగ్యం పాలైతే వైద్యం కోసం ఉన్న ఆస్తులను అమ్ముకోకూడదనే సదుద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు తన సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చెప్పారు. టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి 106 మంది అనారోగ్య బాధితులకు 55 లక్షల 8వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆయన చెక్కులు అందజేసి వారితో మాట్లాడారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన హామీలన్నీ ప్రజాప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 1,167 మంది అనారోగ్య బాధితులకు 9కోట్లా 4 లక్షలా 32వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందజేశారన్నారు.

నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి



మాట్లాడుతున్న డాక్టర్ అనిల్‌కుమార్

ఒంగోలు విద్య, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాలోని కేజీబీవీల్లో విద్యార్థినులంతా వందశాతం ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్‌కుమార్ ఆదేశించారు. స్థానిక సమగ్ర శిక్ష కార్యాలయంలో కేజీబీవీల ప్రిన్సిపాల్స్‌తో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని కేజీబీవీల్లో 1077 మంది విద్యార్థినులు పదో తరగతి చదువుతున్నారన్నారు. గత ఏడాది మంచి ఫలితాలు వచ్చాయని, అలాగే విద్యార్థినులకు వంద రోజుల ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలని అనిల్‌కుమార్ ఆదేశించారు.

విద్యార్థులను అభినందించిన డీఈవో



హాకీలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో కిరణ్‌కుమార్

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన మైనంపాడు విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్ అభినందించారు. స్థానిక డీఈవో కార్యాలయంలో గురువారం జాతీయ స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన క్రీడాకారులతోపాటు అధ్యాపకులు డీఈవోను కలిశారు. తిరుపతి జిల్లా చంద్రగిరిలో ఇటీవల జరిగిన అండర్ 14 రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించిన మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి పీ గిరివర్ధన్ ప్రతిభ చూపి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. అదేవిధంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో జరిగిన అండర్ 19 రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో మైనంపాడు హైస్కూలు ప్లస్ విద్యార్థి తస్నీరు సాయిశ్రీవాణి ప్రతిభ చూపి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయ స్థాయి హాకీ పోటీల్లో వీరిద్దరూ పాల్గొననున్నారు. జాతీయ స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం డీవీఎల్ నరసింహారావు, శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయులు డి. శ్రీనివాసరావు, తిరుమలశెట్టి రవికుమార్‌లను డీఈవో అభినందించారు. ఈకార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయుడు హనుమాచారి ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం



స్టిక్కర్లను అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు శెగ్గం శ్రీనివాసులు చెప్పారు. బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులో బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ ధనిశెట్టి రాము ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటికీ, షాపులకు స్టిక్కర్ల అంటించే కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా అంకమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాల స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశప్రజల ఆర్థిక అభివృద్ధికి, దేశ రక్షణకు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాయపాటి అజయ్‌కుమార్, మాకినేని అమరసింహం, భగత్ వినోద్, సంగోతు వర్మ, తీగల సత్యవతి, తమ్మిశెట్టి లక్ష్మీ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ప్రతిరోజూ క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

రియల్ ఎస్టేట్.. ఆఫర్

గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్‌లో సిద్ధంగా ఉన్న అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లు అమ్మకానికి ! 12సం॥ అద్దె గ్యారంటీతో మీ పెట్టుబడికి భద్రత.. 12 నెలల అద్దె అడ్వాన్స్ మరియు ప్రతి రెండు సం॥లకు 10% అద్దె పెరుగుదల పక్కా ! బ్యాంక్ లోన్ సదుపాయం. ఇది కేవలం ఇల్లుకాదు - గ్యారెంటీ ఆదాయ మార్గం సంప్ర॥ మానస సెల్: 89774 58385

AJO-0268072

HOUSE FOR SALE

కొండపి (మం), కె.ఉప్పలపాడు గ్రామంలోని 6 సెంట్లలో కన్స్ట్రక్షన్ జరిగిన డూప్లెక్స్ హౌస్ అమ్మబడును. Price : 95 లక్షలు, నెగోషబుల్ కలదు, సెల్: 99590 53803.

AJO-241215

ఉద్యోగ అవకాశములు

మధుర శ్రీ మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి వర్క్ ఫ్రం హోమ్ పార్ట్‌టైం, ఫుల్ టైం యువతీ యువకులకు ఉద్యోగ అవకాశం సంప్ర॥ సెల్: 8919154522

AJO-0267772

ఉద్యోగ అవకాశాలు

డిగ్రీ పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశం (ఫీల్డ్ వర్క్) Cont: RSJ Inspection Service Ltd. Cell: 8595924917,8800629648.

AJA-257583

లీజుకు ఇవ్వబడును

ఒంగోలు నగరంలోని వాణిజ్య వ్యాపారానికి అనుకూలమైన గోడౌన్ గోరంట్ల మల్టీప్లెక్స్ థియేటర్ ప్రక్కన, 60 అడుగుల రోడ్, ఉత్తర ఫేస్ గల బరస్ షెడ్ 15X30 సైజు గలదు. సంప్ర: 9030208808

AJO-0267771

WANTED

Social teacher - 8th to 10th classes, Science, English teachers - 6th, 7th, 8th classes in a historical School, Chimakurthy, Salary : Based on your talent Contact : 83092 31003, 98498 56656.

AJO-509/01

అమ్మబడును / కొనబడును

అమరావతి, ఒంగోలు, కందుకూరు, కనిగిరి, కొండపిలలో పొలాలు, ఇంటి స్థలాలు, ఇల్లు అతి తక్కువ ధరకు అమ్మబడును & కొనబడును. సంప్ర॥ సెల్: 7032178599

AJO-240999

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, దట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు, పేపరు పంపిణీ విషయంలో సమస్యలు ఉన్నా సంప్రదించండి
సర్క్యులేషన్ మేనేజర్ : 9985411484

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఇప్పుడు మీ ఆత్మీయులకు, ప్రకటనల ద్వారా మరింత చేరువకండి.
వివాహ, షష్ఠిపూర్తి, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగ, వ్యాపార, లీగల్ ప్రకటనలు,
శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి
మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥

ఒంగోలు : 99854 11071, 95053 05888, 97036 18694, 96525 55752, 99854 11483
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11071
గిద్దలూరు : 99859 21358

DTP ఆపరేటరు కావలెను — ఆంధ్రజ్యోతి
WANTED
సీనియర్ / జూనియర్ DTP ఆపరేటరు (యువకులకు మాత్రమే)
విద్యార్హత : ఇంటర్
అనుభవం : కమర్షియల్ అడ్వర్‌టైజ్‌మెంట్స్‌ను ఫొటోషాప్, గ్రాఫిక్స్ నందు ఆకర్షణీయంగా (తెలుగు/ఇంగ్లీషు) డిజైన్ చేయగలిగిన డి.టి.పి. ఆపరేటర్లు కావలెను.
జీతం : అర్హత, అనుభవమును బట్టి ఆకర్షణీయమైన జీతము.
అర్హత, అనుభవం కల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాను ఈ క్రింది E-mail అడ్రసుకు డిసెంబర్ 2వ తేది లోపు పంపగలరు
E-mail : ajongole@gmail.com
★ DTP ఆపరేటరు : ఒంగోలు యూనిట్ కార్యాలయం నందు పనిచేయవలసి వుంటుంది.
వాట్సప్ నెం : 99854 11481, బ్రాంచ్ మేనేజర్
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, చీరాల రోడ్, త్రోవగుంట గ్రామం, ఒంగోలు రూరల్ మం.
ADVT Incharge : 99854 11071

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో
మరో లిఫ్ట్ అందుబాటులోకి..

● దివ్యాంగుల సంక్షేమశాఖ నుంచి రూ.47లక్షలు మంజూరు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిపాలన భవన్ (జిల్లా కలెక్టరేట్)కు మరో లిఫ్ట్ అందుబాటులోకి రానుంది. ఒకేసారి లిఫ్ట్‌ను 13 మంది వినియోగించుకునేలా రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ.స్వామి చర్యలు తీసుకున్నారు. అందుకోసం దివ్యాంగుల సంక్షేమశాఖ నుంచి రూ.47లక్షలను మంజూరు చేశారు. లిఫ్ట్ సౌకర్యం కోసం మొదటి విడతగా రూ.23.5లక్షలను విడుదల చేశారు. వివిధ పనుల కోసం ప్రకాశం భవన్‌కు వచ్చే ప్రజలకు ఉపయోగపడేలా ఈ నిధులతో పనులను త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్వామి కలెక్టర్ రాజాబాబుకు సూచించారు. దివ్యాంగులకు ప్రత్యేక టాయిలెట్లు, లిఫ్ట్ సౌకర్యాన్ని కల్పించేలా నిధులు విడుదల చేసిన మంత్రి స్వామికి జిల్లా యంత్రాంగం కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఇప్పటికే ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తన ఎంపీ ల్యాడ్స్ నుంచి నిధులు మంజూరు చేయడంతో కలెక్టరేట్‌లో లిఫ్ట్ ఏర్పాటుకు పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కలెక్టరేట్‌కు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం



స్టిక్కర్లను అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు శెగ్గం శ్రీనివాసులు తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులో జిల్లా మీడియా కన్వీనర్ ధనిశెట్టి రాము ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటికి, షాపులకు స్టిక్కర్ల అంటించే కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా అంకమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించి స్టిక్కర్లను అంటించే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజల ఆర్థిక అభివృద్ధికి, దేశ రక్షణకు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కేంద్రం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ యోజన. అమృత్ భారత్ స్టేషన్, అగ్నివీర్, గరీబ్ కళ్యాణ్ రోజ్ గార్‌యోజన, అవాస్, అటల్‌పెన్షన్, సురక్ష యోజన తదితర పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాయపాటి అజయ్‌కుమార్, మాకినేని అమరసింహం, భగత్‌వినోద్, సంగోతు వర్మ, తీగల సత్యవతి, తమ్మిశెట్టి లక్ష్మి పాల్గొన్నారు.

జేసీని కలిసిన సర్వేయర్ల సంఘం



జేసీ గోపాలకృష్ణతో సంఘ నాయకులు

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): నూతనంగా ఎన్నికైన జిల్లా సర్వే ఉద్యోగుల సంఘం ప్రతినిధులు జేసీ గోపాలకృష్ణను గురువారం ఒంగోలులో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే సర్వే అండ్ ల్యాండ్ డిప్యూటీ డైరెక్టర్ గౌస్ బాష, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్నను కలిసి నూతన కమిటీని పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆవుల శ్రీనివాసరావు, సెక్రటరీ వై. బాబూరావు, కోశాధికారి డి.పరిశుద్ధరావు, ఒంగోలు డివిజన్ సెక్రటరీ స్వర్ణ సుశీలరావు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ నాళం వెంకటేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులు

నాగులుప్పలపాడు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): టి.అగ్రహారం గ్రామంలోని శ్రీసీతా సమేత కోదండరామస్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. శతాధిక ప్రతిష్ఠాపనాచార్య శ్రీమాన్‌నారాయణం వెంకటరమణదీక్షితులు ఆధ్వర్యంలో అర్చకులు వేదమంత్రాలతో స్వామివారి విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది.

ఆక్రమణలను తొలగించాలి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

నాగులుప్పలపాడు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఉప్పుగుండూరులోని చీరాల రోడ్డులో ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని పలువురు గ్రామస్థులు కోరారు. గురువారం ఈమేరకు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీరాల రోడ్డు ఎప్పుడూ రద్దీగా ఉంటుందని చెప్పారు. నిత్యం వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయని, అయితే సొసైటీ వద్ద సైడుకాలువలు దాటి రోడ్డు మీదు రేకులు షెడ్లు, పాకలు నిర్మించడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నట్లు తెలిపారు. అందువల్ల ఆక్రమణలను తొలగించాలని కోరారు. కార్యక్రమంలో కొంజేటి జలంధర్, తెలగతోటి సుబ్బయ్య, తెలగతోటి అచ్చయ్య, పెంట్యాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



క్రీడాకారులతో కోచ్‌లు

ఉత్సాహంగా దివ్యాంగుల షటిల్ పోటీలు

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా క్రీడాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు గురువారం ఉత్సాహంగా సాగాయి. ఒంగోలులోని మినీ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీలలో పలువురు దివ్యాంగులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. జిల్లా క్రీడాభివృద్ధిశాఖ అధికారి జి.రాజేశ్వరి పోటీలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో పలువురు కోచ్‌లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో చిన్నారికి అరుదైన శస్త్ర చికిత్స

● సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు



చిన్నారి తల్లిదండ్రులతో సూపరింటెండెంట్ మాణిక్యరావు, వైద్యులు

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో చిన్నారి బాబుకు చేసిన అరుదైన శస్త్ర చికిత్స విజయవంతమైనట్లు సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు తెలిపారు. మార్కాపురంనకు చెందిన దంపతులకు జన్మించిన బాబుకు పుట్టుకతో పెల్వి-యూరెట్రిక్-జంక్షన్-అబస్ట్రాక్షన్ (పీయూజేవో) సమస్య ఉందన్నారు. కిడ్నీ నుంచి మూత్రం బయటకు వచ్చే మార్గం ప్రవేశ ద్వారం వద్ద బ్లాక్ అవడం వల్ల తీవ్ర సమస్య ఏర్పడిందన్నారు. దీనివల్ల మూత్రం కిడ్నీలోనే నిలిచిపోతుందని తెలిపారు. తద్వారా పొట్ట వాపు, మూత్రం తగ్గడం, బరువు పెరగకపోవడం, కిడ్నీ పనితీరు మందగించాయన్నారు. ఈ సమస్యను గుర్తించిన తల్లిదండ్రులు అనేక ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళడంతో ఆపరేషన్‌కు రూ.2లక్షలు ఖర్చుతో కూడిన వైద్యంగా తెలిసిందన్నారు. దీంతో ఒంగోలు జీజీహెచ్‌లో చిన్నారి బాలుడికి ఆపరేషన్‌ను విజయంతంగా చేసినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం బాలుడు ఆరోగ్యంగా ఉన్నాడన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. పేదల పాలిట వరంగా ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయని, ప్రజలు జీజీహెచ్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూరాలజీ వైద్యులు ఆర్.కిరణ్ గొలిమి, డాక్టర్ రసూల్, డాక్టర్ జయసుందరం, డాక్టర్ హిమబిందు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్‌రావు, ఏడుకొండలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ హైస్కూలుకు రూ.2లక్షల సామగ్రి వితరణ

● క్విస్ కళాశాల అధినేత దాతృత్వం



కిటికీలు, బీరువాలను అందజేస్తున్న సూర్యకల్యాణ్‌చక్రవర్తి, బీజేపీ నేతలు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమనూరి సూర్యకల్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక అగ్రహారం గేటు వద్ద ఉన్న మునిసిల్ హైస్కూలుకు రూ.2లక్షల విలువ చేసే కిటికిలు, బీరువాలను అందజేశారు. గురువారం బీజేపీ రాష్ట్రసెల్స్ కో కన్వీనర్ సూర్యకల్యాణ్ చక్రవర్తి గతంలో ఆ పాఠశాలను సందర్శించిన సమయంలో హెచ్‌ఎం, అధ్యాపకులు స్కూలుకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. దీనిపై ఇచ్చిన హామీని ఆయన నిలబెట్టుకున్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు, ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు అవసరమైన సాయాన్ని అందజేసేందుకు ట్రస్టు ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. హెచ్‌ఎం లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన వస్తువులను సమకూర్చిన ట్రస్టు అధినేత సూర్యకల్యాణ్ చక్రవర్తికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శెగ్గం శ్రీనివాసులు, నాయకులు రాయపాటి అజయ్, మాకినేని అమరసింహం, గరికపాటి వంశీకృష్ణ, కె. సతీష్ లక్ష్మి, కొమ్ము శ్రీనివాసరావు, ఊటుకూరి మహేష్, గుర్రం రంగనాథ్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

● అభినందించిన ఉపాధ్యాయులు



షణ్ముఖవర్ధన్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



బేస్‌బాల్ జట్లకు ఎంపికైన త్రోవగుంట క్రీడాకారులు

శ్రీచైతన్య విద్యార్థి ప్రతిభ

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం లాయర్‌పేటలోని శ్రీచైతన్య స్కూలులో 9వ తరగతిచదువుతున్న గన్నవరపు షణ్ముఖ వర్ధన్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల మచిలీపట్నంలో జరిగిన అండర్-14 బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో విజయం సాధించారు. వచ్చే నెల 17నుంచి మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం దక్కింది. ఈ సందర్భంగా గురువారం షణ్ముఖవర్ధన్‌ను పాఠశాలలో ప్రిన్సిపాల్ జోసఫ్ తంబి, ఆర్‌ఐ అనిల్‌కుమార్, కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్ బాలసుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆశాశ్రీ ఎంపిక



ఆశాశ్రీని అభినందిస్తున్న అధికారులు

సంతనూతలపాడు ప్రభుత్వ హైస్కూలులో చదువుతున్న దండు ఆశాశ్రీ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఎంపికయ్యారు. మచిలీపట్నంలో నిర్వహించిన అండర్-14 స్కూలు గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర పోటీల్లో మంచి ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరుపున ఆశాశ్రీ పాల్గొనున్నారు. ఈనెల 17వతేదీ నుంచి మధ్యప్రదేశ్‌లో జరగనున్న నేషనల్ అండర్ 14 స్కూలు గేమ్స్‌లో రాష్ట్రం తరుపున ఆశాశ్రీ ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆశాశ్రీని పలువురు అభినందించారు.

బేస్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

ఒంగోలు(రూరల్), నవంబరు27(ఆంధ్రజ్యోతి): అంతర్ జిల్లా బేస్‌బాల్ క్రీడా పోటీలకు త్రోవగుంటలోని ఆలపాటి శ్రీరాములు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఇటీవల జిల్లా స్థాయి బేస్‌బాల్ ఎంపిక పోటీలు మైనంపాడులో జరిగాయి. ఈ సందర్భంగా ఈ సందర్భంగా త్రోవగుంటకు చెందిన ముగ్గురు బాలురు, ముగ్గురు బాలికలు ఎంపికయ్యారు. వారిని గురువారం స్థానిక స్కూలులో హెచ్‌ఎం వెంకట్రావు అభినందించారు.

సత్తా చాటిన చీమకుర్తి విద్యార్థిని

చీమకుర్తి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు చీమకుర్తి జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థిని పి.నవ్యశ్రీ ఎంపికయ్యారు. డిసెంబరు 6నుంచి 8వ తేదీ వరకు నెల్లూరులో జరగనున్న పోటీలలో నవ్యశ్రీ ప్రకాశం జిల్లా తరఫున ప్రాతినిధ్య వహించనున్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక పాఠశాలలో ఆమెను హెచ్‌ఎం వీరాస్వామి, పీడీ స్వరూపావాణి ప్రత్యేకంగా అభినందించారు.



నవ్యశ్రీని అభినందిస్తున్న హెచ్‌ఎం, పీడీ

డ్వాక్రా రుణాల చెక్కుల పంపిణీని జయప్రదం చేయాలి

● డీఆర్‌డీఏ పీడీ నారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ నారాయణ

సింగరాయకొండ, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మూలగుంటపాడు గ్రామపంచాయతీ పరిధిలోని కాకతీయ కల్యాణ మండపంలో శనివారం నిర్వహించనున్న 3 మండలాల వెలుగు డ్వాక్రా మహిళల రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఆర్‌డీఏ పీడీ నారాయణ సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో సింగరాయకొండ, టంగుటూరు, పొన్నలూరు మూడు మండలాలకు చెందిన వెలుగు సిబ్బందికి, వీవోఏలకు కార్యక్రమ నిర్వాహణపై, చేపట్టాల్సిన స్టాల్స్‌పై పీడీ దిశానిర్దేశం చేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ స్వామి, మారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య, కలెక్టర్ పి.రాజాబాబు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో డి.జయమణి, ఏపీఎంలు భాగ్యలక్ష్మి, సుబ్బారావు, శ్రీనివాసులు, సీసీలు, వీవీఏలు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

● ప్రాజెక్ట్ డైరెక్టర్ కేఎల్ఎస్.రెడ్డి

నాగులుప్పలపాడు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మహిళలు కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మధ్య, చిన్నతరహా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కేఎల్ఎస్.రెడ్డి సూచించారు. ఉప్పుగుండూరులోని రోజ్ స్టడీ సర్కిల్ వద్ద సామాజికసేవా కార్యకర్త తెలగతోటి శామ్యూల్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు కుట్టు శిక్షణ నేర్చుకోవడం ద్వారా కుటుంబానికి తనవంతు ఆర్థిక తోడ్పాటు అందిచవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎస్.శేఖర్‌రెడ్డి, శిక్షకులు శివపార్వతి, శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేఎల్ఎస్.రెడ్డి



రోడ్డును చదును చేస్తున్న రోలర్

తాళ్లూరు-శివరాంపురం రోడ్డుకు మరమ్మతులు

తాళ్లూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): టీడీపీ శ్రేణులు టిప్పర్లను అడ్డుకోవటంతో దిగివచ్చిన బీకేవీ హైవేరోడ్డు నిర్వాహకులు ఎట్టకేలకు రోడ్డు మరమ్మతులు చేపట్టారు. హైవే రోడ్డు నిర్మాణం కోసం పేరాయపాలెం కొండ నుంచి కాలువ కట్టమీదుగా శివరాంపురం శివారు నుంచి తాళ్లూరు సమీపం వరకు భారీ వాహనాల్లో గ్రావెల్ తోలుతున్నారు. దీంతో ఈ రోడ్డు గోతులమయంగా మారడంతో దుస్థితిని అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు. దీంతో విసుగెత్తిన తెలుగుయువత శివరాంపురం నేత ఎస్.కల్యాణ్‌చక్రవర్తి ఆధ్వర్యంలో యువకులు బుధవారం టిప్పర్లను అడ్డుకున్నారు. ఈ సమస్య తాళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు చేరింది. వారి సమక్షంలో జరిగిన ఒప్పందం మేరకు గురువారం నుంచి గుంతలు పూడ్చి తారు ప్యాచ్‌తో చదును చేస్తున్నారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

30న బాలుర క్రికెట్ జట్టు ఎంపిక

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అండర్-12 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు పీడీసీఏ కార్యదర్శి కారుసాల నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు ఒంగోలు నగరం మంగమూరు రోడ్‌లో గల అసోసియేషన్ సబ్ సెంటర్‌లో ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. హాజరయ్యే క్రీడాకారులు వైట్ డ్రస్, షూ, సొంత కిట్‌తో పాటు జనన ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్‌తో హాజరుకావాలని కోరారు. ఆసక్తి గల క్రీడాకారులు కె.సుధాకర్ 9701022333, బి.చంద్రశేఖర్ 9246222999 సెల్ నంబర్ల ద్వారా పూర్తి వివరాలను తెలుసుకోవచ్చన్నారు.

ఉద్యోగోన్నతుల ఉపవర్గీకరణపై హర్షం

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): షెడ్యూల్ కులాల ఉద్యోగుల ఉద్యోగోన్నతులను ఉపవర్గీకరణ చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుజన్ మాదిగ హర్షం వ్యక్తంచేశారు. ఒంగోలులోని సమితి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విధంగానే ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీ గ్రూపులుగా వర్గీకరించిందని చెప్పారు. దీని ద్వారా విద్య, ఉద్యోగ,ఉపాధి అవకాశాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు జరుగుతాయన్నారు. దీంతో పాటు షెడ్యూల్‌కులాల ఉద్యోగుల ఉద్యోగోన్నతుల కూడా ఉపవర్గీకరణ చేపడతామని జీవో జారీ చేయడం అభినందనీయమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో త్యాగరాజు, కె.విజయ్‌కుమార్, తేళ్ళ జయరాజ్, బండారు సురేష్, పొగడ్త నారాయణ, సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఒంగోలు క్రైం, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఒంగోలు నగరంలోని పలుప్రాంతాలలో కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నట్లు డీఈ రంగారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక కర్నూల్‌రోడ్డులోని శ్రీనగర్‌కాలనీ, భారత్ పెట్రోల్ బంకు, మారుతీనగర్, అగ్లీలియం స్కూల్, ఎస్‌బీఐ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

చీమకుర్తి మండలంలో..

చీమకుర్తి: మండలంలోని బూదవాడ, ఆర్‌ఎల్‌పురం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, గ్రానైట్ పరిశ్రమకు విద్యుత్ సరఫరాలో శుక్రవారం అంతరాయం కలుగనుంది. పీఎంఐ పనులు నిర్వహించనున్నందున ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు బూదవాడ, ఆర్‌ఎల్‌పురం, రామతీర్థం ప్రాంతాల్లో పరిశ్రమలకు పులికొండ, మైలవరం, బూసరపల్లి, చినరావిపాడు, మర్రిచెట్లపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఏఈ ఆర్.మోహనరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆదర్శ నేత శేషయ్య : సీపీఎం

కొండపి, నవంబరు27 (ఆంధ్రజ్యోతి): పెరిదేపి గ్రామానికి చెందిన దివంగత సీపీఎం నాయకుడు ముప్పరాజు శేషయ్య జీవితం ఆదర్శప్రాయమని సీపీఎం సీనియర్ నాయకుడు ముప్పరాజు కోటయ్య అన్నారు. గురువారం పెరిదేపిలో జరిగిన దివంగత సీపీఎం నాయకుడు శేషయ్య 26వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సీపీఎం జిల్లా నాయకుడు కేజీ మస్తాన్ మాట్లాడుతూ పీడితుల పక్షాన శేషయ్య పోరాడి విజయాలు సాధించారన్నారు. కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి కళాకారులు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

ఆదాంకు నివాళి

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సీపీఎం సీనియర్ సభ్యురాలు అంగలకుర్తి ఆదాంకు సీపీఎం నాయకులు పెరిదేపిలో జరిగిన కార్యక్రమంలో గురువారం నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు జి.వి. కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, గుమ్మళ్ల వెంకటేశ్వర్లు, గంటినపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



శిబిరాన్ని ప్రారంభించిన వైద్యులు బాలాజీనాయక్, కిరణ్మయి

చీమకుర్తి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి) : మర్రిచెట్లపాలెంలో బాలాజీ నర్సింగ్ సౌజన్యంతో ఉచిత మెడికల్, ఆర్‌డీఎఫ్ పర్యవేక్షణలో మెగా రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహించారు. డాక్టర్ బాలాజీనాయక్, డాక్టర్ కిరణ్మయి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆర్డీఎఫ్ వ్యవస్థాపకులు ఇస్తర్ల శంకర్, చింతలపాలెం యలమంద బాబు, రాజేష్, నిహిత, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా అక్రమాలపై నిగ్గుతేల్చాలి

● మాజీ మంత్రి బాలినేని డిమాండ్

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని మెప్మాలో జరిగిన అవినీతిపై నిగ్గు తేల్చాలని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పేద మహిళలకు చేయూత అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెప్మాను ఏర్పాటు చేశారన్నారు. కానీ కొందరు అధికారులు, సిబ్బంది, రాజకీయ ప్రతినిధుల అండదండలతో అక్రమాలకు పాల్పడటం సిగ్గు చేటని పేర్కొన్నారు. ఏ పార్టీకి సంబంధించిన వారైనా అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారి పేర్లు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అలాగే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు.

ల్యాబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ఒంగోలు(రూరల్), నవంబరు27(ఆంధ్రజ్యోతి): ఒంగోలు మండలం కరవది లోని పీఆర్‌ఆర్ జడ్పీ ఉన్నతపాఠశాలలో గురువారం ల్యాబ్ నిర్మాణం కోసం శంకుస్థాపన జరిగింది. హెచ్‌ఎం రవికుమార్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు పోలవరపు వెంకట్రామయ్య, కృష్ణమోహన్, చిదంబరశాస్త్రి, చంద్రశేఖర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

పన్నులు నూరుశాతం వసూలు చేయాలి



మాట్లాడుతున్న డీపీవో వెంకటేశ్వరరావు

ఒంగోలు(రూరల్), నవంబరు27(ఆంధ్ర జ్యోతి): గ్రామాల్లో ఇంటి పన్నుల పాటు ఇతర పన్నులను కూడా నూరు శాతం వసూలు చేయాలని డీపీవో వెంకటేశ్వరరావు ఆదేశించారు. గురువారం ఒంగోలు ఎంపీడీవో కార్యాలయ సమావేశం భవనంలో డిప్యూటీ ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రూ.36.40 కోట్ల పన్నులు చేయాల్సి ఉండగా, ఇప్పటికి రూ.3.70కోట్లు మాత్రమే వసూలు జరిగిందన్నారు. పన్నులు పూర్తి స్థాయిలో వసూలు చేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని చెప్పారు. అలాగే పన్నులను ఆన్‌లైన్ పేమెంట్‌ల రూపంలో వసూలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎల్‌డీవోలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యంపై అప్రమత్తంగా ఉండాలి



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో సురేష్‌బాబు

సంతనూతలపాడు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యంపై సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ఎంపీడీవో డి.సురేష్‌బాబు అన్నారు. సంతనూతలపాడులోని బ్యాంకుసెంటర్ వద్ద గురువారం ఆయన స్వయంగా పారిశుధ్య కార్మికుల చేత కాలువల పక్కన ఉన్న చెత్తాచెదారం తొలగింపజేశారు. అదేవిధంగా తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి సేకరించాలన్నారు. తాగునీటిని క్లోరినేషన్ చేయించాలని చెప్పారు. అనంతరం బాపట్లబజారులో జరుగుతున్న రైతు కుటుంబసర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రతాప్, జూనియర్ అసిస్టెంట్ మణిప్రసాద్ పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఎంపీడీవో

అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

రాచర్ల, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఇళ్ల స్థలాలకు సంబంధించిన ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో ఎస్. వెంకట రామిరెడ్డి అన్నారు. గురువారం జేపీ చెరువు గ్రామంలో లబ్ధిదారులకు ఆయన ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నివేశన స్థలం లేదా వ్యక్తికి సంబంధించిన స్థలానికి సంబంధించి పూర్తి హక్కు కల్పించడమే స్వామిత్వ సర్వే ముఖ్య ఉద్దేశమన్నారు. గతంలో డ్రోన్ సర్వే జరిగిందని, ప్రస్తుతం మళ్లీ కొతలతలు వేసి అన్ని సక్రమంగా ఉన్నట్లు గుర్తించిన తర్వాత లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఐ. వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి జె.వీరగరుడు, వీఆర్వో రత్నస్వామి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సప్లైచానల్ వద్ద బయటకు నీరు రాకుండా మరమ్మతులు చేస్తున్న ఎక్సకవేటర్

ముంపునకు గురికాకుండా మరమ్మతులు

- ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మార్కాపురం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక భగత్‌సింగ్ కాలనీలో సప్లైచానల్ నుంచి ఇళ్లలోకి నీరు రాకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నెల 27వ తేదీన ఆంధ్రజ్యోతిలో 'భగత్‌సింగ్ కాలనీకి పొంచి ఉన్న ముప్పు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు వెంటనే నీరు ఇళ్లలోకి రాకుండా ఎక్కడికక్కడ మట్టికట్టలు పోయించారు. అంతేకాక పలుచోట్ల సప్లైచానల్‌కు మట్టిని పోసి పటిష్టపరిచారు. అంతేకాక స్థానిక ఆకాశవాణి కేంద్రం సమీపంలో చెరువులో చేపలు వదిలిన వారితో మాట్లాడి అడ్డంకులు తొలగించారు. సప్లైచానల్‌లో మట్టికట్టలకు బదులు వలలు ఏర్పాటు చేయించడంతో నీరు సాఫీగా చెరువులోకి వెళ్తోంది.


తురిమెళ్ళలో గృహనిర్మాణాల దరఖాస్తులను పరిశీలిస్తున్న డీఈ ఖదీర్ బాషా

అర్హులందరికీ గృహాలు మంజూరు చేస్తాం

కంభం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలో అర్హులైన అందరికీ గృహాలు మంజూరు చేస్తామని గిద్దలూరు గృహనిర్మాణ శాఖ డీఈ ఖదీర్ బాష తెలిపారు. గురువారం ఆయన కంభం మండలంలోని తురిమెళ్ళ, నర్సిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన పలువురు గృహనిర్మాణాలకు దరఖాస్తులు చేసుకోగా వాటిపై ఆయన ఆయా గ్రామాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇళ్లకు వెళ్లి వారి దరఖాస్తులను పరిశీలించారు. అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శివప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వినయ్, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.


రమ్యశ్రీని అభినందిస్తున్న టీడీపీ నాయకుడు కృష్ణకిశోర్‌రెడ్డి

రమ్యను అభినందించిన కృష్ణకిశోర్‌రెడ్డి

- ప్రోత్సాహకంగా రూ. 10వేలు అందజేత

గిద్దలూరు టౌన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మాక్ అసెంబ్లీలో ప్రతిభ చాటిన విద్యార్థిని నక్కా రమ్యశ్రీని టీడీపీ నాయకులు ముత్తుముల కృష్ణకిశోర్‌రెడ్డి అభినందించారు. గురువారం జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పాములపల్లె గ్రామానికి చెందిన రమ్యశ్రీని పాఠశాలకు వెళ్లి ముత్తుముల కృష్ణకిశోర్‌రెడ్డి అభినందించారు. ప్రోత్సాహకంగా రూ. 10వేలను రమ్యశ్రీకి అందించి ఆమె తండ్రి నక్కా కాశయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు పోలా నాగభూషణ్‌రెడ్డి, నల్లబోతుల అశ్విన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ షానే షావలి, బీజేపీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అరెస్టు అక్రమం కాదు.. సక్రమమే

- కోర్టు ఆదేశాల మేరకే పోలీసుల అరెస్టు

రాచర్ల, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఆర్మీ జవాన్ అరెస్ట్ అక్రమం కాదు సక్రమమేనని రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ కటిక యోగానంద్ అన్నారు. రాచర్ల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ మల్లెబోయిన వినోద్ కుమార్‌ను కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఈ అరెస్టు అక్రమం అని ఓ దినపత్రికలో వార్త ప్రచురితం కాగా గురువారం ఆయన స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినోద్ కుమార్ (బాధితుడు) ఉద్యోగం చేస్తూ తన బాధ్యతను విస్మరించి ప్రజా ప్రతినిధులు, అధికారులు, సామాన్య ప్రజలపై వివిధ రకాలుగా సోషల్ మీడియాలో అసంబద్ధమైన విషయాలను ప్రచురించి వారి మనోభావాలను, వ్యక్తిత్వాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించారని, దీంతో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయించారని, కోర్టు ఆదేశాల మేరకు అతనిని పోలీసులు అరెస్టు చేశారని వివరించారు. ఈ క్రమంలో అక్రమ అరెస్టు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి నల్లబోతుల శ్రీనివాసులు, రాచర్ల సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు తాహెర్ బాష తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్తశుద్ధితోనే మార్కాపురం జిల్లా

టీడీపీ వైపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు


చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎరిక్షన్‌బాబు

పెద్దారవీడు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): వెనుకబడిన పశ్చిమ ప్రకాశాన్ని అభివృద్ధి పర్చాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితోనే మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశారని టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మండలంలోని దేవరాజుగట్టు టీడీపీ కార్యాలయంలో మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం దేవరాజుగట్టు నుంచి పెద్దారవీడు వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లా పునర్విభజన జరిగిన సమయంలో మార్కాపురాన్ని జిల్లా చేయాలని ఉద్యమాలు చేసినప్పటికీ నాటి పాలకులు పెడచెవిన పెట్టారన్నారు. కానీ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తన పుట్టినరోజు సందర్భంగా ఇచ్చిన హామీని మార్కాపురం కేంద్రంగా జిల్లా ప్రకటించి నిలబెట్టుకున్నారన్నారు. ప్రత్యేకంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్నారు.

రూ.36 లక్షలతో పంచాయతీ భవనానికి శంకుస్థాపన

మండలంలోని ఎస్.కొత్తపల్లిలో రూ. 36 లక్షలతో నూతనంగా నిర్మించనున్న పంచాయతీ భవనానికి ఎరిక్షన్‌బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. నిర్దేశిత గడువులోపు భవనాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్‌కుమార్, ఎంపీడీవో జాన్ సుందరం, టీడీపీ మండల అధ్యక్షులు మెట్లు శ్రీనివాసులరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి గొట్టం శ్రీనివాసులరెడ్డి, పీఏసీసీ అధ్యక్షుడు బోడిరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు తిరుమలరెడ్డి వెంకటరెడ్డి, ఆనెకాళ్ల శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల

- మార్కాపురం డివిజన్‌లోనే గిద్దలూరు
- ఆ మేరకు ముఖ్యమంత్రి హామీ


ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలుపుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం జిల్లా ఏర్పాటు విషయంలో గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఆశలు ఫలించాయని, జిల్లా చేయడంలో ముఖ్యమంత్రి కృషి అమోఘమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ఆమేరకు గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపారు. అంతేకాక నియోజకవర్గంలోని 6 మండలాలు కనిగిరి డివిజన్‌లో కలుస్తాయనే అనుమానాలు, ఆందోళనలు ప్రజల్లో నెలకొన్న నేపథ్యంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఈసమస్యను ప్రాధాన్యంగా తీసుకుని ముఖ్యమంత్రిని కలిశారు. మార్కాపురం డివిజన్‌లోనే కొనసాగాలనే ప్రజల ఆకాంక్షను, భౌగోళిక పరిస్థితులు, పరిపాలన అవకాశాలన్నింటిని ఆయన చంద్రబాబుకు సమగ్రంగా వివరించారు. దీనితో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి 6 మండలాలను మార్కాపురం డివిజన్‌లోనే కొనసాగించేలా సానుకూలంగా అంగీకరించినట్లు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి గురువారం ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కీలక నిర్ణయం గిద్దలూరు ప్రాంతానికి పరిపాలన సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింత చేరడానికి దోహదం చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

తర్లుపాడులో సంబరాలు


చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న జనసేన పార్టీ నాయకుడు

తర్లుపాడు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించడం పట్ల తర్లుపాడులో సంబరాలు అంబరాన్నంటాయి. తర్లుపాడు బస్టాండ్ సెంటర్‌లో జనసేన పార్టీ, టీడీపీ నాయకులు వేరువేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి పంపిణీ చేశారు. సీనియర్ టీడీపీ నాయకులు కంచర్ల కాశయ్య మాట్లాడుతూ మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించడం పట్ల తర్లుపాడు ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మార్కాపురం జిల్లాను చంద్రన్న మార్కాపురం జిల్లాగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి, టీడీపీ నాయకులు పుచ్చనూతల గోపీనాథ్ చౌదరి, మాజీ జడ్పీటీసీ రావి బాసపతి రెడ్డి, తిప్పిరెడ్డి వెలిగొండ రెడ్డి, ఈర్ల వెంకటయ్య, కాలంగి శ్రీనివాసులు, గొతుకట్ల సుబ్బయ్య, నంబుల లక్ష్మయ్య, మేకల వెంకట్, వెన్న వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, గుర్రపుశాల నరసింహా, జనసేన పార్టీ నాయకులు వెలుగు కాశీరావు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ వెలుగు కాంత్రి కుమార్, సిద్ధం కృష్ణవేణి, నూరి సువర్ణ, కాశీంవలీ, మహేష్, కొండెబోయిన సునీల్, గుంటు మోషే పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవితాంతం రుణపడి ఉంటాం


సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రామిరెడ్డి

మార్కాపురం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఈ ప్రాంత ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటారని టీడీపీ నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జి కందుల రామిరెడ్డి అన్నారు. స్థానిక నెహ్రూబజార్‌లో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంత ప్రజలు జిల్లా ఏర్పాటు చేయాలని పెద్ద ఎత్తున కోరారన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం పశ్చిమ ప్రకాశంపై వివక్ష చూపి జిల్లా చేయలేదన్నారు. కానీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే తప్పక జిల్లా చేస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన ఆ మహానుభావుడు జిల్లా ప్రకటన చేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. జీవితాంతం పశ్చిమ ప్రకాశం ప్రజల గుండెల్లో ఆయన పదిలంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీంఖాన్, కార్యదర్శి మేడిద రంగస్వామి, కౌన్సిలర్ నాలి కొండయ్య, మైనార్టీ నాయకులు పఠాన్ హుసేన్ ఖాన్, మయూరి ఖాశిం, సయ్యద్ గఫార్, జాబిర్ హుసేన్, ఎం.మల్లిఖార్జునశర్మ, వలి పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయానికి భూమి పూజ

పెద్దదోర్నాల, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గంటవానిపల్లె గ్రామంలో పంచాయతీ కార్యాలయ భవనానికి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, గ్రామ సర్పంచి యక్కంటి రమాదేవి గురువారం భూమి పూజ చేశారు. రూ.36 లక్షల నిధులతో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు పంచాయతీ రాజ్ అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించినందులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ డీఈ ప్రసాద్, ఎంపీడీవో ప్రసూన దేవి, సొసైటీ అధ్యక్షుడు బట్టు సుధాకర్ రెడ్డి, నాయకులు దొడ్డా శేషాద్రి, చంటి, కటికల శ్రీనివాసులు, దర్శనం దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి


నాగరాజుకుంట గ్రామంలో రైతులతో మాట్లాడుతున్న ఏవో ప్రకాష్‌రావు

కొనకనమిట్ల, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి ప్రకాష్‌రావు అన్నారు. మండలంలోని నాగరాజుకుంట, మునగపాడు గ్రామాలలో గురువారం రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఐదు సూత్రాలను ప్రవేశపెట్టారని చెప్పారు. వాటిలో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్‌ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు ధర అనేవి ఉన్నాయని తెలిపారు. గ్రామాల్లోని ప్రతిరైతుకు ఐదు సూత్రాలను తెలియజేయాలనే ఉద్దేశంతో వారం రోజులు రైతన్నా మీకోసం కార్యక్రమం గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన టీమ్ సభ్యులు రోజుకు 30 మంది రైతులను ప్రభుత్వం వారిచ్చిన యాప్‌లో ఆన్‌లైన్ సర్వే చేసి ఐదు సూత్రాలను రైతులకు వివరించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విక్రమ్, వీఆర్వోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పద్ధతులు తెలుసుకుంటే మేలైన వ్యవసాయం

త్రిపురాంతకం: వ్యవసాయంలో మేలైన పద్ధతులు తెలుసుకుని సాగుకు ఉపక్రమించాలని వ్యవసాయాధికారి సంగమేశ్వరరెడ్డి అన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కంకణాలపల్లి గ్రామంలో రైతుల వద్దకు వెళ్లి వ్యవసాయ సలహాలు, సూచనలు చేశారు. ప్రభుత్వం ఈ కార్యక్రమ ద్వారా రైతులకు మేలైన పద్ధతులు తెలియజేసి రైతును రాజుగా చేయటమే లక్ష్యమని చెప్పారు. ఆయనతోపాటు సెరీకల్చర్ అసిస్టెంట్ నాగరాజునాయక్, గ్రామ స్థాయి వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

రైతును రాజుగా చేయడానికే పంచసూత్రాలు

- టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు


పత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు

పెద్దారవీడు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): రైతును రాజుగా చేయడానికే ప్రభుత్వం పంచసూత్రాలను అమలు చేస్తోందని టీడీపీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో గురువారం రైతన్నా నీకోసం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ సాగునీటిని సమర్థవంతంగా ప్రతి ఎకరాకూ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను ప్రవేశపెట్టి, అధిక దిగుబడులు సాధించేందుకు మార్గదర్శకత్వం చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తై కృష్ణా జలాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్‌కుమార్, ఎంపీడీవో జాన్ సుందరం, టీడీపీ మండల అధ్యక్షుడు మెట్లు శ్రీనివాసులరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి గొట్టం శ్రీనివాసులరెడ్డి, పీఏసీసీ అధ్యక్షుడు బోడిరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, ఏవో ఎస్.లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.

పేదలకు వరం ఉపాధి హామీ పథకం

కంభం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాలలో పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద వారికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వరం లాంటిందని కంభం మండల ఏపీవో జీవరత్నం తెలిపారు. కంభం మండలంలోని తురిమెళ్ళ గ్రామంలో గురువారం 2026 - 27 సంవత్సరానికి పనుల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభద్ర, పంచాయతీ సెక్రటరీ రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ వీరమ్మ, ఉపాధి కూలీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

స్టీల్‌ర్యాక్ అందజేత

గిద్దలూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శాఖాగ్రంథాలయానికి రిటైర్డ్ ఉపాధ్యాయుడు స్టీల్ ర్యాక్‌ను, వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేశారు. గ్రంథపాలకురాలు ప్రసన్నకుమారి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రామిరెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకుడు పాదిలి శ్రీనివాసరావు

టీడీపీ పటిష్టతకు కృషి చేయాలి

- నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసరావు

పెద్ద దోర్నాల, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): టీడీపీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలని ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిశీలకుడు పొదిలి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వీహెచ్ గ్రాండ్ ఇన్‌లో టీడీపీ పోలింగ్‌బూత్ స్థాయి కార్యకర్తలతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ మాబు అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎక్కడ లోపం ఉంది. మనం ఏమి చేయాలి. సంబంధిత వార్డులో సమస్యలేమైనా ఉన్నాయా, మెజార్టీ వచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి వంటి అంశాలపై కూలంకుషంగా మాట్లాడారు. వారికి దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే బలమని అన్నారు. అంతర్గతంగా చిన్న చిన్న ఇబ్బందులు వచ్చినా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డా శేషాద్రి, చంటి, పట్టణ అధ్యక్షుడు పబ్బతి సుబ్బారావు, దేసు నాగేంద్రబాబు, కటికల శ్రీనివాసులు, దర్శనం దేవయ్య, ఎలకపాటి చెంచయ్య, ఒంటేరు రాఘవ, రావెళ్ల సత్యనారాయణ, బాబు, తదితరులు పాల్గొన్నారు.


శ్రీనివాసులును సన్మానిస్తున్న సచివాలయ సిబ్బంది

సిబ్బందికి భరోసాను ఇవ్వాల్సిన బాధ్యత యూనియన్ దే

కొమరోలు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : గిద్దలూరు తాలూకా స్థాయిలోని నాన్ గజిటెడ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత యూనియన్‌పై ఉందని కొమరోలు పంచాయతీ అభివృద్ధి అధికారి దేవరశెట్టి బ్రహ్మయ్య అన్నారు. కొమరోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఇటీవల గిద్దలూరు తాలూకా ఏపీ ఎన్జీవో ఉపాధ్యక్షుడిగా కొమరోలు సచివాలయానికి చెందిన వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ చిలకా శ్రీనివాసులును ఎన్నుకున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొమరోలు పంచాయతీ అభివృద్ధి అధికారి బ్రహ్మయ్య మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించి ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. అనంతరం శ్రీనివాస్‌ను సచివాలయ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీడీవో జనార్దన్ రెడ్డి, వీఆర్వో అనిషా, శిరిష, లక్ష్మి, రంగనాయకులు, శామీర్, శ్వేత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కిలోన్నర గంజాయి స్వాధీనం - ముగ్గురి అరెస్ట్


స్వాధీనం చేసుకున్న గంజాయిని చూపుతున్న సీఐ

పెద్దదోర్నాల, నవంబరు27(ఆంధ్రజ్యోతి):అక్రమంగా గంజాయిని తరలిస్తున్న విక్రేతలు పుచ్చకాయల శ్రీను, అడపాల లాల శ్రీను, చల్లా సురేష్‌లను అరెస్టు చేసినట్లు ఎర్రగొండపాలెం సీఐ అజయ్ కుమార్ తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. గంజాయి అక్రమ వ్యాపారం జరుగుతుందన్న విశ్వసనీయ సమాచారంతో ఎస్సై మహేశ్ తన సిబ్బందితో మండలంలోని బోడేనాయక్ తాండా వద్దకు చేరుకున్నారు. గమనించిన నిందితులు అడవిలోకి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద గంజాయితో కూడిన బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. విచారించగా వారు పెద్దారవీడు మండలం కలనూతలకు చెందిన పుచ్చకాయల శ్రీను, దోర్నాలకు చెందిన అడపాల లాల శ్రీను, గంటవానిపల్లె గ్రామానికి చెందిన చల్లా సురేష్‌లుగా తెలిపారు.పట్టుబడిన గంజాయి కిలోన్నర ఉంది.సుమారు రూ.20,000లు విలువ చేస్తుంది. తహసీల్దారు అశోక్ కుమార్‌రెడ్డి సమక్షంలో గంజాయిని సీజ్ చేసి, నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ చెప్పారు.

విద్యా సామగ్రి, టీషర్ట్స్ పంపిణీ

తర్లుపాడు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ సహకారంతో కొనుగోలు చేసిన విద్యాసామగ్రి, టీషర్ట్స్‌ను ప్రధానోపాధ్యాయుడు ఎం.సుధాకర్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతి నెలా అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ బోస్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ప్రదీప్ కుమార్, మల్లిఖార్జున, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న కూటమి నాయకులు

అసభ్యకర పోస్టులు పెట్టే వ్యక్తిపై చర్యలు తీసుకోండి

రాచర్ల, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులపై వాట్సప్ గ్రూపులో అసభ్యరంగా వార్తలు పెట్టే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులు గురువారం రాచర్ల ఎస్సైకి ఫిర్యాదు చేశారు. స్థానిక ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, ఆయన సోదరుడు కృష్ణకిషోర్ రెడ్డి, మండలంలోని కూటమి నాయకులు, వారి కుటుంబ సభ్యులపై రాచర్ల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ మల్లెబోయిన వినోద్‌కుమార్ వాట్సప్ గ్రూపులో అసభ్యకరంగా పోస్టులు పెట్టి తమను మానసికంగా వేధిస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని వారు ఎస్సైకి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్సై కోటేశ్వరరావు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు కటిక యోగానంద్, కూటమి నాయకులు ఎన్. శ్రీనివాసులు, ఎస్‌టీ తాహెర్ బాషా, పఠాన్ ఆసిఫ్ ఖాన్, ఎస్. కళ్యాణ్‌రెడ్డి, డి. కాశిరెడ్డి, పి. సనావుల్లా ఖాన్, ఎంవీ సాయి తదితరులు ఉన్నారు.

జిల్లా స్థాయి పోటీల కోసం ఎంపికలు

గిద్దలూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లా అండర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్థానిక ఆదర్శ బీఈడీ కళాశాల గ్రౌండ్స్‌లో వివిధ రకాల ఆటల పోటీలకు సంబంధించి ఎంపిక కార్యక్రమాన్ని గురువారం మండల విద్యాశాఖాధికారులు అశ్వనీకుమార్, నాగభూషన్‌రెడ్డిలు ప్రారంభించారు. సుమారు 100 మంది క్రీడాకారులు హాజరై వివిధ రకాల ఆటల పోటీలలో ప్రతిభ కనపరిచారు. వారిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని పోటీల చీఫ్ ఆర్గనైజర్ గుర్రం శోభన్‌బాబు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు గడించాలి

» ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి


వెలిగండ్ల: రైతన్నా మీకోసం కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

వెలిగండ్ల, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయంపై పట్టు సాధించి అధిక లాభాలు పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు గురువారం మండలంలోని జిళ్లెళ్లపాడు గ్రామంలో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలనే ఆలోచనతో పని చేస్తున్నారని అన్నారు. రైతులంతా ఒకేరకం పంట, ఒకే సీజన్‌లో సాగు చేయడం ద్వారా దిగుబడులు అధికమై ధరలు తగ్గి నష్టపోతారన్నారు. వేర్వేరు పంటలు సాగు చేయాలన్నారు. ఎప్పుడు, ఏ పంటలు సాగుచేయాలి, తెగుళ్ల నివారణకు ఎటువంటి మందులు పిచకారీ చేయాలన్న అంశాలపై రైతులకు అధికారులు సూచనలు ఇవ్వాలన్నారు. ఈసందర్భంగా ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం రైతుల కోసం చేపడుతున్న అభివృద్ధి పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వాసు, వ్యవసాధికారి టి.శిల్ప, టీడీపీ మండల అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీను, బత్తుల తిరుపతి రెడ్డి, చౌడారెడ్డి, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి


కనిగిరి: పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): దేవస్థాన కమిటీలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని షిరిడీ సాయాబాబా మందిరంలో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో గురువారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థాన కమిటీ నిర్వాహకులు సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కేటీఆర్ టెక్నో స్కూల్ చైర్మన్ కుందురు తిరుపతిరెడ్డి, దేవస్థాన కమిటీ సభ్యులు కొప్పరపు సత్యాలు, బాలు ఓబులురెడ్డి, సాయి సేవాసమితి అధ్యక్షుడు దేవకి సుబ్రమణ్యం, ముచ్చర్ల దర్మారావు, వాగిచర్ల వెంకటేశ్వర్లు, పసుపులేటి ఆంజనేయులు, సానికొమ్ము తిరుపతిరెడ్డి (ఎస్‌టీఆర్), సింగరాజు మాలకొండేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

బ్యాంకింగ్ రంగంలో మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని క్లబ్ రోడ్డులో నూతనంగా ప్రయివేటు కోఆపరేటివ్ బ్యాంక్‌ను ప్రారంభించారు. తక్కువ వడ్డీతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. రైతులకు మేలు చేకూర్చేవిధంగా బ్యాంకు ఏర్పాటుకావటం శుభపరిణామమన్నారు. ప్రభుత్వ బ్యాంకుల మాదిరిగానే డిజిట్ సేవలతో పాటు, యూపీఐ, ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తేవటం పట్ల ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, జనసేన నాయకులు రియాజ్, వరికూటి నాగరాజు, దేవకి వెంకటేశ్వర్లు, ఆల్ఫా స్కూల్ చైర్మన్ మాలకొండారెడ్డి, టీడీపీ నాయకులు యారవ శ్రీను, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి (ఎస్‌టీఆర్), తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పామూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం తరువాత అత్యంత ప్రాధాన్యత కలిగినది పాడి పరిశ్రమ అని అన్నారు. మండలంలోని కాటంవారిపల్లి గ్రామంలో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.రమేష్ మాట్లాడుతూ పశుపోషణ ప్రాముఖ్యత పై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు ధైండె శివశంకర్, తెలుగు రైతు మండల అధ్యక్షుడు ఉడుముల ప్రభాకర్‌రెడ్డి, ఇర్రి కోటి రెడ్డి, జాజం నాగేశ్వరరావు, జె.చిన శివరామయ్య, పామూరు, డీజీపేట పశు వైద్యాధికారులు ఆర్.హనుమాన్, షేక్ మునీర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా జాబ్‌మేళా

పామూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఈటీఎస్ అండ్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా జరుగుతుందని ప్రిన్సిపాల్ మీసాల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేళాలో 15కు పైగా బహుళజాతి కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈఅవకాశాన్ని నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సబ్సిడీపై దాణా పంపిణీ

తాళ్లూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర నాటక అకాడమి కార్పొరేషన్ డైరెక్టర్ బి.ఓబుల్‌రెడ్డి అన్నారు. మండలంలోని తురకపాలెం రైతు సేవా కేంద్రం వద్ద గురువారం రైతులకు సబ్సిడీపై దాణా పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో 64 మంది రైతులకు సబ్సిడీపై దాణా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుర్వారెడ్డి, పశువైద్యాధికారి ప్రతాప్‌రెడ్డి, వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు, వీహెచ్‌ఏ ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

దర్శి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటచలంపల్లిలో గురువారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఐసీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ వై.ఆదాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాస్టర్లు, ప్రజలు పాల్గొన్నారు. దేవదానం, జాన్, దేవప్రసాద్ తదితరులు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో పలు మండలాల సేవకులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి

పామూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిరగళదిన్నె గ్రామానికి చెందిన టీడీపీ బీసీ సంఘం మండల అధ్యక్షుడు మల్లెబోయిన బాలబ్రహ్మయ్య యాదవ్ కుమారుడు కిశోర్ యాదవ్ యాదవ్ (30) గుండెపోటుతో గురువారం హైదరాబాద్‌లో మృతిచెందాడు. మృతినికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కిశోర్ అంత్యక్రియలను శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు బంధువులు తెలిపారు. కిశోర్ అకాల మృతి పట్ల ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మల్లెబోయిన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు

డిసెంబరు 3న మండల సమావేశం

పామూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): పామూరు మండల సర్వసభ్య సమావేశం డిసెంబరు 3న ఎంపీపీ గంగసాని లక్ష్మి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

తాళ్లూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుగూ గురువారం ఎంపీడీవో అజితకు వినతిపత్రం అందజేశారు. కార్మికులను పర్మినెంట్ చేసి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బొడపాటి హనుమంతరావు, పూసూరి రామారావు, కార్మికులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రజాప్రభుత్వం

పీసీపల్లి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమానికి ప్రజాప్రభుత్వం కృషిచేస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య అన్నారు. మండలంలోని మారెళ్ల, జంగాలపల్లి గ్రామాల్లో గురువారం జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకంతో ప్రజాప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందిస్తుందన్నారు. సకాలంలో ఎరువులు అందించడంతో పాటు రాయితీతో విత్తనాలను అందజేస్తూ ప్రజాప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పరిమి శర్మ, కసిరెడ్డి హనుమారెడ్డి, ములకా నాగేశ్వరరావు, కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి, కోమటిగుంట్ల వీరయ్య, గణేష్ రెడ్డి, నాగేంద్రబాబు, సత్తిరెడ్డి, చిన్నా, జల్లయ్య, రమేష్‌రెడ్డి, వీఏఏ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులకు సురక్షిత నీరు


శుద్ధిజలం ప్లాంట్‌లో మంచినీరు తాగుతున్న విద్యార్థులు

దొనకొండ, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే పేద విద్యార్థుల ఆరోగ్యానికి, భద్రతకు, మౌలిక సౌకర్యాలకు ప్రజాప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి బాలవీరాంజనేయస్వామి నేతృత్వంలో ఇప్పటికే సంక్షేమ వసతి గృహాల్లో లక్షల రూపాయల వ్యయంతో మరమ్మతులు చేపట్టి పూర్తి సౌకర్యాలతో హాస్టళ్లను రూపుదిద్దారు. తాజాగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఏమైనా సాధించగలరనే తలంపుతో వారికి తాగేందుకు స్వచ్ఛమైన సురక్షితమైన నీరు అందించాలనే లక్ష్యంతో వసతి గృహాలకు శుద్ధిజల ప్లాంట్‌లను మంజూరుచేసింది. హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్యను బట్టి ఒకటి లేదా రెండు ప్లాంట్లు దశలవారీగా ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈమేరకు దాదాపు 198 మంది విద్యార్థులుండే దొనకొండలోని ఎస్సీ బాలుర వసతి గృహానికి ఈఏడాది లక్షల రూపాయల వ్యయంతో విద్యార్థుల సౌకర్యార్థం పూర్తి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రూ.2.30 లక్షలతో మంజూరైన 240 లీటర్ల సామర్థ్య కల్గిన రెండు శుద్ధి జలం ప్లాంట్లను హాస్టల్‌లో ఇటీవల ఏర్పాటుచేశారు. ఇప్పటివరకు హాస్టల్‌లో విద్యార్థులకు శుద్ధిజలం లేకపోవటంతో సంక్షేమాధికారి ప్రతిరోజు 25 బబుల్ వాటర్ క్యాన్లు కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాల్సిన దుస్థితి నెలకొంది. ప్రస్తుతం హాస్టల్‌లో ఏర్పాటైన సురక్షితమైన శుద్ధిజలం ప్లాంట్ల నీటిని విద్యార్థులు హాస్టల్‌లో తాగటంతో పాటు బాటిల్స్‌లో పాఠశాలకు సహితం తీసుకెళ్లి దాహార్తి తీర్చుకుంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వసతి గృహాల్లో విద్యార్థుల సౌకర్యార్థం చిన్నపాటి మరమ్మతు పనులు సహితం చేపట్టలేదు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత వసతిగృహాల్లో చదువుకునే పేద విద్యార్థుల విద్యాభివృద్ధి, వారి సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలపట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి


కృషి విజ్ఞాన కేంద్రంలో సాగుచేసిన ప్రదర్శన క్షేత్రాలను పరిశీలిస్తున్న డాక్టర్ దుర్గాప్రసాద్, శాస్త్రవేత్తలు

దర్శి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): శాస్త్రవేత్తలు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి నూతన సాంకేతిక పద్ధతులను వివరించి చైతన్యవంతులను చేయాలని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి జోన్ సహ వ్యవసాయ పరిశోధన సంచాలకులు డాక్టర్ వీవీఎస్ దుర్గాప్రసాద్ సూచించారు. గురువారం దర్శి కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చీడపీడల సమస్య నుంచి పంటలను రక్షించేందుకు రైతులు సమగ్ర సస్యరక్షణ చేపట్టే విధంగా చూడాల్సిన బాధ్యత విస్తరణ శాస్త్రవేత్తలదేనని అన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించేవిధంగా యాంత్రీకరణ పద్ధతులను వివరించాలన్నారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రదర్శనా క్షేత్రాలను ఆయన పరిశీలించారు. ప్రదర్శనా క్షేత్రాల్లో సాగుచేసిన పంటల వివరాలను కృషి విజ్ఞానకేంద్రం సమన్వయకర్త డాక్టర్ రమేష్ వివరించారు. కార్యక్రమంలో పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి


మధ్యాహ్న భోజనం రుచిచూస్తున్న ఎంపీడీవో అజిత, ఎంఈవో సుబ్బయ్య

తాళ్లూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎంపీడీవో పి.అజిత అన్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదవాలన్నారు. గురువారం స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈసందర్భంగా బాలికలతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ మైనర్లకు వివాహాలు చేయకుండా అడ్డుకోవాలన్నారు. చిన్నవయసులో వివాహం చేస్తే ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. బాలికలు కూడా తమతల్లిదండ్రులకు చదువువల్ల జరిగే ప్రయోజనాలను వివరించాలన్నారు.

ఎంఈవో జి.సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. పది, ఇంటర్ విద్యార్థినులు ఉత్తమ మార్కులు సాధించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. అనంతర విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూశారు. డైనింగ్ హాల్, హాజరుశాతం, పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుజిత, సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లూరు-శివరాంపురం రోడ్డుకు మరమ్మతులు


మరమ్మతులు జరుగుతున్న తాళ్లూరు -శివరాంపురం రోడ్డు

తాళ్లూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): టీడీపీ శ్రేణులు టిప్పర్లను అడ్డుకోవటంతో దిగివచ్చిన బీకేవీ హైవేరోడ్డు నిర్వాహకులు రోడ్డు మరమ్మతులు చేపట్టారు. హైవే రోడ్డు నిర్మాణం కోసం పేరాయపాలెం కొండ నుంచి కాలువ కట్టమీదుగా శివరాంపురం శివారు నుంచి తాళ్లూరు సమీపం వరకు అధిక వాహనాల్లో గ్రావెల్ తోలుతున్నారు. దీంతో రోడ్డులో గుంతలుపడి వాహనచోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేక మార్లు రోడ్డు దుస్థితిని అధికారులకు ప్రజలు విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవు.

దీంతో విసుగెత్తిన తెలుగుయువత శివరాంపురం నేత ఎన్.కల్యాణ్‌చక్రవర్తి ఆధ్వర్యంలో యువకులు బుధవారం టిప్పర్లను అడ్డుకున్నారు. ఈసమస్య తాళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు చేరింది. పోలీసుల సమక్షంలో జరిగిన ఒప్పదం మేరకు రోడ్డు నిర్మాణ సంస్థ నిర్వాహకులు గురువారం ఉదయం నుంచి గుంతలు పూడ్చి తారు ప్యాచ్‌తో చదును చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ నిర్వాహకులు ముందుకు వచ్చి మరమ్మతులు చేయించడంపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు ఉమామహేశ్వర అగ్రహారం విద్యార్థుల ఎంపిక



సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన ఉమామహేశ్వరఅగ్రహారం పాఠశాల విద్యార్థులు

ముండ్లమూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉమామహేశ్వర అగ్రహారం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఎస్‌జీఎఫ్‌ఐ అండర్ - 14 వాలీబాల్ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పేర్ని తిరుపతిస్వామి తెలిపారు. ఈనెల 18 నుంచి మైనంపాడులో జరిగిన అండర్ - 14 సాఫ్ట్‌బాల్ జిల్లాజట్టు ఎంపిక పోటీల్లో జడ్పీహెచ్‌ఎస్ ఉమామహేశ్వర అగ్రహారంకు చెందిన ఎనిమిది మంది బాలికలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 22, 23, 24 తేదీల్లో కడప జిల్లా పులివెందులలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించింది. ఈజట్టులో ప్రతిభ కనబరిచిన జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు బి.భాగ్యశ్రీ, సీహెచ్ హరిప్రియ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఎంపికైన బాలికలకు, వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతిస్వామిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.మాధవి, విద్యా కమిటీ చైర్మన్ ఈ.రమేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలత


మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): దర్శిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు విడుదల చేసేందుకు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అంగీకరించినట్లు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సత్యప్రసాద్‌ను ఆమె కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులు విడుదల చేయాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు. దర్శి నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి, కార్యాలయాల్లో సిబ్బంది కొరత తదితర సమస్యలను పరిష్కరించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. అనంతరం ఆమె రాజ్యసభ సభ్యుడు సాన సతీష్‌ను కలిసి దర్శి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరగా, సానుకూలంగా స్పందించినట్లు ఆమె వివరించారు.

అలాగే, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరుచేయాలని కోరగా, సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

వృథాగా పోతున్న సాగర్ జలాలు

దొనకొండ, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): దొనకొండలోని ప్రధాన రహదారిలో ఎస్‌ఏపీ పైప్‌లైన్ పగిలి గత నెలరోజులుగా సాగర్ నీరు విడుదల అయిన సమయంలో వృథాగా పోతున్నాయి. చందవరం స్టోరేజీ నుంచి గ్రామాలకు వెళ్లే ప్రధాన పైపులైన్ దొనకొండ ఎన్టీఆర్ విగ్రహం సెంటర్ నుంచి మార్కాపురం వెళ్లే ప్రధాన రహదారి పక్కన బీఎస్‌ఎన్‌ఎల్ టవర్ వద్ద పగిలిపోయింది. ఈక్రమంలో వారానికి ఒకసారి గ్రామాలకు సరఫరా అయ్యే సాగర్‌నీరు వృథాగా పోతున్నాయి. అధికారులు ఈ రహదారి మీదుగా కార్యాలయాలకు, గ్రామాలకు ప్రతిరోజు రాకపోకలు జరుపుతున్నారేగాని దాదాపు నెలరోజుల క్రితం పైప్‌లైన్ పగిలి వృథాగా పోతున్న సాగర్ నీటికి మరమ్మత్తు పనులు చేపట్టనితీరును ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి సాగర్ నీరు వృథాగా పోకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు


గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీదేవి

ముండ్లమూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలో అర్హులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వం పథకాలను మంజూరు చేస్తుందని ఎంపీడీవో ఎం.శ్రీదేవి అన్నారు. గురువారం మండలంలోని వేంపాడులో జరిగిన స్వామిత్వ గ్రామ సభలో ఆమె మాట్లాడారు. గ్రామ కంఠాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారికి శాశ్వత హక్కు పత్రాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ మేదరమెట్ల నారాయణమ్మ, పంచాయతీ కార్యదర్శి పరమేశ్వరి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఖోఖో క్రీడాకారుల శిక్షణ


ఖోఖో క్రీడాకారులతో హెచ్‌ఎం మాధవీలత, ఉపాధ్యాయులు

ముండ్లమూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): ఖోఖో అండర్ - 14 బాలురు, బాలికలకు గత వారం రోజుల నుంచి ముండ్లమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ ఇచ్చారు. ఈశిక్షణ గురువారం ముగిసింది. ఈసందర్భంగా సర్పంచ్ మేదరమెట్ల నారాయణమ్మ మాట్లాడుతూ శిక్షణ పొందిన ఖోఖో క్రీడాకారులు ప్రతిభచూపి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మాధవీలత, శేషయ్య ఉన్నారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వరగాని రాజేష్ కూడా రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారని పీడీ సోమశేఖర్ తెలిపారు.

పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలి

పీసీపల్లి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): గ్రామ పరిశుభ్రతకు ప్రజలంతా సహకరించాలని ఎంపీడీవో జీవీ కృష్ణారావు అన్నారు. మండలంలోని వేపగుంపల్లి గ్రామాన్ని గురువారం ఆయన సందర్శించారు. గ్రామంలో ఇంటింటినుంచి చేస్తున్న చెత్త సేకరణను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్తలను వేర్వేరు డబ్బాలలో వేయాలన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల సహకారం అత్యంత ముఖ్యమన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విశ్వరూ పాచారి, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

దేవస్థాన నిర్మాణానికి భూమిపూజ


సీతారాముల దేవస్థాన భూమి పూజా కార్యక్రమంలో పూజలు నిర్వహిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): శ్రీసీతారాముల చరితం లోకానికి ఆదర్శనీయమని మున్సిపల్ చైర్మన్ గఫార్ అన్నారు. పట్టణ సమీపంలోని సూరాపావిరెడ్డినగర్‌లో సీతారాముల దేవస్థానం ఏర్పాటుకు గురువారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ శ్రీరాముడు లోకనాథుడిగా ప్రతి వాడలో పూజలందుకుంటున్నారన్నారు. ఆయన దేవస్థాన నిర్మాణ ప్రక్రియలో తొలి పూజల అందుకోవటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. తొలుత ప్రముఖ వేద పండితులు సాయిశర్మ, చలపతిరావు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఐవీ నారాయణ, రాంప్రసాద్, బత్తుల సునీల్, మల్లేశ్వరి, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లికార్జున పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సీఎస్‌పురం(పామూరు), నవంబరు 27(ఆంధ్రజ్యోతి): బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ జనరల్‌బ్యాంక్ మేనేజర్ పాండురంగ మితంతయా అన్నారు. మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలోగల కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏటీఎంను గురువారం కళాశాల కరస్పాండెంట్ కదిరి పార్థసారధితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులు, పరిసరప్రాంతాల ప్రజలు ఏటీఎం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వై.శ్రీనివాసులు, ప్రతాప్, సీఎస్‌పురం బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సి.సంజయ్‌కుమార్, మేనేజర్ జె.సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



బాపట్ల జిల్లా వార్తలు

3

శుక్రవారం 28 నవంబరు 2025





ఆలయ ధ్వజస్తంభానికి నమస్కరిస్తున్న సీఎం చంద్రబాబు

శ్రీవారి చిత్తంతోనే అమరావతి

- వెంకన్న ఆలయానికి రాజధానిని కాపాడే శక్తి
- రూ.260 కోట్లతో శ్రీనివాసుడి ఆలయం అభివృద్ధి
- ఆలయ విస్తరణకు శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు
- వెంకటపాలెంలో వైభవంగా భూమిపూజ, అద్వేష్టక శిలేష్టకాన్యాసం



శంకుస్థాపన క్రతువులో పాల్గొన్న సీఎం చంద్రబాబు

గుంటూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): 'దేవతల రాజధాని అమరావతి.. మన రాజధాని కూడా అమరావతి. దేవతల రాజధాని ఎలా ఉంటుందో.. ఆ నమూనాగా అమరావతి ఉండాలి. ఆయన ఆశీస్సులతోనే అమరావతి నిర్మాణం ముందుకు సాగుతుంది. ఆయన చిత్తంతోనే రాజధాని రైతులు కూడా అమరావతి కోసం భూములిచ్చారు. అమరావతి విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానం అవసరం లేదు. ఆ దేవదేవుడే అమరావతిని రక్షిస్తాడు. వేంకటేశ్వరస్వామి సంకల్పంతోనే రాజధానికి అమరావతి అనే పేరు పెట్టాను..' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంకటేశ్వర స్వామిని కోరుకున్నారు. గురువారం ఉదయం రాజధాని పరిధిలోని వెంకటపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో రూ.260 కోట్లతో అభివృద్ధి పనులకు టీటీడీ సంకల్పించింది. ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్వరస్వామివారి ద్వితీయ చతుర్ద్వార మహా ప్రాకార నిర్మాణం, మాడవీధులు, అన్నదాన కాంప్లెక్స్‌ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. భూమిపూజ, అద్వేష్టక శిలేష్టకాన్యాసం అత్యంత వైభవోపేతంగా జరిగింది. అర్చకుల వేద మంత్రాలు, మంళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ ముఖ్యమంత్రి పునాదిరాయి వేశారు. అర్చకులు చతుర్వేద పారాయణం, నివేదనం, దివ్య సమర్పణ, హోమం, పూర్ణాహుతి, వేదాశీర్వచనం నిర్వహించారు. ఆలయానికి సంబంధించి మాస్టర్ ప్లాన్ పరిశీలించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ముఖ్యమంత్రికి శ్రీవారి లడ్డూ ప్రసాదాలు అందజేశారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ 2019లోనే ఆలయాన్ని నిర్మించేందుకు సంకల్పించామని, ఇప్పుడు దానిని పూర్తి స్థాయిలో అభివృద్ధి (మిగతా 4వ పేజీలో)



టీటీడీ బోర్డు సభ్యులతో సీఎం చంద్రబాబు

సివిల్ సప్లయిస్ డీఎంగా శ్రీలక్ష్మి



జేసీ భావనను కలిసిన డీఎం శ్రీలక్ష్మి

(బాపట్ల, ఆంధ్రజ్యోతి) సివిల్ సప్లయిస్ డీఎంగా వి.శ్రీలక్ష్మి గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ధాన్యం సేకరణ ప్రక్రియకు సంబంధించి క్షేత్రస్థాయిలో కొంత గందరగోళం నెలకొన్న తరుణంలో డీఎంగా శ్రీలక్ష్మిని నియమిస్తూ బుధవారం ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. 24 గంటల వ్యవధిలోనే ఆమె విధుల్లో చేరారు. జాయింట్ కలెక్టర్ భావనను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎం శ్రీలక్ష్మి, కొనుగోళ్ల ప్రక్రియ పరోగతిని వివరించారు. బీజీలతో పాటు ఈ క్రాప్ వంటి సాంకేతిక అంశాలను త్వరితగతిన పరిష్కరించి అన్నదాతలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని డీఎంకు జేసీ సూచించారు.

నేటి నుంచి క్షిపణి ప్రయోగాలు

- వచ్చే నెల 6 వరకు సూర్యలంక తీరంలో ఆంక్షలు
- మత్స్యకారులు వేటకు వెళ్లరాదని పోలీసులు ఆదేశాలు



మాట్లాడుతున్న డీఎస్పీ రామాంజనేయులు

బాపట్ల రూరల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): సూర్యలంక సముద్రతీరంలో శుక్రవారం నుంచి వచ్చే నెల 6వ తేది వరకు క్షిపణి ప్రయోగాలు జరుగుతాయని డీఎస్పీ రామాంజనేయులు తెలిపారు. బాపట్ల రూరల్ పోలీసుస్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి క్షిపణి ప్రయోగాలకు సంబంధించి మాక్‌డ్రిల్ జరుగుతుందన్నారు. మిస్సైల్ ఆపరేషన్ జరుగుతున్నందున పాండురంగాపురం బీచ్ నుంచి సూర్యలంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదన్నారు. సూర్యలంక తీరానికి వచ్చే పర్యాటకులు కూడా వీలైనంత త్వరగా ఆయా తేదీల్లో స్నానాలు ఆచరించి తిరిగి వెళ్లాలన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. భద్రత దృష్ట్యా తీరంలో వేటపై ఆంక్షలు విధించినందున మత్స్యకారులు సహకరించాలని మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి సూచించారు.



సభలో మాట్లాడుతున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, వేదికపై సామాజిక వేత్త దుర్గా కామేశ్వరరావు మండలి బుద్ధప్రసాద్, ఆలపాటి తదితరులు

పుడమి తల్లి రుణం తీర్చుకోవాలి

- డాక్టర్ పీడీకేరావు సేవలు నిరుపమానం
- సేవ తృప్తినిస్తుంది.. మనపై అభిమానం పెంచుతుంది
- భారతజ్యోతి పురస్కార సభలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

తెనాలి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): 'నేటి యువత అమెరికా, జర్మనీ అంటూ విదేశాల బాటపడుతున్నారు. మాతృమూర్తిని, పుట్టిన గడ్డను వదిలిపెట్టి సంపాదన కోసం జీవిత సత్యాన్ని మరిచి పరుగులు పెడుతున్నారు. అటువంటి వారికి శ్రీకాకుళం జిల్లాకు చెందిన డాక్టర్ పెమ్మరాజు దుర్గా కామేశ్వరరావు(పి.డి.కె.రావు) వంటి వారి జీవితం ఆదర్శంగా నిలుస్తుంది.' అని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. అమెరికాలో డాలర్లు కురిపించే ఉద్యోగాన్ని వదలి, పుట్టిన గడ్డపై సేవ చేయాలనే నిర్ణయంతో ఆనాడే తిరిగివచ్చి.. వెనుకబడిన గ్రామాల ప్రజల ఉన్నతికి పాటుపడటం నిజంగా నేటి రోజుల్లో ఆదర్శమే అవుతుందన్నారు. సేవ తృప్తినిస్తుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన సూచించారు. గురువారం తెనాలిలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో తెనాలి ప్రచురణలు, రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన భారత జ్యోతి పురస్కార ప్రధాన సభకు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. సభకు ముందే భారత జ్యోతి పురస్కారాన్ని కామేశ్వరరావుకు వెంకయ్యనాయుడు చేతుల మీదగా ప్రదానం చేశారు. పీడీకే రావు పరిచయ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భం గా సభలో మాజీ ఉప రాష్ట్రపతి మాట్లా డుతూ.. సమాజంలో మార్పు కేవలం ప్రభుత్వాల వల్ల కాదని, ప్రజల్లో మార్పు, సేవా భావం పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కేవలం నాలుగు గోడలకే చదువు పరిమితం కాకుండా వ్యవసాయ క్షేత్రాల వంటివాటికి కూడా అలవాటు చేయాలని కోరారు. ఈ నేలపై ఉన్నందుకు పుడమి తల్లి రుణం కూడా తీర్చుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండాల్సిన (మిగతా 4వ పేజీలో)

నానో యూరియా

- తమకొద్దంటున్న రైతులు
- ప్రతి మూడు బస్తాలకు లీటర్ కొనాల్సిందే
- సొసైటీలు, డీసీ ఎంఎస్‌లో ఒత్తిడి

(కొల్లూరు, ఆంధ్రజ్యోతి): ఏ వస్తువు అయి నా.. కొనుగోలు విషయంలో కొనుగోలుదారులకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. ఎరువుల కొనుగోలు విష యంలో మాత్రం రైతులకు ఆ స్వేచ్ఛ ఉండటం లేదు. రైతుకు



ఇష్టం ఉన్నా.. లేకపోయినా నానో యూ రియా కొనాల్సిందే నని పట్టుపడుతున్నారు. మొన్నటి వరకు.. ప్రైవేట్ డీలర్లు ఈ విధంగా పట్టుబట్టి మరీ.. ఇష్టం లేని ఎరువులను అంటగట్టే వారు. ఇప్పుడు ప్రభుత్వ రంగ సంస్థలు కూడా అదే వ్యాపారం మొ దలు పెట్టడం వివాదాస్పదమవుతోంది. కేంద్రం రాయితీపై యూరియా బస్తా రూ.266.50కు రైతులకు అందజేస్తోంది.గతంలో ప్రైవేట్ డీలర్లు బస్తా రూ.290 నుంచి రూ.350 వరకు వసూలు చేస్తున్నా రన్న ఆరోపణలతో.. ప్రభుత్వం (మిగతా 4వ పేజీలో)

ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి

- 30, వచ్చే నెల 1న జిల్లాకు వర్ష సూచనలు
- అధికారులతో కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

బాపట్ల, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణపై సంబంధితశాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో నియోజకవర్గ, మండల ప్రత్యేకాధికారులు వారికి కేటాయించిన మండలాలకు వెళ్లి ధాన్యం సేకరణను పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన చేసి ఎదురవుతున్న సమస్యలను గుర్తించి తక్షణమే కలెక్టరేట్‌కు సమాచారం పంపాలన్నారు. ఈ నెల 30, డిసెంబరు 1వ తేదీన జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిందన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు అవసరమైనన్ని టార్పాలిన్ పట్టాలు కొనుగోలు చేశామన్నారు. వర్షం రాకముందే ధాన్యం ఆరబెట్టుకునేలా అవగాహన కల్పించాలన్నారు. తేమ 17 శాతానికి రాగానే ఆర్ఎస్‌కేల్లో ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. రైతు సేవాకేంద్రాలకు గోనె సంచులు సమృద్ధిగా కేటాయించామన్నారు. రైతులు ఎవరు కాల్ చేసిన అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. జీపీఎస్ నమోదు చేసుకున్న వాహనాలను మాత్రమే అందుబాటులో ఉంచాలన్నారు. ఇప్పటికే జిల్లాలో 505 వాహనాలను ఆర్ఎస్‌కేలతో అనుసంధానించామన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ఠ, డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి జమీర్‌బాషా, జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి,



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అడుసుమల్లి సహకార సంఘం సీఈవోగా వెంకటేష్

పర్చూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అడుసుమల్లి విశాల పరిపతి సహకార సంఘం ఇన్‌చార్జి సీఈవోగా గొర్రెపాటి వెంకటేష్‌ను నియమిస్తూ ఉమ్మడి ప్రకాశం జిల్లా డీఎల్‌ఈసీ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. అడుసుమల్లి ఎల్ఎస్‌సీఎస్ సీఈవోగా ఉన్న దొప్పల పూడి రమాదేవి సస్పెన్షన్‌లో ఉన్నారు. ఈ కారణంగా అడుసుమల్లి సొసైటీలో కార్యకలాపాలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయంగా వీరన్నపాలెం సహకార సంఘంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్న వెంకటేష్‌కు నియమించారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకు ఆయన బాధ్యతలు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అడుసుమల్లి సొసైటీలో నిధులు దుర్వినియోగం జరిగాయని, ప్రస్తుత చైర్మన్ పోపూరి శ్రీనివాసరావు ఫిర్యాదుతో రమాదేవిపై వేటు పడిన విషయం తెలిసిందే.

అద్దంకి రెవెన్యూ.. నోటిఫికేషన్

- అభ్యంతరాలు, సలహాలకు 30 రోజుల గడువు



అద్దంకి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రభుత్వం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. బాపట్ల జిల్లా పరిధిలోని అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లా పరిధిలోకి మారుస్తూ, అదే సమయంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై మంత్రి వర్గ ఉప సంఘం సిఫారస్సుకు ముఖ్య మంత్రి చంద్రబాబు అంగీకరించారు. ఈ నేపథ్యంలో అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ స్పెషల్ సెక్రటరి బాపట్ల, ప్రకాశం జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు ఇచ్చారు. చీరాల డివిజన్‌లోని అద్దంకి నియోజకవర్గంలోని 5 మండలాలతో పాటు దర్శి నియోజవకర్గ పరిధిలో ప్రస్తుతం ఒంగోలు డివిజన్‌లో ఉన్న ముండ్లమూరు, తాళ్లూరు మండలాలు, కనిగిరి డివిజన్ పరిధిలో ఉన్న దర్శి, దొనకొండ, కురిచేడు మండలాలతో అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. 30 రోజుల్లో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై అభ్యంతరాలు, సలహాలను కలెక్టర్లకు అందజేయాలని నోటిఫికేషన్‌లో తెలిపారు.

రైతులకు ఇచ్చిన హామీ అమలు

- ఈనాం రైతులకు అన్నదాత సుఖీభవ లబ్ధి
- రైతన్నా మీ కోసంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో గురువారం జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో అన్నదాత సుఖీభవ పథకం రైతులకు అందిందా లేదా



చెన్నుపల్లిలో సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న మంత్రి రవికుమార్

అనేది సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లో ఈనాం భూములు సాగు చేస్తున్న 1750 మంది రైతులకు ప్రభుత్వం రెండు విడతల రూ.10 వేలు జమ చేశామన్నారు. కౌలు రైతులకు రూ.20 వేలు అందిస్తుందన్నారు. గ్రామాల్లో లోవోల్టేజి సమస్య లేకుండా చేసేందుకు ఆర్డీఎస్ఎస్ ద్వారా రూ.కోట్లతో 8 పనులు పూర్తి చేయించామన్నారు. 12 వందల మంది రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామన్నారు. మే నాటికి అన్ని గ్రామాల్లో నూరు శాతం ప్రత్యేక విద్యుత్ లైన్ల పనులు పూర్తి అవుతాయన్నారు. నియోజకవర్గంలో 7 విద్యుత్ సబ్‌స్టేషన్లను మంజూరు చేశామన్నారు. గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలకు రూ.4 కోట్లు మంజూరు చేశామని, స్థలాలను వెంటనే గుర్తించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, సొసైటీ అధ్యక్షుడు గొట్టిపాటి లక్ష్మయ్య, పార్టీ మండల అధ్యక్షుడు ధూళిపాళ్ల హనుమంతురావు, నేతలు మలినేని గోవిందరావు, గొట్టిపాటి శంకర్, ఆళ్ల చంద్రమౌళి, యాగంటి సింగరయ్య, కొండేటి ఇజ్రాయల్, ఏడీఏ సుదర్శనరాజు, తహసీల్దారు రవినాయక్, ఎంపీడీవో కుసుమకుమారి, డీఈ లు శ్రీనివాసులు, మస్తాన్‌రావు పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరం

నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బల్లికురవ, సంతమాగులూరు మండలాలకు చెందిన 30 మందికి రూ.26 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చెన్నుపల్లి గ్రామంలో మంత్రి అందజేశారు. ఏడాదిన్నరలో నియోజకవర్గంలో 1922 మందికి సీఎంఆర్ఎఫ్ రూ.18 కోట్లను మంజూరు చేశామన్నారు.

వైసీపీ తప్పులను సరి చేస్తూ జిల్లా ఏర్పాటు

గత వైసీపీ ప్రభుత్వం ఇష్టానుసారంగా జిల్లాను విభజించి ప్రజలను ఇబ్బందికి గురి చేయగా తాము దానిని సరి చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. పాదయాత్రలో లోకేశ్ హామీ ఇచ్చినట్లుగా గత ప్రభుత్వంలో జరిగిన జిల్లాల ఏర్పాటులో జరిగిన తప్పులను తాము సరిచేశామన్నారు. గతంలో అద్దంకిని ప్రకాశంలోనే ఉంచాలని ప్రజలు కోరినా అప్పటి అధికారులు పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు. అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో విలీనంతో పాటు అద్దంకిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌కు గొట్టిపాటి కృతజ్ఞతలు తెలిపారు.



దివ్యాంగురాలిని పరామర్శిస్తున్న మంత్రి రవికుమార్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II, చెన్నై, తేది: 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది. మరియు జోనల్ ఆఫీస్: మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034, బ్రాంచి ఆఫీస్ చిరునామా: **తెనాలి** లో మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్.బి.ఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నము. (ఇక నుండి మమ్మల్నీ కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు). ఇందుమూలముగా ఈ క్రింది నోటీసు జారీ చేస్తున్నాము.

ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదిల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదిలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందజేయబడకుండ తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీతలు / హామీదారు(లు) పేరు	ఎన్.పి.ఏ తేది ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది బకాయి మొత్తం
1. కొల్లాటి జగదీష్ బాబు, తండ్రి: సీతారామ రాజు కొల్లాటి, డి. నెం. 13-109, ఏ.జి.కె. పేట, నిజాంపట్నం (గ్రామం & నిజాంపట్నం మండలం), గుంటూరు జిల్లా. **2. నాయుడు శివ నందిని,** తండ్రి: నాగార్జున & భర్త: కె. జగదీష్ బాబు, డి. నెం. 13-109, ఏ.జి.కె. పేట, నిజాంపట్నం, గుంటూరు జిల్లా-522314. **3. నాయుడు సామ్రాజ్యం,** భర్త: నాగార్జున, డి. నెం. 5-42/4, పంచాయతీ దగ్గర, నిజాంపట్నం, గుంటూరు జిల్లా-522314.	31-08-2012 రూ. 8,00,000/- (అక్షరాలా ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)	15-10-2025 ది. 15-10-2025 తేది నాటికి రూ. 21,50,512/- (అక్షరాలా ఇరవై ఒక్క లక్షల యాభై వేల ఐదు వందల పన్నెండు రూపాయలు మాత్రమే)
4. మోహన్ వర్మ నాయుడు, తండ్రి: నాగార్జున, డి. నెం. 5-424, పంచాయతీ దగ్గర, నిజాంపట్నం, గుంటూరు జిల్లా. **5. కొల్లటి బ్రహ్మరాజు,** తండ్రి: ముత్యాలు, డి. నెం. 13-11/1, జెండా చెట్టు సెంటర్, నిజాంపట్నం, గుంటూరు జిల్లా. **6. వై. శివ రామకృష్ణ,** ఆర్/ఓ. డి. నెం. 12-11-553, 2వ లైన్, రామిరెడ్డి తోట, కొత్తపేట, గుంటూరు-500035.		
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **TENALTF1902250001**		

స్థిరాస్తి వివరాలు: కృష్ణా జిల్లా, కంచికచర్ల సబ్-జిల్లా, కంచికచర్ల గ్రామ పంచాయతీ పరిధి, కంచికచర్ల గ్రామం నందు, ఆర్.ఎస్.నెం. 420/2ఏ లోని ఎకరా 3.03 సెంట్ల విస్తీర్ణం ప్లాట్లుగా విభజించబడగా ఆమోదించబడిన లే-అవుట్ బేరింగ్ సి.నెం. 832/2011/ఆర్3, ఎల్.పి. నెం. 86/2011/ఆర్ ప్రకారం, ప్లాట్ నెం. 28 లో గల 198 చదరపు గజాల ఖాళీ ఇంటి స్థలం. **హద్దులు: తూర్పు:** 33 అడుగుల వెడల్పు రోడ్డు - 33.0 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 15 - 33.0 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 27 - 54.0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 29 - 54.0 అడుగులు. పైన తెలిపిన హద్దులలోని 198 చదరపు గజాల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ. కంచికచర్ల యొక్క డాక్యుమెంట్ నెం. 4320/2012 కు సంబంధించినది.)

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునపుడు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.

ప్రదేశం: గుంటూరు

అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మాట నిలుపుకున్నాం

ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టండి

ఎమ్మెల్యేలు కందుల, అశోక్‌లతో సీఎం

(ఒంగోలు, ఆంధ్రజ్యోతి)

'ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం. మీ వంతుగా జిల్లా అభివృద్ధిలో కీలక బాధ్యత పోషించి రాజకీయంగా పార్టీ బలోపేతం అయ్యేందుకు కృషి చేయండి' అని సీఎం చంద్రబాబు మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డిలకు సూచించారు. గురువారం మధ్యాహ్నం సచివాలయంలో ముఖ్యమంత్రిని ఇద్దరు ఎమ్మెల్యేలు కలిశారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయటం పట్ల ధన్యవాదాలు తెలిపారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి గిద్దలూరు నియోజకవర్గాన్ని మార్కాపురం డివిజన్‌లో ఉంచటం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆ సందర్భంగా చంద్రబాబు వారితో మాట్లాడుతూ 'ప్రజలకు మనమిచ్చిన అన్ని హామీలనూ నెరవేర్చుతున్నాం. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. మీరు ప్రజలతో మరింత చేరువగా ఉండి పార్టీని కూడా బలోపేతం చేయండి' అని సూచించారు. పాలనా, పార్టీ వ్యవహారాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా సహించేది లేదని కూడా హెచ్చరించారు.

30న బాలుర క్రికెట్ జట్టు ఎంపిక

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అండర్-12 బాలుర క్రికెట్ జట్టు ఎం పిక పోటీలు నిర్వహిస్తున్నట్లు పీడీసీఏ కార్యదర్శి కారుసాల నాగేశ్వరరావు గు రువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు ఒంగోలు నగరం మంగమూరు రోడ్‌లో గల అసోసియేషన్ సబ్ సెం టర్‌లో ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. హాజరయ్యే క్రీడాకారులు వైట్ డ్రస్, షూ, సొంత కిట్‌తో పాటు జనన ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్‌తో హాజరుకావాలని కోరారు. ఆసక్తి గల క్రీడాకారులు కె.సుధాకర్ 9701022333, బి.చంద్రశేఖర్ 9246222999 సెల్ నంబర్లు ద్వారా పూర్తి వివరా లను తెలుసుకోవచ్చన్నారు.

ఉద్యోగోన్నతుల ఉపవర్గీకరణపై హర్షం

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): షెడ్యూల్ కులాల ఉద్యో గుల ఉద్యోగోన్నతులను ఉపవర్గీకరణ చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుజన్ మాదిగ హర్షం వ్యక్తంచేశారు. ఒంగోలులోని సమితి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసి న విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విధంగానే ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీ గ్రూపులుగా వర్గీకరించిందని చెప్పారు. దీని ద్వారా విద్య, ఉద్యోగ,ఉపాధి అవకాశాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు జరుగుతాయన్నారు. దీంతో పాటు షెడ్యూల్‌కు లాల ఉద్యోగుల ఉద్యోగోన్నతుల కూడా ఉపవర్గీకరణ చేపడతామని జీవో జారీ చేయడం అభినందనీయమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో త్యాగరాజు, కె.విజయ్‌కుమార్, తేళ్ళ జయరాజ్, బందారు సురేష్, పొగడ్త నారాయణ, సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఒంగోలు క్రైం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఒంగోలు నగరంలోని పలుప్రాంతాలలో కరెంటు సరఫ రాను నిలిపివేస్తున్నట్లు డీఈ రంగారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక కర్నూల్‌రోడ్డులోని శ్రీనగర్‌కాల నీ, భారత్ పెట్రోల్ బంకు, మారుతీనగర్, అగ్గిలియం స్కూల్, ఎస్‌బీఐ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగ దారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

చీమకుర్తి మండలంలో..

చీమకుర్తి: మండలంలోని బూదవాడ, ఆర్ఎల్‌పురం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, గ్రానైట్ పరిశ్రమకు విద్యుత్ సరఫరాలో శుక్రవారం అంతరాయం కలుగనుంది. పీఎంఐ పనులు నిర్వహించనున్నందున ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు బూదవాడ, ఆర్ఎల్‌పురం, రామతీర్థం ప్రాంతాల్లో పరిశ్రమలకు పులికొండ, ఘైలవరం, బూసరపల్లి, చినరావిపాడు, మర్రిచెట్లపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఏఈ ఆర్.మోహనరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆదర్శ నేత శేషయ్య

కొండపి, నవంబరు27 (ఆంధ్రజ్యోతి): పెరిదేపి గ్రామానికి చెందిన దివంగత సీపీఎం నాయకుడు ముప్పరాజు శేషయ్య జీవితం ఆదర్శప్రాయమని సీపీఎం సీనియర్ నాయకుడు ముప్పరాజు కోటయ్య అన్నారు. గురువారం పెరిదేపిలో జరిగిన దివంగత సీపీఎం నాయకుడు శేషయ్య 26వ వర్ధంతి కార్యక్రమం ని ర్వహించారు. సీపీఎం జిల్లా నాయకుడు కేజీ మస్తాన్ మాట్లాడుతూ పీడితుల పక్షాన శేషయ్య పోరాడి విజయాలు సాధించారన్నారు. కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి కళాకారులు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ సస్పెన్షన్

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన స్కూలు అసిస్టెంట్(తెలుగు) ఉపాధ్యాయుడు బక్కమంతుల వినయ్‌కుమార్ సస్పెన్షన్ చేస్తూ గురువారం రాత్రి డీఈవో కిరణ్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. నాగులుప్పలపాడు మండలం హెచ్.నిడమానూరు జడ్పీ హైస్కూలు ప్లస్‌లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న వినయ్‌కుమార్ విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో బుధవారం వారి తల్లిదండ్రులు దాడి చేసిన విషయం విదితమే. దీనిపై స్పందించిన కలెక్టర్ రాజాబాబు సమగ్ర విచారణకు ఆదేశించడంతో విద్యాశాఖాధికారులు విచారణ చేపట్టారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించడంతో వినయ్‌కుమార్‌ను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తనపై విచారణ

నాగులుప్పలపాడు: కళాశాల విద్యార్థినుల పట్ల ఉపాధ్యాయుడు బక్కమంతల వినయ్‌కుమార్ అసభ్యంగా ప్రవర్తించినట్లు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు హెచ్‌ఎం లింగంగుంట శ్రీనివాసరావు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో బి.నిడమానూరు హైస్కూల్‌లో డిప్యూటీ డీఈవో చంద్రమౌళేశ్వరరావు, బాలికలు, చిన్నారుల అభివృద్ధి అధికారి హేమలత గురువారం విచారణ చేపట్టారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులను విడివిడిగా విచారించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నటు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవోలు తిరుమలశెట్టి రవి, ఈవీ రమణయ్య పాల్గొన్నారు.

వెటర్నరీ పదం వాడకూడదని మాట్లాడటం బాధాకరం

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : పశువైద్య విద్యలో డిగ్రీ లేకుండా వెటర్నరీ పదం వాడకూడదని రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ పీవీ లక్ష్మయ్య మాట్లాడటాన్ని రాష్ట్ర పశుసంవవర్ధకశాఖ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్స్ ఫెడరేషన్, జిల్లా శాఖ వీఏ, ఎల్ఎఎస్, జేవీవో అండ్ వీఎల్‌వో కార్యవర్గ సభ్యులు ఖండించారు. గురువారం ఆ మేరకు పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఎస్.వెంకటేశ్వరరావుకు ఏపీఎన్‌జీవీవో ఛైర్మన్ టీవీ రమేష్‌బాబు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర పశుసంవర్ధకశాఖ పారా వెటర్నేరియన్స్‌కు, అధికారుల మధ్య లేనిపోని అపోహలు, వివాదాలకు తావిస్తూ గందరగోళానికి గురి చేస్తున్న పీవీ లక్ష్మయ్యను ఆ పదవిని నుంచి వెంటనే తొలగించాలని ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కో ఛైర్మన్ కే శంకరరావు, కార్యవర్గ సభ్యులు ఎం. కోటేశ్వరరావు, పీ. శ్రీనివాసరావు, బి. ప్రభావతి, తులశమ్మ, సుశీల, శాంతకుమారి, పీ వెంకటేశ్వర్లు, ఎం.అంకమ్మ, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పశుసంవర్ధకశాఖ అధికారి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఫెడరేషన్ నాయకులు

ప్రజలను మోసం చేస్తున్న కేంద్రం

ఏఐసీసీ కార్యదర్శి జావేద్

ఒంగోలు క్రైం, నవంబరు 27(ఆంధ్రజ్యోతి) : భారతదేశం కోసం అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని హక్కులను ఉల్లంఘిస్తూ పేదప్రజలపై పన్నుల భారం మోపి కేంద్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఏఐసీసీ కార్యదర్శి నదీమ్ జావేద్ విమర్శించారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సంఘటన్ సృజన్ అబియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై జరిగిన సమావేశానికి డీసీసీ అధ్యక్షుడు షేక్ సైదా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జావేద్ మాట్లాడుతూ టీడీపీ బీజేపీతో పొత్తుపెట్టుకొని ప్రశాంత రాష్ట్రంలో మతం పేరుతో చిచ్చు పెడుతున్నాయని మండిపడ్డారు. అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలివేసి చంద్రబాబునాయుడు, జగన్‌మోహన్‌రెడ్డిలు ఇరువురు నరేంద్ర మోదీతో అంటకాగుతూ వ్యవస్థలను నిర్వీరం చేస్తున్నారన్నారు. పేద ప్రజలకు అండగా ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు జాన్‌బాబు, బీవై కిరణ్, మేకల సతీష్, వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నదీమ్‌జావేద్, పక్కన సైదా తదితరులు

లారీని ఢీ కొన్న మోటర్ సైకిల్

యువకుడు మృతి

మేదరమెట్ల, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మేదరమెట్ల బైపాస్‌లో లారీ వెనుక చక్రాన్ని మోటర్ సైకిల్ ఢీకొన్న ఘటన యువకుడు మృతి చెందాడు. గురువారం సాయంత్రం ఒంగోలు వైపు నుంచి గుంటూరు వైపు వెళుతున్న మోటర్ సైకిల్ లారీని దాటి ముందుకు వెళ్లే క్రమంలో లారీ వెనుక చక్రాన్ని ఢీ కొట్టింది. దీంతో మోటర్ సైకిల్ వెనుక ఉన్న వ్యక్తి కింద పడ్డాడు. కిందపడిన వ్యక్తిపైగా లారీ వెళ్లడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని చెవులకు ఇయర్ పోన్స్ ఉన్నాయి. ఘటన స్థలంలో ఫోన్ లభించలేదని ఘటన స్థలాన్ని పరిశీలించిన మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే ఆపకుండా వెళ్లిన లారీని మేదరమెట్ల ఎస్ఐ వెంబడించి పట్టుకున్నారు. లారీ డ్రైవర్ జిల్లెల వరుణ్‌కుమార్‌గా గుర్తించారు. ప్రమాదం జరిగిన తరువాత మోటర్ సైకిల్ నడుపుతున్న వ్యక్తి అ క్కడ నుంచి పరారయ్యాడు. దీంతో మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలియరాలేదు. మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో

మరో లిఫ్ట్ అందుబాటులోకి..

- దివ్యాంగుల సంక్షేమశాఖ నుంచి రూ.47లక్షలు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిపాలన భవన్ (జిల్లా కలెక్టరేట్)కు మరో లిఫ్ట్ అందుబాటులోకి రానుంది. ఒకేసారి లిఫ్ట్‌ను 13 మంది వినియోగించుకునేలా రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ.స్వామి చర్యలు తీసుకున్నారు. అందుకోసం దివ్యాంగుల సంక్షేమశాఖ నుంచి రూ.47లక్షలను మంజూరు చేశారు. లిఫ్ట్ సౌకర్యం కోసం మొదటి విడత గా రూ.23.5లక్షలను విడుదల చేశారు. వివిధ పనుల కోసం ప్రకాశం భవన్‌కు వచ్చే ప్రజలకు ఉపయోగపడేలా ఈ నిధులతో పనులను త్వరగా చేపట్టేలా చ ర్యలు తీసుకోవాలని మంత్రి స్వామి కలెక్టర్ రాజాబాబుకు సూచించారు. దివ్యాంగులకు ప్రత్యేక టాయిలెట్లు, లిఫ్ట్ సౌకర్యాన్ని కల్పించేలా నిధులు విడుదల చేసి న మంత్రి స్వామికి జిల్లా యంత్రాంగం కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఇప్పటికే ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తన ఎంపీ ల్యాడ్స్ నుంచి నిధులు మంజూరు చేయడంతో కలెక్టరేట్‌లో లిఫ్ట్ ఏర్పాటుకు పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కలెక్టరేట్‌కు పూర్తి స్థాయి లో సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు శెగ్గం శ్రీనివాసులు తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులో జిల్లా మీడియా కన్వీనర్ ధనిశెట్టి రాము ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటికి, షాపులకు స్టిక్కర్ల అంటించే కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా అంకమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి కేం ద్ర ప్రభుత్వ పథకాలను వివరించి స్టిక్కర్లను అంటించే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజల ఆర్థిక అభివృద్ధికి, దేశ రక్షణకు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కేంద్రం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ యోజన. అమృత్ భారత్ స్టేషన్, అగ్నివీర్, గరీబ్ కళ్యాణ్ రోజ్ గార్‌యోజన, అవాస్, అటల్‌పెన్షన్, సురక్ష యోజన తదితర పథకాలను వివరించారు. కార్యక్ర మంలో బీజేపీ నాయకులు రాయపాటి అజయ్‌కుమార్, మాకినేని అమరసిం హం, భగత్‌వినోద్, సంగోతు వర్మ, తీగల సత్యవతి, తమ్మిశెట్టి లక్ష్మీ పాల్గొన్నారు.



స్టిక్కర్లను అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఘనంగా అభయాంజనేయస్వామి కల్యాణం

పర్చూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు వైజంక్షన్‌లోని 92 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామివార్ల ఆలయంలో గురువారం శ్రీ సీతారాములవారి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివార్ల వేడుకలను వీక్షించేందుకు పెద్దఎత్తున ఆయా గ్రామాల నుండి భక్తులు తరలి వచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయంలో తొలుత అర్చకుల సారధ్యంలో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. స్వామివార్ల కల్యాణ వేడుకల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

అయ్యప్ప మాలతో ఏకాగ్రత సాధ్యం

అక్కయ్యపాలెం(చీరాల) : నిష్టతో అయ్యప్పమాల ధరించడం వలన మానసిక ఏకాగ్రత సాధ్యమని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. వేటపాలెం మండలం అక్కయ్యపాలెం గ్రామంలో మాలధారులు నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా అందరితో కలిసి పూజలు నిర్వహించి స్వామిని స్మరించారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యుత్ దీపాల అలంకరణలో ఆలయం



పూజలు నిర్వహిస్తున్న భక్తులు



అయ్యప్ప పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య

పుడమి తల్లి రుణం తీర్చుకోవాలి

(3వ పేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు ఇప్పుడు దారి తప్పుతున్నారని, వారు చెబితేనే ఏ పనైనే చేసేందుకు అధికారులు అలవాటు పడ్డారని, ఇటువంటి పరిస్థితుల్లో పేదలకు సంక్షేమం అందటం కష్టమవుతుందన్నారు. అమ్మ భాషను మర్చిపోయినవాడు అసలు మనిషే కాదన్నారు. సాటి మనిషికి సేవ చేయడం గొప్ప భాగ్యమని, దీనికి దుర్గా కమేశ్వరరావు ఒక ఆధునిక రుషిలా పాటుపడ్డారని కొనియాడారు. నేటి ప్రభుత్వాలు చేపలు పట్టడం నేర్పటం కాకుండా, ఏకంగా చేపలనే అందిస్తున్నారని, దీనివల్ల మనిషిలో నిపుణత తగ్గిపోతుందన్నారు. సోమరితనం పెరిగిపోయి దేశ భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారుతుందన్నారు.

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దేశ విదేశాల్లో తెలుగు కీర్తిని పెంచిన వ్యక్తి వెంకయ్యనాయుడని, ఆయనను మాజీ ఉపరాష్ట్రపతి అంటే సరిపోదని, అపూర్వ ఉపరాష్ట్రపతి అని పిలవడం సముచితమన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రతిష్ఠను వెంకయ్యనాయుడు పెంచితే, సేవకు ప్రతిరూపంగా డాక్టర్ పీడీకే రావ్‌ను చెప్పుకోవచ్చన్నారు. సేవకుడిగా, పేదల పాలిట పెన్నిధిగా నిలిచిన కామేశ్వరరావు వంటి సేవా శిఖరాన్ని సత్కరించుకోవడం గొప్ప విషయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మట్లాడుతూ మాతృ దేశం, బాష కోసం పాటుపడే గొప్ప వ్యక్తి వెంకయ్యనాయుడు అయితే, పేదలకోసం పాటుపడటంలో ఒక వ్యక్తే మహోన్నత శక్తి అవుతుందన్న విషయాన్ని నిరూపించిన మహామనిషిగా కామేశ్వరరావు నిలుస్తారన్నారు. అటువంటి గొప్ప వ్యక్తికి తెనాలిలో పురస్కారం అందించుకోవడం గొప్ప భాగ్యంగా భావిస్తున్ననన్నారు. అవార్డు గ్రహీత కామేశ్వరావు మాట్లాడుతూ తను ఇంతటి పురస్కారానికి అర్హుడినో! కాదో కానీ, తనకు నచ్చిన పని నేను చేసుకు వెళ్లానని, అది అందరికీ గొప్ప విషయంగా కనిపించడం గర్వంగా ఉదన్నారు. చీపురుపల్లి వంటి మారుమూల గ్రామాల్లో వెనుకబడిన వారు ఎదుర్కొంటున్న సమ్యలు, పేదరికం వంటివాటిపై తనవంతు సేవ చేశానన్నారు. సేవ చేసేటప్పుడు కూడా బెదిరింపులు, కేసులు తప్పలేదని, అన్నిటికీ తట్టుకుని తాను ఎంచుకున్న మార్గంలోనే నడిచానన్నారు. తన సేవలను గుర్తించి పురస్కారం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. తన 84 ఏళ్ల జీవితంలో ఇది మరిచిపోలేని రోజన్నారు. సభలో హైకోర్టు న్యాయవాది ఇంద్రనీల్, రోటరీక్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావులు ప్రసంగించారు. ఓలేటి పార్వతీశం పరిచయ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం, డబుల్ హార్స్ మినపగుళ్ల పరిశ్రమ అధినేత మునగాల మోహన్ శ్యాంప్రసాద్, చిత్రకారుడు గిరిధర్ పాల్గొన్నారు.

నానో యూరియా

(3వ పేజీ తరువాయి)

అమ్మకాల బాధ్యతను డీసీఎంఎస్, మార్కుఫెడ్‌కు అప్పగించింది. ప్రస్తుతం జిల్లాలకు వస్తున్న యూరియా నిల్వల్లో 70 శాతం డీసీఎంఎస్, సొసైటీ లకు, 30 శాతం ప్రైవేట్ డీలర్లకు కేటాయిస్తున్నారు.

అక్కడ కూడా అదే గోల

డీసీఎంఎస్, సొసైటీల ద్వారా యూరియా అమ్మకాలు జరుపుతున్నప్పటికీ నానో యూరియా బాధలు రైతులకు తప్పడం లేదు. గత ఖరీఫ్ సీజన్‌లో మూడు బస్తాలు యూరియా తీసుకుంటే ఒక లీటర్ నానో యూరియా తీసుకోవాలని ముడిపెట్టారు. రబీలో కూడా అదే పరిస్థితి కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. రానురాను ఘన యూరియా వాడకం తగ్గించి రైతులను ద్రవ నానో యూరియా వైపునకు మళ్లించాలని కేంద్రం ఆలోచిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే రైతులు మాత్రం నానో యూరియా వాడేందుకు పెద్దగా ఆసక్తి చూపించకపోవడంతో దాని కొనుగోలు వారికి భారంగా మారింది. ఒక వేళ నానో యూరియా తీసుకోకుంటే యూరియా ఇవ్వమని రైతుల ముఖం మీదే చెబుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

రూ. 250 వృథానే

నానో ఎరువులు తీసుకోకుంటే యూరియా ఇవ్వరన్న ఆలోచన తో రైతులు అవసరం ఉన్నా.. లేకున్నా కొనుగోలు చేస్తున్నట్లు చెబుతున్నారు. మూడు యూరియా బస్తాల కోసం రూ.799.50 వెచ్చిస్తే, నానో యూరియా కోసం రూ. 250 వరకు చెల్లిస్తున్నారు. నానో ఎరువులను బలవంతంగా కొన్నా.. వాడటం లేదని రైతులు చెబుతున్నారు. ఈ విషయం పై అధికారులు దృష్టి సారించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీవారి చిత్తంతోనే.. అమరావతి

(3వ పేజీ తరువాయి)

చేస్తున్నామని చెప్పారు. అమరావతినే కాకుండా, ఈ ప్రాంతాన్ని కాపాడే శక్తి ఈ దేవాలయానికి ఉందన్నారు. గత ప్రభుత్వం విధ్వంసం తప్ప మంచి చేసిన సందర్భాలు లేవని, మంచి సంకల్పంతో రైతులు భూములు ఇస్తే నరకాన్ని చూపించారన్నారు. రైతులు వేంకటేశ్వరస్వామిని నమ్ముకుని న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు యాత్ర చేసి రాజధానిని కాపాడుకోవడానికి పోరాడారన్నారు. కార్యక్రమం లో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరి నారా యణ, నాదెండ్ల మనోహర్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, సభ్యులు జానకీదేవి, భానుప్రకాశ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, పెద్ద సంఖ్యలో రాజధాని ప్రాంత రైతులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కమిటీ

పంగులూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): జె.పంగులూరు మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం సాయంత్రం పంగులూరులో నిర్వహించారు. యూటీఎఫ్ మండలశాఖ గౌరవాధ్యక్షుడిగా కోటేశ్వరనాయక్, నూతన అధ్యక్షుడిగా బి.రవిచంద్రబాబు, ప్రధాన కార్యదర్శిగా దామా రామాంజనేయులు, ఉపాధ్యక్షుడిగా బి.సుబ్బారావు, మేరీ శ్యామల, కోశాధి కారిగా షేక్ ఫిరోజ్‌సాహెబ్ ఎన్నికయ్యారు. రాష్ట్రకౌన్సిలర్లుగా కె.సాయి సత్యనారాయణ, ఎస్వీ డి.ప్రసాద్, ఎస్ఎల్ఎన్.సత్యనారాయణ, ఎం.రమాదేవి, రావి శ్రీనివాసరావులు ఏకగ్రీవగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పుత చెంచయ్య, ఎన్నికల అధికారిగా పాలపర్తి రామాంజ నేయులు, ఆడిట్‌కమిటీ సభ్యులు జగన్నాథం బాబూరావు, పూనాటి హరిబాబు హాజరయ్యారు.

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ



కంప్యూటర్‌ను అందజేస్తున్న దాతలు

బల్లికురవ, నవంబరు27(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముక్తేశ్వరం ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో గతంలో పనిచేసిన దివంగత కారసాని అంజిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకటపోలిరెడ్డి, ఆయన అల్లుడు చంటి వెంకటరెడ్డిలు గురువారం కంప్యూటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చిన సహకారం అందించడం అభినందనీయన్నారు. విద్యార్థులు కూడా దాతలు అందజేసిన కంప్యూటర్‌ను సద్వినియెగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సురేష్, గ్రామ పెద్దలు కొండేటి ఇజ్రాయల్, అట్లూరి నాగేశ్వరరావు, సింగంశెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ సమావేశం

అద్దంకి,నవంబరు27(ఆంధ్రజ్యోతి):అద్దంకి మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షతన జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ రవీంద్ర తెలిపారు. మొత్తం 18 అంశాల అజెండా తో సమావేశం నిర్వహిం చనున్నట్లు తెలిపారు.

అవీ..ఇవీ..

అకడమిక్ ఫోరం అధికారుల తనిఖీ

మార్టూరు, నవంబరు27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోలలపూడి, తాటివారిపాలెం గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను గురువారం మండల అకాడమిక్ ఫోరం అధికారులు తనిఖీ చేశారు. వారు పాఠశాలలోని వసతులను, విద్యాప్రమాణాలను, పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో విద్యార్థులకు బోధించే బోధనానైపుణ్యాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తామని వారు ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు వస్రామ్‌నాయక్, కే.ప్రేమలత, కాంప్లెక్స్ చైర్మన్ కృష్ణప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఐ.ఏకాంబరం, కే.కరుణాకర్ వీ.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఫిర్యాదుపై వ్యక్తిపై కేసు నమోదు

మార్టూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి ఇంటిలోకి ప్రవేశించి తనపట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, గాయపరచారని మండలంలోని ద్రోణాదుల గ్రామానికి చెందిన ఓ మహిళ, అదే గ్రామానికి చెందిన తాళ్లూరి వెంకట్రావు అనే వ్యక్తిపై గురువారం స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నెల 20న ఘటన చోటుచేసుకోగా ఆమె ఫిర్యాదు మేరకు వెంకట్రావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదా తెలిపారు.

ప్లాస్టిక్ నిషేధాన్ని ఆచరిద్దాం

● మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు



స్టీలు సీసాలను అందజేస్తున్న చైర్మన్ శ్రీనివాసరావు

చీరాల, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్లాస్టిక్ నియంత్రణ ముందుగా మన నుంచే ప్రారంభం కావాలని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అధికారులకు, సిబ్బందికి చెప్పారు. ఈ క్రమంలోనే అందరికీ స్టీల్‌వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. గురువారం కార్యాలయం సమావేశం హాలులో 'సచ్చాంధ్ర కార్పోరేషన్ ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంస్థ' ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత చీరాలగా మార్చాలంటే, ఆచరణ ముందుగా మనలోనే ఉండాలన్నారు. మున్సిపల్ శాఖకు సంబంధించిన ఉద్యోగులు ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలన్నారు. అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాసరావు, టీపీవో కే.శ్రీనివాసులు, ఏఈ రవికుమార్, గీత తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

రేకులషెడ్డుపైకి దూసుకొచ్చిన లారీ

● కొడవళ్ల తయారీ కర్మాగారం ధ్వంసం

● రాత్రి సమయం కావడంతో తప్పిన పెను ప్రమాదం

బల్లికురవ, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): రహదారి అంచులో ఉన్న రేకులషెడ్డు పైకి లారీ దూసుకొచ్చిన ఘటన మండల పరిధిలోని అద్దంకి నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారి కొప్పెరపాడు గ్రామం వద్ద గురువారం తెల్లవారుజామున చోటుచేసుకొంది. ఈ ప్రమాదంలో రేకులషెడ్డులోని కొడవళ్ల తయారీ కర్మాగారం ధ్వంసం అయ్యింది. హైదరాబాద్ నుంచి ఒంగోలు వైపు వెళుతున్న లారీ డ్రైవర్ నిద్ర మత్తులో మలుపులో రేకులషెడ్డులోని దూసుకొచ్చింది. రాత్రి సమయం కావడంతో ఎవరు అక్కడ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది అని ప్రజలు అంటున్నారు.



ధ్వంసమైన రేకులషెడ్డు

డిప్యూటీ ఎంపీడీవోగా సునీత బాధ్యతలు

అద్దంకిటౌన్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మండలంలో డిప్యూటీ ఎంపీడీవో(జీఎస్‌డబ్ల్యూఎస్)గా బి.సునీత గురువారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా పొన్నూరు మండలం బ్రాహ్మణ కోడూరు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఆమె పదోన్నతిపై అద్దంకి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వరూధినికి నియమక పత్రాన్ని ఆమె అందజేశారు. ఈ సందర్భంగా సునీతను సిబ్బందిని అభినందించారు.

నేడు పి.గుడిపాడులో మంత్రి పర్యటన

మేదరమెట్ల, నవంబరు 27 : రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం ఉదయం 10 గంటలకు మండలంలోని పి.గుడిపాడులో పర్యటించనున్నారు. మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభిస్తారని మంత్రి కార్యాలయ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రస్థాయిలో మెరిసిన విద్యార్థులు

● స్కూల్‌గేమ్స్ జాతీయ స్థాయి పోటీలకు పలువురు ఎంపిక ● ఖోఖో, యోగా, కబడ్డీలలో సత్తా

పంగులూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి బాల, బాలికల యోగా పోటీలు ఈనెల 23,24,25, తేదీలలో చందలూరులో నిర్వహించగా, గ్రామంలోని పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు సత్తాచాటారు. వారిని గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ పోటీలలో అండర్-14లో ట్రెడిషనల్ యోగా పోటీలో నాయపాము శ్రుతి ప్రథమ స్థానం సాధించింది. ఆర్టిస్టిక్ విభాగంలో కుంచాల హెప్సిబ, నాయపాము శ్రుతి, అండర్-14 ఆర్టిస్టిక్ సింగిల్ బాలుర విభాగంలో మద్దిశెట్టి మహేష్‌లు ప్రథమస్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆర్టిస్టిక్ సింగిల్ పోటీలో ఎస్.భవ్యశ్రీ, ఆర్టిస్టిక్ పెయర్‌లో ఎన్.రత్నకుమారి, ఎన్.భవ్యశ్రీ, రిథమిక్ పెయర్‌లో ఎ.లిఖిత, ఎన్.భవ్యశ్రీలు రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించారు. ఈ పోటీలలో జిల్లాకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో మూడవస్థానం లభించడంలో చందలూరు విద్యార్థులు ప్రతిభచూపారు. వివిధ విభాగాలలో సత్తాచాటి ప్రకాశం జిల్లాకు, గ్రామానికి మంచి పేరుతెచ్చిన పాఠశాల విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పీడీ ప్రతిమ, సహకరించిన పీడీ మధుమూర్తిలను హెచ్‌ఎం గిరిజ, గ్రామస్థులు ఉపాధ్యాయులు గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు.

పంగులూరు : ఎస్‌జీఎఫ్ అండర్ - 17 జాతీయస్థాయి ఖోఖో పోటీలకు పంగులూరు ఉన్నత పాఠశాల విద్యార్థి పేరం వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. ఈ నెల 23 నుంచి 25 వరకు కాకినాడ పట్టణంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రకాశం జట్టు ప్రథమస్థానం సాధించింది. ప్రతిభ చాటిన వెంకటేశ్వర్లుకు జాతీయస్థాయి పోటీలలో పాల్గొనేందుకు రాష్ట్ర జట్టులో స్థానం దక్కింది. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో జరుగనున్న జాతీయస్థాయి అండర్ 17 ఖోఖో పోటీలలో వెంకటేశ్వర్లు పాల్గొననున్నారు. స్థానిక ఎస్‌ఆర్‌ఆర్. ఖోఖో అకాడమీలో శిక్షణ పొందుతున్న పంగులూరు ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి పేరం వెంకటేశ్వర్లు గతంలో కర్నాటకలో జరిగిన అండర్-14 జూనియర్ జాతీయస్థాయి ఖోఖో పోటీలతో పాటు జార్ఖండ్‌లో నిర్వహిం చిన జాతీయస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొన్నాడు. ఖోఖో క్రీడాపోటీలలో ప్రతిభ చాటి జాతీయస్థాయికి ఎదిగిన పేరం వెంకటేశ్వర్లును హెచ్‌ఎం సోమేపల్లి శ్రీనివాసరావు, పీడీ మేకా హరిబాబు, రావి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినదించారు.



కబడ్డీ జట్టుకు ఎంపికైన వేణుగోపాలరెడ్డి

చినగంజాం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి అండర్-14 రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 23, 24, 25 తేదిల్లో మచిలీపట్నంలో జరిగిన పోటీలలో కబడ్డీ పోటీలలో సత్తా సాటి అండర్-14 రాష్ట్ర కబడ్డీ జట్టుకు వేణుగోపాల్‌రెడ్డి ఎంపికైనట్లు హెచ్‌ఎం తెలిపారు. తర్వలో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో రాష్ట్ర కబడ్డీ జట్టుకు వేణుగోపాల్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించనున్నట్లు హెచ్.ఎం తెలిపారు, శిక్షణ ఇచ్చిన పీ.డీ. గంటా అంకమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు జీవి.కృష్ణా రావులను పాఠశాల హెచ్‌ఎం ఉపాధ్యాయులు, పలువురు గ్రామస్థులు అభినం దించారు.





యోగాపోటీలలో గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు, ఖోఖో పోటీలకు ఎంపికైన వెంకటేశ్వర్లు

ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌కు శ్రావణీ

వేటపాలెం(చీరాల), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : వేటపాలెం బాలికోన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయినీ జరుబులు శ్రావణి ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌కు టెక్నికల్ అఫీషియల్‌గా ఎంపికైంది. డిసెంబరు 24, 25 తేదీలలో రాజస్థాన్‌లో ఈ పోటీలు నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన నిర్వాహణ కమిటీ నుంచి గురువారం సమాచారం అందడంతో పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు శ్రావణిని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.



ఎన్‌జీవో అసోసియేషన్ ఎన్నికలకు సన్నద్ధం

అద్దంకి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అద్దంకి తాలూకా యూనిట్ నూతన కార్యవర్గం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. డిసెంబర్ 15న నిర్వహించే ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్‌ను అసోసియేషన్ ప్రతినిధులు గురువారం స్థానిక కార్యాలయం వద్ద విడుదల చేశారు. అధ్యక్షుడితో పాటు మొత్తం 16 పదవులకు సంబంధించి నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎన్నికల నిర్వహణ అధికారి శేషుబాబు తెలిపారు. సభ్యుల జాబితాను డిసెంబరు 5న ప్రకటించనున్నట్లు తెలిపారు. 8వ తేది ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. 9వ తేదీ ఉపసంహరణకు అవకాశం ఉంటుందన్నారు. 15న అద్దంకిలోని ఎన్‌జీవో హోంలో ఎన్నికలు జరుగుతుందన్నారు. ఎన్నిక ప్రక్రియను చీరాల తాలూకా యూనిట్ ట్రెజరర్ కె.పి.దాసు, జిల్లా అడహాక్ కమిటీ మెంబర్ రాజేష్‌లు పర్యవేక్షిస్తారన్నారు. కార్య క్రమంలో జిల్లా అడహాక్ కమిటీ చైర్మన్ పి.నాగేశ్వరరావు, కన్వీనర్ బి.ప్రసాదరావు, అద్దంకి తాలూకా యూనిట్ ప్రతినిధులు కిరణ్‌కుమార్, రమేష్, నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నోటిఫికేషన్‌ను ప్రదర్శిస్తున్న సంఘ ప్రతినిధులు

విద్యార్థి స్థాయికి అనుగుణంగా బోధన సాగాలి

● ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి

పర్చూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి సామర్థ్యాన్ని పరిగణనలోనికి తీసుకొని విద్యాబోధన చేయాలని ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసేవిధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. గురువారం పర్చూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో శివకోటేశ్వరరావు, ఎంవీ.వెంకట్రామయ్య, హెచ్‌ఎం మోదుగుల నాగిరెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



బోధనోపకరణాలను పరిశీలిస్తున్న ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి

వరి నారుమడులు, శనగ పంటల పరిశీలన

చినగంజాం, నవంబరు 27(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కడవకుదురు ప్రాంతంలో పోసిన నారుమడులను, గొనసపూడి ప్రాంతంలో శనగ పంటను చీరాల ఏడీఏ రత్నకుమారి, బాపట్ల వరి వ్యవసాయ పరిశోధన కేంద్రం కీటక శాస్త్రవేత్త కామాక్షి, ఏవో ఆర్.చంద్రశేఖర్‌లు గురువారం పరిశీలించారు. కడవకుదురు ప్రాంతంలో పోసిన వరినారుమడుల్లో ఎక్కువగా పొగాకు లద్దె పురుగు తీవ్రస్థాయిలో ఆశించినట్లు గుర్తించినట్లు కీటక శాస్త్రవేత్త కామాక్షి తెలిపారు. వీటి నివారణకు 20 కిలోల తవుడుకు రెండు కిలోల బెల్లం పాకం కలుపుకొని ఉదయాన్నే క్లోరిపైరిపాస్ 500 ఎంఎల్‌తో కలిపి పొలంలో వేయాలన్నారు. కార్యకమంలో కడవకుదురుకు, గొనసపూడి వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పంటలతో ఆరోగ్యం

చినగంజాం : ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలు ఆరోగ్యానికి ఎంతో మేలని ప్రకృతి వ్యవసాయ జిల్లా డీపీఎం ఎస్.హెచ్.హుస్సేన్ అన్నారు. మండలంలోని ఎన్ఎంఎస్ఎఫ్ గ్రామమైన కడవకుదురు గ్రామంలో గురువారం నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పాలీక్రాప్ కిట్లు గురించి వివరించారు. గ్రామంలోని డ్వాక్రా మహిళలతో డీపీఎం సమావేశం నిర్వహించి, అనంతరం క్యాడర్ విజయశాంతి సాగు చేస్తున్న కిచెన్ గార్డెన్ గురించి డ్వాక్రా మహిళలకు వివరించారు. కార్యక్రమంలో డీపీఎం ఎన్ఎఫ్ఏ శ్రీవల్లి, మాస్టర్ ట్రైనర్ భారతి, ఇంచార్జ్ జయమ్మ, శ్రీలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



నారుమడులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

క్విజ్‌పోటీల విజేతలకు బహుమతులు



విజేతలైన విద్యార్థులతో రోటరీ క్లబ్ ప్రతినిధులు

పంగులూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో రోటరీక్లబ్ ఆఫ్ పంగులూరు వారి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో రేణంగివరం, కొండమంజులూరు, కోటపాడు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు రోటరీ అధ్యక్షుడు డాక్టర్ బత్తుల వీరనారాయణ, కార్యదర్శి రాయిని రామారావులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులలో అభ్యసన స్థాయిని పెంచేందుకు క్లబ్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించినట్లు అధ్యక్షులు డాక్టర్ వీరనారాయణ, రామారావులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వడ్లమూడి వేణుబాబు, అజిత్ ట్రస్ట్ చైర్మన్ వి.వీరనారాయణ, తాటి సుబ్బారావు, పేర్ని వీరనారాయణ, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శింగరకొండ దేవస్థానానికి రిఫ్రిజిరేటర్ అందజేత

అద్దంకి, నవంబరు27 (ఆంధ్రజ్యోతి): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారి అలంకరణకు వినియోగించే పూలు, పూలదండలు, ఇతర పూజాసామగ్రి నిల్వ ఉంచేందుకు అవసరమైన రూ.34 వేల విలువైన రిఫ్రజిరేటర్‌ను గురువారం హైదరాబాద్‌కు చెందిన మందపాటి పవన్‌కుమార్, అలేఖ్య దంపతులు దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ చుండూరి మురళీ సుధాకార రావుకు అందజేశారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యుడు బత్తుల చంద్రశేఖర్, ఏల్చూరి గోపికృష్ణ, ఆకుల కోటేశ్వరరావు, ప్రధాన అర్చకులు కోట లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రిఫ్రిజిరేటర్‌ను అందజేస్తున్న దాతలు

లారీ ప్రమాదంలో క్లీనర్ మృతి

● హర్యానా వాసిగా గుర్తింపు

పంగులూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): లారీ ప్రమాదంలో క్లీనర్ మృతిచెందిన ఘటన మండలంలోని జాగర్లమూడివారిపాలెం సమీపంలో 16వ నంబరు జాతీయ రహదారిపై జీవీ.పాలెంలోని ఓ హోటల్ ఎదురుగా బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకొంది. ఈ ప్రమాదంలో హర్యానా రాష్ట్రానికి చెందిన క్లీనర్ ఆరిఫ్ మృతిచెందాడు. హైవే మొబైల్ సిబ్బంది తెలిపిన సమాచారం మేరకు జాతీయ రహదారిపై ఒంగోలు వైపు కరెంట్‌పోల్స్ లోడుతో వెళుతోంది. లారీని డ్రైవర్ బహిర్భూమికి వెళ్లేందుకు లారీని పక్కన నిలిపాడు. అదే సమయంలో ఆ మార్గంలో వస్తున్న మరో లారీ ఆగి ఉన్న ఈ లారీని వెనక వైపు నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెనుకవైపు లారీలోని క్లీనర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. హైవే అంబులెన్స్ సిబ్బంది క్లీనర్ ఆరిఫ్‌ను చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. క్లీనర్‌చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించి ఎస్ఐ వినోద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్ కుషిద్దుకు ఎలాంటి గాయాలు కాలేదు. మృతిచెందిన లారీ క్లీనర్ హర్యానా రాష్ట్రం, ఓహాతికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.



ప్రమాదంలో దెబ్బతిన్న లారీ క్యాబిన్



ఆర్వో ప్లాటుకు భూమి పూజ

చినగంజాం, నవంబరు 27(ఆంధ్రజ్యోతి) : మండలంలోని సంతరావూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆర్వో ప్లాంటుకు గురువారం భూమిపూజ నిర్వహించారు. పీఏసీఎస్ చైర్‌పర్సన్ యార్లగడ్డ లక్ష్మి భూమిపూజ నిర్వహించారు. ఎంపీ ల్యాండ్స్ నిధులు రూ.9 లక్షలతో ఆర్వో ప్లాంట్ నిర్మాణం చేయనున్నట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పి.బసవరాణి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కె.కృపారావు, టీడీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న లక్ష్మి

విభిన్న ప్రతిభావంతులకు ఆటలపోటీలు

పంగులూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన పంగులూరు భవిత కేంద్రంలో శిక్షణ పొందు తున్న విభిన్న ప్రతిభావంతులైన బాలబాలికలకు గురువారం పలు క్రీడాపోటీలు నిర్వహించారు. డిసెంబరు 3న విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పరుగుపందెం, మ్యూజికల్ చైర్, హైజంప్ లాంగ్‌జంప్‌తో పాటు జావలిన్‌త్రో పోటీలలో స్థానిక భవితాకేంద్రంలో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగ బాలబాలికలు పాల్గొన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన దివ్యాంగ బాల, బాలికలు ఈ నెల 29న జిల్లా కేంద్రమైన బాపట్లలో జరిగే పోటీలలో పాల్గొంటారని, భవితాకేంద్ర స్పెషల్ ఎడ్యుకేటర్ భాస్కర మూర్తి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం. సోమే పల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు రావి శ్రీనివాసరావు, ఐఈ ఆర్పీలు యోహాన్, అరుణ పాల్గొన్నారు.



పరుగుపందెంలో పాల్గొన్న బాలికలు

దివ్యాంగ విద్యార్థులకు ఆటలపోటీలు

ఇంకొల్లు : డిసెంబరు 3న దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత విద్యావనరుల కేంద్రంలో గురువారం పాఠశాల స్థాయిలో దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారు లు ఎన్.సామ్రాజ్యం, ఏ.శ్రీనివాసరావు పర్యవేక్షణలో రన్నింగ్‌రేస్, మ్యూజికల్ చైర్స్, పెయింటింగ్ ఆటల పోటీలు నిర్వహించారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి పొందిన ("సౌకర్యం") తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను డిసెంబర్ 08, 2025న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: భీమవరం - వన్ టౌన్	
795057000022	దొమ్మేటి రాంబాబు
శాఖ పేరు: గుడివాడ	
061162007160	మాధవి పండి
శాఖ పేరు: గుంటూర్-కొత్తపేట	
664957015049	వాల్మీకి కిరణ్మయి
శాఖ పేరు: కరివేన	
752462000989	అంచ నాగేశ్వర రావ్
752462000999	అంచ నాగేశ్వర రావ్
శాఖ పేరు: కొవ్వూర్	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
378762002623	శ్రీనివాస్ కంటిపూడి
శాఖ పేరు: పెద్ద టేకూర్	
285762000879	మంగలి జయలక్ష్మి
శాఖ పేరు: పిఠాపురం	
067857000070	ఎస్ శ్రీనివాస్
067862016705	ఎస్ శ్రీనివాస్
శాఖ పేరు: పుల్లంపేట	
204662000552	సింగం వెంకట రమణా రెడ్డి
204662000553	సింగం వెంకట రమణా రెడ్డి
204662000554	సింగం వెంకట రమణా రెడ్డి
204662000555	సింగం వెంకట రమణా రెడ్డి

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: రాజమండ్రి	
631562015113	నల్లాకుల సూర్య ప్రకాశ్ రావ్
శాఖ పేరు: రాజవరం	
286762000859	కుర్రి వెంకట నాగేశ్వరరావు
శాఖ పేరు: తిరుపతి	
630962039372	కె కుమార్
శాఖ పేరు: ఒంటిమిట్ట	
211262001021	ఉప్పుటూరు నరసింహులు
శాఖ పేరు: బెంగళూరు - నీలాద్రి మెయిన్ రోడ్	
317562001044	నరేష్ సీలం

తేది: 28.11.2025
ప్రదేశము: అన్నమయ్య, గుంటూరు, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల, తిరుపతి, పశ్చిమ గోదావరి, వై.యస్.ఆర్, ప్రకాశం,

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

ఆర్థర్ కాటన్‌కు ఘన నివాళి

అద్దంకిటౌన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): బ్రిటీష్ వ్యక్తి అయినప్పటికీ, ఆంధ్రప్రాంతానికి అర్థర్ కాటన్ విశేష సేవ చేశారని సృజన అధ్యక్షుడు గాడేపల్లి దివాకర్‌దత్తు అన్నారు. గురువారం సాయత్రం స్థానిక చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవా సదన్‌లో ఆర్‌టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 'ప్రతిబా మూర్తులు-మధులస్మృతులు' సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటన్ కట్టించిన దవళేశ్వరం ప్రాజెక్టు ఆంధ్రరాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపిందన్నారు. ఈ సందర్భంగా సర్ అర్థర్ కాటన్, సినీ నటి నిర్మలమ్మల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్లులర్పించారు.విశ్రాంత బ్యాంకు మేనేజర్ తాళ్లూరు బాబురావును సేవారత్న బిరుదుతో సత్కరించారు. పేద మహిళలకు చీరలను పంపిణి చేశారు. కార్యక్రమంలో కోట అంజమ్మ, వీసీహెచ్ కోటయ్య, ఆర్‌టీసీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఎస్‌కె ఖాజావలి, అన్నమనేని వెంకట్రావు, మన్నం త్రిమూర్తులు, రఘురామశర్మ, దేవపాలన, చంద్రమౌళి, మస్తాన్, వీ రయ్య తదితరులు పాల్గొన్నారు.




ప్రతిభామూర్తుల చిత్రపటాలకు నివాళ్లులర్పిస్తున్న సభ్యులు

సంచార కుటుంబాలకు దుప్పట్లు, నూతన వస్త్రాలు పంపిణీ

అద్దంకిటౌన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో గురువారం గుండ్లకమ్మ ప్రాంతంలో నివాసం ఉండే సంచార జాతుల కుటుంబాలకు దుప్పట్లు, నూతన వస్త్రాలను పండ్లను పంపిణీ చేశారు. ముద్దబాటి శ్రీను, రోటరీ అధ్యక్షుడు పూర్ణచంద్రరావుల సౌజన్యంతో సంచార కుటుంబాలకు దుప్పట్లు నూతన వస్త్రాలు, పండ్లు పంపిణీ చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నంగి సుబ్బారావు, తమ్మన శ్రీనివాసరావు, లేవి ప్రసాద్, జవ్వాది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



నూతన వస్త్రాలను అందజేస్తున్న సభ్యులు



సూక్ష్మపోషకాలు

అందేనా!?

పంటల పెరుగుదలకు ప్రధాన పోషకాలతోపాటు సూక్ష్మ పోషకాలు ఎంతో ముఖ్యం. సాగు భూమిలో మట్టి పరీక్షలు చేయించుకోవడం వల్ల సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి, అవసరమైన ఎరువులను వినియోగిస్తుంటారు. అయితే ఇది కొంత ఖర్చుతో కూడుకున్న విషయం. అయితే ఈ భారం రైతులపై పడకుండా ఉండేందుకు ప్రభుత్వాలు ఈ సూక్ష్మ పోషకాలైన జింకు, జిప్సం, బోరాన్‌లను సబ్సిడీపై రైతులకు అందుబాటులో ఉంచేవి. చిన్న, సన్నకారు రైతులకు వందశాతం సబ్సిడీతో అందించేవి. అయితే 2020-21 నుంచి నాటి వైసీపీ ప్రభుత్వం వీటి సరఫరాను పూర్తిగా నిలిపివేసింది. అసలే పెట్టుబడులు ఎక్కువై వ్యయప్రయాసలకు గురవుతున్న అన్నదాతకు ఇదో అదనపు భారంగా మారింది.

- నాడు వంద శాతం సబ్సిడీపై అందజేత
- వైసీపీ హయాంలో నిలిచిపోయిన పంపిణీ
- ప్రస్తుత ప్రభుత్వంపై అన్నదాతల ఆశలు

నెల్లూరు (వ్యవసాయం), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) :ప్రతి మొక్క తన జీవిత చక్రాన్ని పూర్తి చేసుకోవడానికి 19 మూలకాలను ఆహారంగా తీసుకుంటుంది. కొన్ని పోషకాలను ఎక్కువ మోతాదులోనూ మరికొన్నింటిని తక్కువ మోతాదులోనూ ఉపయోగించుకుంటుంది. తక్కువ మోతాదులో తీసుకునే పోషకాలను సూక్ష్మ పోషకాలు అంటారు. జింక్, ఇనుము, రాగి, మాంగనీసు, బోరాన్, మాలిబ్డినం, క్లోరిన్, సోడియం, వెనిడియం, సిలికాన్ వంటివి మొక్కకు సూక్ష్మ పరిమాణంలో అవసరం అవుతాయి. మొక్క పెరుగుదలతోపాటు దిగుబడులలో వీటి పాత్ర అత్యంత కీలకం. ఇవి లోపించినపుడు దిగుబడులు తగ్గుతాయి. జిల్లాలో ముఖ్యంగా జింకు, బోరాన్ లోపాల లక్షణాలు దాదాపు అన్ని నేలల్లో కనిపిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అదేవిధంగా క్షార గుణం ఉన్న నేలలు కూడా అధికంగా ఉన్నాయి. ఈ మూడు రకాల సూక్ష్మ పోషకాలను రాష్ట్ర ప్రభుత్వాలు నూరు శాతం సబ్సిడీతో చిన్న, సన్నకారు రైతులకు ఉచితంగా అంది

సంవత్సరం	సూక్ష్మ పోషకం	సీజన్	పంపిణీ (ఎంటీఎస్)	సీజన్	పంపిణీ (ఎంటీఎస్)
2018-19	జింక్ సల్ఫేట్ 21%	ఖరీఫ్	900	రబీ	735.79
	జిప్సం		5653.70		3555.4
	బోరాక్స్ 10.5%		0.316		8.919
	జింక్ సల్ఫేట్ 21%		0.091		8.096
	జింక్ సల్ఫేట్ 33%		0.337		8.339
	మొత్తం		6554.44		4316.544
2019-20	జింక్ సల్ఫేట్ 21%	ఖరీఫ్	38.00	రబీ	-
	జిప్సం		1519		226.75
	బోరాక్స్ 10.5%		0.355		-
	జింక్ సల్ఫేట్ 21%		1.813		-
	జింక్ సల్ఫేట్ 33%		1.324		-
	మొత్తం		1560.49		226.75

రైతన్నపై అదనపు భారం

సాధారణంగా జింకు లోపం ఉన్న వరిపైరుకు ఎకరాకు 20కిలోలు, ఇతర పైర్లకు 10 కిలోలు చొప్పున జింకు సల్ఫేట్ వేస్తారు. ఈవిధంగా మూడు పైర్లకు ఒకసారి లేదా మూడేళ్లకొకసారి వేయాలి. కిలో జింకు సల్ఫేట్ దాదాపు రూ.50 నుంచి 60 వరకు మార్కెట్‌లో ధర ఉంది. ఎకరాకు 20 కిలోల చొప్పున దాదాపు రూ.600 ఖర్చవుతోంది. ఇంకా బోరాన్ లోపం నివారణకు ఎకరాకు 1 కిలో చొప్పున బోరాక్స్‌ను ఆఖరి దుక్కిలో వేస్తారు. దీని ధర కిలో దాదాపు రూ.120. అదేవిధంగా నల్లచవుడు (క్షార నేలలు) లక్షణాలున్న పొలంలో ఎకరాకి దాదాపు 200 కిలోల జిప్సం వేసి దున్నుతారు. వేరుశనగ సాగులో జిప్సం వాడకం ఎంతో ముఖ్యం. తాలుగింజలు లేకుండా కాయ ఊరడానికి, నూనెశాతం పెరగడానికి ఎకరాకి దాదాపు 200 కిలోలు జిప్సం వాడకం తప్పనిసరి. 50కిలోల జిప్సం బ్యాగు ధర దాదాపు రూ.200-220 ఉంటుంది. ఈలెక్కన ఎకరాకి దాదాపు రూ.800 అదనపు ఖర్చు. గతంలో ప్రభుత్వాలు దాదాపు రెండున్నర హెక్టార్ల వరకు ఉన్న చిన్న, సన్నకారు రైతులకు సబ్సిడీ ధరతో ఇచ్చేది. ఒక్కోసారి వంద శాతం సబ్సిడీతో అన్నదాతలకు ఇవ్వడంతో వారికి కొంత ఉపశమనంగా ఉండేది. అయితే వైసీపీ హయాంలో వీటిని పూర్తిగా నిలిపేయడంతో రైతులపై అదనపు భారం పడింది. ప్రస్తుత ప్రభుత్వమైనా సూక్ష్మపోషకాలు తిరిగి సబ్సిడీపై అందిస్తారని రైతులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

స్థాయి. అయితే 2019-20లో మాత్రం ఎస్సీ, ఎస్టీలకు 90 శాతం మిగిలిన వారికి 70శాతం సబ్సిడీతో నాటి వైసీపీ సర్కారు అందించింది. అదికూడా నామమాత్రంగానే. ఈ ఏడాది 2020-21 నుంచి వాటి పంపిణీ ఊసే లేకుండా పోయింది. రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ తిరిగి వినతి పత్రాలు ఇవ్వడం మినహా అప్పటి పాలకుల నుంచి ఎలాంటి స్పందన లేకుండా పోయింది.

గతంలో పంపిణీ ఇలా..

గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో నామమాత్రంగానే సూక్ష్మపోషకాలను పంపిణీ చేసింది. 2018-19 ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 6554.44 మెట్రిక్ టన్నులు, రబీ సీజన్‌లో 4316.544 మెట్రిక్ టన్నులు పంపిణీ చేసింది. వందశాతం సబ్సిడీతో రైతులకు అందించారు. అదేవిధంగా 2019-20 ఖరీఫ్ సీజన్‌లో కేవలం 1560.49 మెట్రిక్ టన్నులు, రబీలో జిప్సం 226.75 మెట్రిక్ టన్నులు మాత్రమే పంపిణీ చేసింది. ఎస్సీ, ఎస్టీలకు 90 శాతం, మిగిలిన వారికి 70 శాతం సబ్సిడీకి అందించారు.

జింకు, జిప్సం లోపాలున్న భూములే ఎక్కువ



జిల్లాలో దాదాపు 76.5 శాతం భూముల్లో జింకు లోపం కనిపిస్తోంది. అదేవిధంగా 52శాతం భూముల్లో బోరాన్ తక్కువగా ఉంది. 68.5శాతం భూముల్లో భాస్వరం అధికంగా ఉంది. 53 శాతం భూమిలో సేంద్రీయ కర్బనం తక్కువగా ఉన్నాయి. పచ్చిరొట్ట, జీవన ఎరువులు వాడకం వల్ల ఇవి తగ్గుతాయి. రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల జిల్లాలో 69 శాతం భూముల్లో నల్లచవుడు (క్షార) కనిపిస్తోంది. జిప్సం వాడకం ఎంతో అవసరం. రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకొని, అవసరమైన ఎరువులను వాడుకోవాలి. లేదంటే దిగుబడులపై ప్రభావం పడుతుంది. పెట్టుబడులు కూడా పెరిగే అవకాశం ఉంది.

- కన్నయ్య, ఏడీ, భూసార పరీక్ష కేంద్రం



స్వాధీనం చేసుకున్న నకిలీ నోట్లను పరిశీలిస్తున్న నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు

నకిలీ కరెన్సీ రాకెట్ గుట్టురట్టు


- రూ.37.5 లక్షల నోట్లు స్వాధీనం
- మరో 22 కిలోల గంజాయి పట్టివేత
- వివరాలు వెల్లడించిన నెల్లూరు రూరల్ పోలీసులు

-8లో..

పోలీసులకే మస్కా!

- రక్షక భటులనే ట్రాప్ చేస్తున్న గ్యాంగ్‌లు
- సామాన్యులకు ఆశచూపి రూ.కోట్లు దోపిడీ
- నెల్లూరు, కావలిలో పెండింగ్‌లో కేసులు
- నాన్ బెయిలబుల్ కేసుల్లోనూ జరగని అరెస్టులు
- నెల్లూరు రూరల్ కేసులో రూ.6 లక్షల రికవరీ
- మిగిలిన డబ్బు ఇస్తామంటూ దొరకని వైనం

వివరాలు 8 లో..



ఆశ నిరాశే!

- జిల్లా లేదు.. రెవెన్యూ డివిజనూ లేదు!
- ఉదయగిరిలోని అన్ని మండలాలూ కావలిలోకి!
- మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుపై మెట్టవాసుల్లో ఆగ్రహం

ఉదయగిరి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాలను కావలి రెవెన్యూ డివిజన్‌లో కలపాలని ఇటీవల మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించడం దారుణమని ఈ ప్రాంత ప్రజలు మండిపడుతున్నారు. ప్రస్తుతం ఉదయగిరి, సీతారామపురం మండలాలు ఆత్మకూరు డివిజన్‌లోనూ, వరికుంటపాడు, కొండాపురం మండలాలు కందుకూరులోనూ, వింజమూరు, కలిగిరి, జలదంకి, దుత్తలూరు మండలాలు కావలి డివిజన్‌లో ఉన్నాయి. ప్రస్తుతం ఈ మండలాలను కావలి డివిజన్‌లో కలిపితే ఆయా మండలాలకు దూరం పెరుగుతోంది. దీంతో ఇటు ప్రజలు, అటు రైతులకు వ్యయప్రయాశలు పడడంతో పాటు సమస్యలకు పరిష్కారం దొరక్క నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోదని పలువురు వాపోతున్నారు.

జిల్లాలో అతిపెద్ద నియోజకవర్గం ఉదయగిరి. దాదాపు 8 మండలాలతో కూడి, అన్నిరంగాల్లో వెనుకబడిన ఉదయగిరిని జిల్లా చేయాలన్న డిమాండ్‌తో ఈ ప్రాంతవాసులు ఉద్యమిస్తూనే ఉన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపైనా ఆశలు పెట్టుకున్నారు. కానీ అనూహ్యంగా పెద్ద నియోజకవర్గాలను రెవెన్యూ డివిజన్ చేయాలని ఇటీవల మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదించి అందుకు ఉదాహరణగా ఉదయగిరి పేరును ఉచ్చరించింది. దీంతో ప్రాంత వాసుల్లో ఆశలు రేకెత్తాయి. అయితే ఈ నెల 25న జరిగిన మంత్రివర్గ ఉపసంఘం భేటీలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు ప్రకటించి ఉదయగిరి పేరును ప్రస్తావించకపోవడంతో మెట్టప్రాంత ప్రజల్లో నిరాశ నిస్పృహలు నెలకొన్నాయి.

ఇప్పుడే తేల్చాలంటున్న జనం

దశాబ్దాలు అభివృద్ధికి నోచుకోని ఉదయగిరి అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే జిల్లా చేయడం ఒక్కటే మార్గమని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో గత ఆరున్నరేళ్లగా ఉద్యమం చేస్తున్నారు. కనీసం రెవెన్యూ డివిజన్ అయినా అయితే కొంతమేర అభివృద్ధి చెందడంతోపాటు ప్రజలు, రైతుల సమస్యలు తీరుతాయని జిల్లా సాధన సమితి నమ్మకం. ప్రస్తుత మంత్రివర్గ ఉపసంఘం కసరత్తులోనే ఉదయగిరి రెవెన్యూ డివిజన్ విషయం తేల్చాలంటున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలు మండలాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం భూములు సేకరిస్తోంది. ఉదయగిరి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటైతే భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తయ్యే అవకాశముంది. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలూ పరిష్కారమవుతాయి. ఇప్పటికైనా ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ చేసేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని, లేదంటే పోరాటాలు తప్పవని పలువురు పేర్కొంటున్నారు.

ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి

అభిప్రాయలు తెలిపేందుకు డిసెంబరు వరకు సమయం ఉన్నందున ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు చొరవ చూపితే ఉదయగిరి రెవెన్యూ డివిజన్ అవడం పెద్ద సమస్య కాదు. ఉదయగిరిని జిల్లా చేయాలని ఆరున్నరేళ్లగా ఉద్యమం చేస్తున్నాం. ముఖ్యమంత్రులు, మంత్రులు, ఉన్నతాధికారులకు వినతులు సమర్పించాం. అయినా ఫలితం లేదు. కనీసం రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.

- కె.వేణుగోపాల్, జిల్లా సాధన సమితి అధ్యక్షుడు

ఉద్యమాలు కొనసాగిస్తాం

కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటులో మంత్రివర్గ ఉపసంఘం ఉదయగిరి ప్రాంత ప్రజలను నిరాశపర్చింది. ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ చేసేందుకు అన్ని అర్హతలు, వసతులున్నా పట్టించుకోకపోవడం దారుణం. ఉదయగిరిని జిల్లా చేయాలని ఏళ్ల తరబడి ఉద్యమం చేశాం. అయితే కనీసం ప్రభుత్వం రెవెన్యూ డివిజన్‌నైనా చేస్తుందన్న ఆశతో ఉన్నాం. దానిని ప్రభుత్వం నిరాశపర్చింది. ఉదయగిరి అభివృద్ధి కోసం ఉద్యమాలు కొనసాగిస్తాం.

- షేక్ దస్తగిరి అహ్మద్, జిల్లా సాధన సమితి నాయకులు

విభజనకు గజిట్ నోటిఫికేషన్ విడుదల

- 30 రోజులపాటు అభ్యంతరాల స్వీకరణ

నెల్లూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల విభజనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు జిల్లాలో చేపడుతున్న మార్పులను గజిట్‌లో ప్రచురించాలని కలెక్టర్‌ను ఆదేశించింది. నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గంలో ఉన్న కందుకూరు, వలేటివారిపాలెం, ఉలవపాడు, గుడ్లూరు, లింగసముద్రం మండలాలను ప్రకాశం జిల్లాలో కలిపేందుకు ప్రతిపాదించారు.



అలానే కందుకూరు డివిజన్‌లో ఉన్న ఉదయగిరి నియోజకవర్గంలోని కొండాపురం, వరికుంటపాడు మండలాలను కావలి డివిజన్‌లో కలిపనున్నారు. ఇక నెల్లూరు డివిజన్‌లో ఉన్న కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను తిరుపతి జిల్లాలో విలీనం చేస్తూ గూడూరు డివిజన్‌లో కలిపేలా ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలపై ప్రజలకు అభ్యంతరాలు ఉంటే 30 రోజుల్లోపు కలెక్టర్‌కు సమర్పించేలా అవకాశం కల్పించారు. ఈ అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది నిర్ణయం వెలువడుతుంది.

జనవరిలో పలు ప్రధాన రైళ్ల రద్దు

విశాఖపట్నం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే పరిధిలో గోదావరి-రాజమండ్రి, రాజమండ్రి-కడియం సెక్షన్లలో ఆధునికీకరణ నిర్మాణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో జనవరిలో పలు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నామని వాల్తేరు సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. జనవరి 27న తిరుపతి-పూరి ఎక్స్‌ప్రెస్ (17480), 28న పూరి-తిరుపతి (17479), తిరుపతి-విశాఖ డబుల్ డెక్కర్ (22708); 28, 29 తేదీల్లో విశాఖ-లింగంపల్లి జన్మభూమి ఎక్స్‌ప్రెస్ (12805), మచిలీపట్నం-విశాఖ ఎక్స్‌ప్రెస్ (17219); 29న విశాఖ-తిరుపతి డబుల్ డెక్కర్ (22707), 29, 30 తేదీల్లో లింగంపల్లి-విశాఖ జన్మభూమి ఎక్స్‌ప్రెస్ (12806), విశాఖ-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ (17220), 28, 30 తేదీల్లో గుంటూరు-విశాఖ సింహాద్రి ఎక్స్‌ప్రెస్ (17239), 29, 31 తేదీల్లో విజయవాడ-విశాఖపట్నం రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ (12718), విశాఖపట్నం-విజయవాడ రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ (12717), విశాఖ-గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ (17240), రాజమండ్రి-విశాఖ మెము పాసింజర్ (67285), విశాఖ-రాజమండ్రి మెము పాసింజర్ (67286), జనవరి 31న గుంటూరు-విశాఖ డబుల్ డెక్కర్ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ (22876), విశాఖ-గుంటూరు డబుల్ డెక్కర్ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ (22575) రద్దు కానున్నట్టు పేర్కొన్నారు.



బంగాళాఖాతంలో అల్పపీడనం

- రేపటి నుంచి మూడు రోజులు వర్షాలు

నెల్లూరు(హరనాథపురం), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : బంగాళాఖాతంలో మరో అల్పపీడనం కారణంగా జిల్లాలో ఈనెల 29, 30, డిసెంబరు 1 తేదీలలో వర్షాలు పడే అవకాశం ఉందని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. వర్షాలకు ముందస్తు జాగ్రత్తలపై కందుకూరు సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్‌లు తదితరులతో గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సహాయ కేంద్రాలలో మరమ్మత్తులు చేయించాలన్నారు. అత్యవసరమైతే తప్ప ఎవరికీ సెలవులు మంజూరు చేయరని స్పష్టం చేశారు.

త్వరలో డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక

8

- ఏఐసీసీ పరిశీలకుడు, తమిళనాడు ఎమ్మెల్యే హసన్ మౌలానా

బడిపిల్లలకు రవాణా భత్యం

ప్రభుత్వ స్కూళ్లలో హాజరు పెంచడమే లక్ష్యం

1380 మంది విద్యార్థులకు రూ.41.40లక్షలు విడుదల


- వివరాలు 8లో..

సంగం బ్యారేజీకి తగ్గిన నీటి ప్రవాహం

సంగం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): సంగం బ్యారేజీకి సోమశిల జలాశయం నుంచి వస్తున్న నీటి ప్రవాహం గురువారం 28 వేల క్యూసెక్కుల నుంచి 11 వేల క్యూసెక్కులకు తగ్గింది. వస్తున్న ప్రవాహం తగ్గినా నీటిమట్టం 11 అడుగులకు తగ్గకుండా స్థిరీకరించి కనిగిరి రిజర్వాయర్‌కు 970 క్యూసెక్కులు, బెజవాడ పాపిరెడ్డి కాలువకు 800, కనుపూరు కాలువకు 410, నెల్లూరు చెరువు కాలువకు 130, దువ్వూరు కాలువకు 30, నెల్లూరు తాగునీటి పథకానికి 40 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మిగిలిన నీటిని 9 గేట్లు ఎత్తి బ్యారేజ్ దిగువకు విడుదల చేస్తున్నారు.

సోమశిలలో 72.744 టీఎంసీల నిల్వ

అనంతసాగరం (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి గురువారం 7,287 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగింది. ప్రాజెక్టులో 72.744 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దిగువ ఉత్తర కాలువకు 400, డెల్టాకు 10,150, కండలేరుకు 2,000 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.



నెల్లూరు మేయర్ అభ్యర్థిగా సుజాత?

అధికార టీడీపీలో దాదాపుగా ఖరారు

నెల్లూరు(సిటీ), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : అధికార టీడీపీ నుంచి నెల్లూరు మేయర్ అభ్యర్థిగా దేవరకొండ సుజాత పేరును దాదాపుగా ఖరారు చేసినట్లు సమాచారం. ఈ మేరకు గురువారం ఆ పార్టీ ముఖ్యనేతలంతా టెలీకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుకున్నారని, ఆమెనే మేయర్ అభ్యర్థిగా నిలపాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరుడు గిరిధర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌తో పాటు ఎంపీ వీపీఆర్ నుంచి స్పష్టమైన నిర్ణయం తీసుకుని సుజాత పేరును ఖరారు చేసినట్లు తెలిసింది. ప్రస్తుత మేయర్ పోట్లూరి స్రవంతిపై అవిశ్వాసం ప్రకటించిన కార్పొరేటర్లు, దీనికి సంబంధించి త్వరలో జరిగే ప్రత్యేక సమావేశంలో ఆమెను పదవి నుంచి దించాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఆపై నూతన మేయర్‌గా సుజాత పేరును ప్రకటించే అవకాశాలున్నాయి. నగర మేయర్ సీటు ఎస్టీ జనరల్ కేటగిరి కింద ఉండటంతో మహిళకు ప్రాధాన్యతనివ్వాలని నిర్ణయించిన టీడీపీ ఆ మేరకు 53వ డివిజన్ కార్పొరేటర్‌గా ఉన్న సుజాతను తదుపరి మేయర్‌గా ఎన్నిక చేయనున్నది. అత్యధిక సీట్లు, ఓట్లు టీడీపీకే ఉండటంతో ఈ ఎన్నిక లాంఛనమైంది.



చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	120
స్కిన్ చికెన్	218
స్కిన్‌లెస్	242

కోడిగుడ్ల ధర (100): 660

ఆర్‌ఆర్ పాలెం గ్రామంలో సమస్యలు పరిష్కరించండి

లింగసముద్రం, నవంబరు 27(ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆర్‌ఆర్ పాలెం గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలోని కొన్ని విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లు వెలగడం లేదు. దీంతో రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నామని, రాత్రివేళ బయటకు వస్తే పాములు, విష పురుగులు కాటేస్తాయని గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. అలాగే గ్రామంలోని కొన్ని వీధులలో అంతర్గత రోడ్లు గుంతలుపడి అధ్వాన్నంగా ఉన్నాయి. కొన్ని చేతిపంపులు మరమ్మతులకు గురి కాగా, వాటిలో కొన్ని చేతిపంపుల సామాన్లు గుర్తుతెలియని వ్యక్తులు తీసుకెళ్లారని గ్రామస్థులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని గ్రామ టీడీపీ నాయకుడు కిలారి వెంకటేశ్వర్లు కోరారు.



నిరుపయోగంగా నీటి ట్యాంకు


శింగరపాలెం వద్ద నిరుపయోగంగా ఉన్న నీటి ట్యాంకు

లింగసముద్రం, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని శింగరపాలెం ఆదిఆంధ్ర కాలనీవాసుల దాహార్తి తీర్చేందుకు 2023లో జలజీవన్ మిషన్ పథకం కింద నిర్మించిన మంచినీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. దీంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్యాంకు నిర్మాణ పనులు పూర్తిచేసి గ్రామ పంచాయతీకి అప్పగించారు. అయితే ఈ ట్యాంకులోకి నీటిని నింపేందుకు, ఆ నీటిని కుళాయిలకు అందించేందుకు గ్రామ పంచాయతీ వారు ఒక మనిషిని నియమించలేదు. దీంతో ఈ ట్యాంకు నుండి మంచినీరు రావడం లేదని కాలనీవాసులు చెప్పారు. దీంతో లక్షలాది రూపాయలతో నిర్మించిన మంచినీటి ట్యాంకు ఎవరికీ ఉపయోగపడకుండా నిరుపయోగంగా గ్రామానికి అలంకారంగా ఉంది. ఈ విషయమై మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సీహెచ్ రాజశేఖర్ మాట్లాడుతూ, నీరు వదిలే వ్యక్తి గతంలో పని చేశాడని అతనికి సుమారు 20 నెలలకు జీతం ఇవ్వాల్సి ఉందని, ఎంపీడీఓతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించి, ఈ ట్యాంకు నుంచి మంచినీటిని సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉలవపాడు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఉలవపాడు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు సంబంధించిన 11కేవీ ఫీడర్ మరమ్మతు పనులు శుక్రవారం చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉలవపాడు, కొల్లూరుపాడు గ్రామాల పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిలిపివేస్తారని, వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.


వృత్తివిద్యలో రాణిస్తే బంగారు భవిష్యత్తు

కందుకూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): వృత్తి విద్యలో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ షేక్ రియాజుద్దీన్ పేర్కొన్నారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల 9,10 తరగతుల విద్యార్థుల వృత్తివిద్యా శిక్షణలో భాగంగా గురువారం పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. ఈసందర్భంగా సాంకేతిక విద్య పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించటంతో పాటు ఉపాధి అవకాశాలు, ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఉన్న మార్గాలపై వారికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం యస్ మాధవరెడ్డి, స్టాఫ్ సెక్రటరీ చిత్తారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రాంబాబు, సుధాకర్, ప్రతాప్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కావలి మండల సర్వసభ్య సమావేశం

కావలి రూరల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కావలి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాధారణ సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీదేవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు ఎంపీపీ ఆలూరు కొండమ్మ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో శాఖలవారీగా పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొనాలని సూచించారు.

అధ్వానంగా తాళ్లపాలెం రోడ్డు



కావలి రూరల్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): కావలి మండలం ఆముదాలదిన్నె వద్ద తాళ్లపాలెం మార్గం దెబ్బతినటంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొంథా తుఫానుకు మురుగు నీరు నిల్వ ఉండడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతినింది. నిత్యం ఆ మార్గంలో వెళ్లే వందలాది మంది వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

29న మెగా జాబ్‌మేళా


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, శ్రీ గాయత్రీ విద్యాసంస్థల కరస్పాండెంట్ రామకృష్ణారావు తదితరులు

కందుకూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): వెనుకబడ్డ కందుకూరు ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించటమే లక్ష్యంగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ గాయత్రీ విద్యాపరిషత్ డిగ్రీ కళాశాలలో ఈనెల 29న మెగా జాబ్‌మేళాకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. 18నుంచి 45 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్‌మేళాకు హాజరుకావచ్చునని తెలిపారు. 15కి పైగా ప్రముఖ కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని, వీరు 910 మందికి ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నందున యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి, అర్హత కలిగిన యువతీయువకులు ఏపీ ప్రభుత్వ నైపుణ్యం పోర్టల్‌లో రిజిష్టర్ చేసుకుని అలాట్‌మెంట్ లెటరుతో 29న ఉదయం 9 గంటల నుంచి నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చునని తెలిపారు. ఇకముందు ప్రతి రెండుమూడు నెలలకు ఒకసారి కందుకూరు నియోజకవర్గంలో ఇలాంటి జాబ్‌మేళాలు నిర్వహించేందుకు కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు.

కుష్ఠు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలి


మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారిణి సుజాత

కావలి (టౌన్) నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కుష్ఠు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ సుజాత పేర్కొన్నారు. డాక్టర్ సుజాత, డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో ఖాదర్ వలిలు గురువారం పట్టణంలోని రాజీవ్ నగర్, పుల్లారెడ్డినగర్‌లను సందర్శించారు. ఈనెల 17 నుంచి జరుగుతున్న కుష్ఠు వ్యాధి సర్వేని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. అనంతరం ఏరియా వైద్యశాలలోని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో డివిజన్ స్థాయి ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలకు ఆర్సీహెచ్ 2.0 శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కావలి డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో బ్రిజిత, అర్బన్ మెడికల్ ఆఫీసర్లు, డీపీఎంవో నరసారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కోదండరామస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ


శింగరపాలెంలో కోదండరామస్వామి ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ఠలో పాల్గొన్న కందుకూరు వైసీపీ ఇన్‌చార్జ్ బుర్రా మధుసూదన్ తదితరులు

లింగసముద్రం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని శింగరపాలెం గ్రామంలో కోదండరామస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ గురువారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కందుకూరు వైసీపీ ఇన్‌చార్జ్ బుర్రా మధుసూదన్‌యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, మండల వైసీపీ అధ్యక్షుడు నోటి వెంకటేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు గణేశం గంగిరెడ్డి, డబ్బుగొట్టు కాలేష్, నాగభూషన్, మహేంద్ర పాల్గొన్నారు.

జలదంకి తహసీల్దారుగా సీతామహాలక్ష్మి



జలదంకి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): జలదంకి తహసీల్దారుగా ఎస్. సీతామహాలక్ష్మి గురువారం తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కందుకూరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఏఓగా పని చేస్తున్న ఆమె నాలుగు రోజుల క్రితం జలదంకి తహసీల్దారుగా నియమితులయ్యారు. ఇక్కడ తహసీల్దారుగా పని చేసిన ఎం. ప్రమీలకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వనందున ఆమె నాలుగు రోజుల క్రితమే సెలవుపై వెళ్లారు. కాగా తహసీల్దారుకు కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు అభినందనలు తెలిపారు. మండల పరిధిలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తహసీల్దారు తెలిపారు.

ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక క్యాంప్

నెల్లూరు(విద్య), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని జీవీఆర్‌ఆర్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో గొలగమూడి మోడల్ స్కూల్‌లో గురువా రం నుంచి ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక క్యాంప్ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఏబీ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తి, జాతీ య భావాలు, సేవాగుణం కలిగి ఉండేలా తీర్చిదిద్దాలన్నారు. మహనీ యుల సేవలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడిచేలా గురువులు బోధిం చాలని కోరారు. దీనిలో భాగంగానే ఎన్ ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వారం రోజులు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ జేడీ మహ్మద్ ఆయూబ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు తోపాటు సామా జిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటేనే ఉత్తమ పౌరులుగా ఎదుగు తారన్నారు. అనంతరం పాఠశాల ఆవరణ, పరిసరా లను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రఘునా రా యణ, అనికేపల్లి సర్పంచ్ కే శీనయ్య, గ్రామ కార్యదర్శి ఈ అనూష, దోర్నాదుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు ఈజీ హోమ్ ఫైనాన్స్ రుణమేళా


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్

కావలి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కావలి మున్సిపాల్టీ పరిధిలో ఉన్న టిడ్కో గృహాల లబ్దిదారులకు గురువారం కావలి మున్సిపల్ కార్యాలయంలో ఈజీ హోమ్‌ఫైనాన్స్ ఆధ్వర్యంలో రుణమేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జీ. శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ వయసు పైబడడం, లో సిబిల్ వంటి కారణాల వల్ల బ్యాంకర్లు టిడ్కో లబ్దిదారులకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. వారి సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఈజీ హోమ్ ఫైనాన్స్ ద్వారా రుణ మంజూరుకు అవకాశం కల్పించిందన్నారు. సమావేశానికి హాజరుకాని లబ్దిదాలరులకు శనివారం రుణమేళా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డీసీవో రామసుబ్బారావు, ఈజీ హోమ్ ఫైనాన్స్ సిబ్బంది, మెప్మా సీఎంఎం భారతి, సీఈవోలు కొడయ్య, విజయప్రతాప్, అరుణకుమారి, ప్రసన్న, సునీత, ఆర్పీలు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల పాత్ర కీలకం


సైకిళ్లు పంపిణీ చేస్తున్న రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ రవిచంద్ర

అల్లూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఎదుగుదలలో ఇటు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కీలకమని జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యుడు బీద రవిచంద్ర అన్నారు. తల్లి బీద జయమ్మ పేరిట ఏర్పాటు చేసి జేఆర్‌ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని తమ స్వగ్రామమైన ఇస్కపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం 420 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావుతో కలసి ఆయన పాల్గొన్నారు. విద్యార్థులను పాఠశాలకు పంపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. దాతలు, ప్రభుత్వ సహకారంతో పాఠశాలలో వంటశాల, భోజనశాల, తరగతి భవనాలను నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో మిత్రుడు హరిశ్రీనివాస్ భాగస్వామ్యం ఉంటుందన్నారు. సోదరులిద్దరం ఒకే పార్టీలో ఉండాలనే ఉద్దేశంతో తిరిగి టీడీపీలోకి వచ్చానని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు తెలిపారు. అనంతరం బీద సోదరులను గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు బీద గిరిధర్, ప్రముఖ వైద్యుడు లోకనాథం, దాతలు కూర్మాల పద్మశ్రీ, దివ్వెల హరిదాస్, లక్ష్మీవనజ, ఎంపీపీ దర్శిగుంట శశిరేఖ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం చేసుకోవద్దు


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మనోహర్‌బాబు

కావలి,నవంబరు27(ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం చేసుకోవద్దని ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ శ్రీరాం మనోహర్‌బాబు సూచించారు. జూనియర్ రెడ్‌క్రాస్ సలహాదారు బెజవాడ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ముసునూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వాడడంవల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు జగన్నాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోహర్‌బాబు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం సరదాగా ప్రారంభమై జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ వినియోగించేవారు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కోల్పోతారన్నారు. శరీరంలోని పలు అవయవాలు దెబ్బతింటాయన్నారు. కావలి రూరల్ ఎస్‌ఐ బాలక్రిష్ణ మాట్లాడుతూ సరదాగా సిగరెట్‌తో ప్రారంభమై చివరకు మాదకద్రవ్యాలకు బానిస అయితే జీవితం అర్థంతరంగా ముగిసిపోతుందన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలకు అలవాటు పడేందుకు ప్రయత్నిస్తే వెంటనే ఉపాధ్యాయులకు గానీ, పోలీసులకు గానీ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బెజవాడ అభిసాగర్, జేఆర్‌సీ కో ఆర్డినేటర్ రమణయ్య, ఉపాధ్యాయులు ప్రసాద్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేత పమిడి నుంచి నా కుటుంబానికి రక్షణ కల్పించాలి



తల్లి, బిడ్డతో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న బాధితురాలు గీతాంజలి

కావలి, నవంబరు27(ఆంధ్రజ్యోతి): టీడీపీ రాష్ట్రకార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి తనకు తన భర్త మధ్య గొడవలు పెట్టి మానసికంగా శారీరకంగా వేధిస్తున్నాడని ఆయననుంచి తనకు తన కుటుంబానికి రక్షణకల్పించాలని గీతాంజలి అనే వివాహిత ఆవేదన వ్యక్తం చేసారు. కావలి జర్నలిస్ట్‌క్లబ్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో తల్లి కామాక్షి, బిడ్డతో కలిసి ఆమె మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ కావలికి చెందిన తనకు 2016వ సంవత్సరంలో దగదర్తి మండలం మనుబోలుపాడుకు చెందిన చేజర్ల మహేష్‌రెడ్డితో వివాహం జరిగిందన్నారు. తర్వాత కొద్ది రోజులకే భర్త తనను వేధిస్తుండడంతో సమస్య పరిష్కరిస్తానని పమిడి రవికుమార్ చౌదరి చెప్పాడన్నారు. అయితే సర్దుబాటు చేయకపోగా ఆయన గొడవలను మరింత పెద్దవి చేస్తున్నాడన్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో వచ్చి తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని ఆమె వాపోయారు. మనుబోలుపాడు గ్రామంలో పమిడి గెస్ట్‌హౌస్‌కు పిలిపించి, తన భర్తతో పాటు మరికొందరు వ్యక్తులచేత తనపై దాడి చేయించారన్నారు. అప్పట్లో తన భర్తతో పాటు, పమిడి రవికుమార్‌చౌదరి మరి కొంతమందిపై కావలి రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. ఈ కేసు విచారణ నిమిత్తం ఇటీవల కావలి కోర్టుకు వాయిదాకు వెళ్లగా, కోర్టునుంచి బయటకు వస్తుండగా తన భర్త మహేశ్వరరెడ్డి, మరికొందరు వ్యక్తులు రవికుమార్‌చౌదరి ప్రోద్బలంతో తనపై, తల్లి కామాక్షిపై దాడి చేయించారన్నారు. పమిడి రవికుమార్ చౌదరి మనుషులు తన ఇంటి చుట్టూ తిరుగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రవికుమార్ చౌదరి నుంచి తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని ఆమె పోలీసులకు విన్నవించారు.

మానసిక ఒత్తిడిని జయిస్తే విజయం

● ఆత్మహత్యలకు దూరం కావాలి ● వైద్య విద్యార్థులకు నిపుణుల సూచన

నెల్లూరు (వైద్యం), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మానసిక ఒత్తిడిని జయిస్తే వైద్య విద్యార్థులు విజయం సాధించవచ్చని నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి సూచించారు. గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని సమావేశం మందిరంలో మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులకు ఎమోషనల్ అసెస్‌మెంట్ ఆఫ్ స్టూడెంట్స్ బై ఎడ్యుకేషన్ అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. వైద్య వృత్తి సేవా భావంతో కూడుకున్నదని వక్తలు చెప్పారు. వైద్యులుగా మారటానికి విద్యార్థులు ఎక్కువగా శ్రమించాల్సి ఉంటుందన్నారు. ఈ క్రమంలో ఒక్కోసారి ఆర్థి క, మానసిక, సామాజిక ఒత్తిడిని ఎదుర్కోవ ల సి వస్తుందన్నారు. క్షణికావేశంతో ఆత్మహత్య లకు పాల్పడరాదన్నారు. చెడు అలవాట్లు, వ్యస నాల జోలికి పోవద్దని సూచించారు. బెంగళూరు నుంచి వచ్చిన వైద్య నిపుణుడు నెల్సన్ మనోబ లానికి అవసరమైన చిట్కాలు వెల్లడించారు. సైక్రియాటిక్ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ లక్ష్మీప్ర సన్న మానసిక స్థిరత్వం, సమస్యలను అధిగ మించడం వంటి వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మస్తాన్‌బాషా, డాక్టర్ బెన్‌హర్, డాక్టర్ శరత్ పాల్గొన్నారు.


వైద్య విద్యార్థులతో వైద్య నిపుణులు

కపాడిపాలెంలో కార్డన్ సెర్చ్

● 22 వాహనాలు స్వాధీనం

నెల్లూరు(క్రైం), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని సంతపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న కపాడిపాలెంలో గురువారం తెల్లవారు జామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నగర ఇన్‌చార్జి డీఎస్పీ ఎం గిరిధర్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు బృందాలుగా ఏర్పడి కపాడిపాలెంను నాలుగు వైపుల నుంచి ముట్టడించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇంటి యజమాని, కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. పత్రాలు లేని 19 మోటారు బైక్‌లు, ఒక ఆటో, రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ మాట్లాడుతూ నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల కట్టడే లక్ష్యంగా కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల వినియోగంపై ప్రజలు డయల్ 112కుగానీ, స్థానిక పోలీసులకుగానీ సమాచారం అందించాలని కోరారు. కార్డన్‌సర్చ్‌లో సంతపేట, చిన్నబజారు, నవాబుపేట, దర్గామిట్ట, బాలాజీనగర్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు వైవీ సోమయ్య, చిట్టెం కోటేశ్వరరావు, జీ వేణుగోపాల్‌రెడ్డి, బీ కల్యాణ రాజు, కే సాంబశివ రావు, సిబ్బంది పాల్గొన్నారు.


కార్డన్ సెర్చ్‌లో ఓ ఇంటిని తనిఖీ చేస్తున్న ఇన్‌చార్జి డీఎస్పీ గిరిధర్

కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా చేవూరు నారాయణ

బుచ్చిరెడ్డిపాళెం, నవం బరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా కిసాన్ మోర్చా అ ధ్యక్షుడు, పెనుబల్లి ఎంపీ టీసీ చేవూరి వినయ్ నారాయణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక య్యారు. ఈ మేరకు రా ష్ట్ర కిసాన్ మోర్చా అధ్య క్షుడు చిగురుపాటి కుమారస్వామి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. నాయకులు, అభిమానులు వినయ్ నారాయణను శాలువాతో సత్కరించారు.

పనిచేసిన వారికే పదవులు

తమిళనాడు కాంగ్రెస్ ఎంపీ సుధా రామకృష్ణన్



మాట్లాడుతున్న మైలాదత్తూరు ఎంపీ సుధారామకృష్ణన్

మనుబోలు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీకోసం పని చేసేవారికి తప్పనిసరిగా భవిష్యత్తులో పదవులు ఉంటాయని తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు తమిళనాడు కాంగ్రెస్ ఎంపీ సుధా రామకృష్ణన్ అన్నారు. స్థానిక పద్మావతి కల్యాణ మండపంలో గురువారం సర్వేపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బళ్ళ హరి ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సమావేశంకు వచ్చిన ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అన్నారు. రాష్ట్రంలో భవిష్యత్తు కాంగ్రెస్‌దేనన్నారు. దేశవ్యాప్తంగా రాహుల్‌గాంధీ చేపట్టిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాన్ని కార్యకర్తలు ముందుకు తీసుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చింతామోహన్, తిరుపతి జిల్లా ఇన్‌చార్జి డీసీసీ బాల గురవబాబు, ఏపీ సీసీ అజర్ షఫ్, మదన్‌మోహన్, పాల్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను వేధించడం తగదు

కోవూరు, నవంబరు 27, (ఆంధ్రజ్యోతి): కోవూ రు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తల్ని సీడీ పీఓ శారద వేధిస్తున్నా రని ఆంధ్రప్రదేశ్ మహి ళా సంఘం జిల్లా కార్య దర్శి రెహనాబేగం అన్నా రు. స్థానిక సీతాపోలయ్య భవనంలో గురువారం జరి గిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సీడీ పీఓ వ్యవహార శైలిపై అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్ర అసహనంతో ఉన్నార న్నారు. ఆమె సిబ్బందితో అసభ్యంగా మాట్లాడుతున్నారని చెప్పారు. అంగన్ వాడీ కార్యకర్తల్ని మానసికంగా హింసిస్తున్నారని చెప్పారు. సీడీపీఓ వ్యవ హారంపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు సుజాత, శేషమ్మ, సీఐటీయూ నాయకులు అఫ్రోజ్, బుజ్జయ్య, శేషయ్య మాట్లాడారు.

పూర్వ ఉపాధ్యాయిని ఆర్థిక సాయం

కోవూరు, నవంబరు 27, (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో గతంలో సంగీత ఉపాధ్యాయినిగా పనిచేసిన కమ తం అనూరాధ గురువారం విద్యార్థినులకు ఆర్థిక సహాయం అందించారు. 11 మంది పేద విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ 10,000 ఆర్థిక సహాయం అందించారు.

ప్రజల సూచనలతోనే పార్కులకు పేర్లు

● రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి



నెల్లూరు రూరల్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి) : తన నియోజకవర్గంలోని 29 పార్కు స్థలాలను కాపాడి, వాటికి ప్రహరీ నిర్మించినందుకు గర్వపడుతున్నానని, ఆ పార్కులకు స్థానికుల సూచన మేరకు పేర్లు పెడతామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఆయన కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడారు. చంద్రన్న పార్కుల బాట పేరిట తొలి దశ పనులు రూ.7 కోట్లతో పూర్తి చేసినట్లు చెప్పారు. రూ.100 కోట్ల విలువ చేసే పార్కు స్థలాలు కాపాడటం సంతృప్తినిచ్చిందని తెలిపారు. ఆయా పార్కు స్థలాల్లో రెండు వేల మొక్కలు నాటామని, వాటిని స్థానికులు కాపాడుకోవాలని కోరారు. పార్కులకు ఎవరి పేర్లతో నామకరణం చేయాలన్నది స్థానికులే నిర్ణయించి తనకు ఫోన్ ద్వారాగానీ, వాట్సాప్ ద్వారాగానీ తెలపాలని పిలుపునిచ్చారు. కార్యాలయానికి వచ్చి తనతోనే నేరుగా కూడా చెప్పవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, సాబీర్‌ఖాన్, హజరత్ నాయుడు పాల్గొన్నారు.

కాగా, రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సాధారణమని ఎమ్మెల్యే అన్నారు. అధికార పార్టీ ప్రజలకు పని చేయాలి, అందులో లోపాలుంటే ప్రతిపక్షం ఎత్తిచూపాలి, కానీ మరొక పద్ధతిలో విమర్శలు చేస్తుంటే మా వాళ్లే సమాధానం చెప్తారన్నారు. తానే సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వస్తే తీవ్రంగా ఉంటుందని, ఆ పరిస్థితి రాకూడదని తన రాజకీయ ప్రత్యర్థులు కోరుకోవాలంటూ తాజాగా మేయర్ దంపతులు చేస్తున్న విమర్శలపై పరోక్షంగా స్పందించారు.

ఘనంగా ఓరియంటేషన్ డే

కొడవలూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) :కొడవలూరు పంచాయతీ పరిధిలోని శ్రీవెంక టేశ్వర కాలేజీ ఆఫ్ ఫార్మసీలో ఓరియంటేషన్ డే గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ పీ గుణ శేఖర్ మాట్లాడుతూ ఫార్మసీకి భవిష్య త్తులో మంచి డిమాండ్ ఉంటుందన్నారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ లావణ్య అరోళ్ల మాట్లాడుతూ ఆరోగ్య రం గంలో ఫార్మ సీ విద్యార్థుల పాత్ర కీలక మన్నారు.

మొక్కజొన్న మార్కెట్ స్థిరీకరణకు చర్యలు

● అధికారులు, వ్యాపారులతో సమీక్షలో మంత్రి అచ్చెన్న

అమరావతి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మొక్కజొన్న రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులు నష్టపోకుండా, మార్కెట్‌ను స్థిరీకరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు. పౌల్ట్రీ, ఫార్మా, సీడ్ వ్యాపారులు ధర తగ్గించకుండా మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. గురువారం విజయవాడ క్యాంప్ ఆఫీస్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మొక్కజొన్న కొనుగోళ్లపై అధికారులు, వ్యాపారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. 'కనీస మద్దతు ధర కింద ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా ఖరీఫ్ మొక్కజొన్న సేకరణకు అనుమతివ్వాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపాం. మొక్కజొన్న సేకరణకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఆర్థిక శాఖను కోరాం. ఖరీఫ్‌లో 1,42,282 హెక్టార్లలో మొక్కజొన్న సాగవ్వగా, 8,18,753 టన్నుల ఉత్పత్తి అంచనా వేశామని పేర్కొన్నారు.

ప్రీ స్కూల్ కిట్లు వచ్చేశాయ్..!



: ప్రీ స్కూల్ కిట్లను పంపిణీ చేస్తున్న ఐసీడీఎస్ అధికారిణి సునంద

రాపూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): రాపూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యా లయంలో గురువారం ఐసీ డీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సునంద ఆధ్వర్యంలో అం గన్వాడీ కేంద్రాలకు ప్రీ స్కూల్ కిట్లను అందజేశారు. రోజూ అంగన్వాడీ కేంద్రాల్లో భాషాభివృద్ధి, సృజనాత్మకతపై చిన్నారులకు ఆసక్తి కలిగేలా ఉపకరణాలతో బోధించాలన్నారు. మెనూ ప్రకారం పిల్లలకు మిడ్ డే మీల్స్ అందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌజన్య, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై భారీ వాహనం



సంగం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ముంబాయి జాతీయ రహదారిపై గురువారం 74 చక్రాల ట్రాలీపై భారీ డ్రమ్ము తరలిస్తున్నారు. గ్యాస్ ఫ్యాక్టరీలో వినియోగించే ఈ డ్రమ్మును చెన్నై నుంచి గుజరాత్‌కు తీసుకెళ్తున్నట్లు, భారీ డ్రమ్ము కావడంతో సైకిల్ కంటే నిదానంగా తీసుకెళ్తనట్లు డ్రైవర్ తెలిపాడు.

త్వరలో డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక

● ఏఐసీసీ పరిశీలకుడు, తమిళనాడు ఎమ్మెల్యే హసన్ మౌలానా



మాట్లాడుతున్న ఏఐసీసీ పరిశీలకుడు హసన్ మౌలానా, పక్కన డీసీసీ అధ్యక్షుడు చేవూరు, నాయకులు

నెల్లూరు (వైద్యం), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని, ఇందుకోసం పార్టీ సూచనలు ప్రణాళికా బద్ధంగా అమలు చేయాలని ఏఐసీసీ పరిశీలకుడు, తమిళనాడు ఎమ్మెల్యే హసన్ మౌలానా పిలుపునిచ్చారు. గురువారం నెల్లూరులోని ఇందిరా భవన్‌లో సంఘటన సృజన్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ త్వరలో పార్టీ జిల్లా అధ్యక్షుని ఎన్నిక జరుగుతుందని, అందుకోసం అందరి అభిప్రాయాలు తీసుకుంటున్నామని చెప్పారు. డిసెంబరు 15లోపు పార్టీ జిల్లా అధ్యక్షుని ప్రకటన ఉంటుందని తెలిపారు. అలాగే అందరి అభిప్రాయాలు సేకరించి పార్టీ నగర అధ్యక్షుని ఎన్నిక కూడా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్‌రావు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పంటా శ్రీనివాసులు, పార్టీ జిల్లా అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి, సమన్వయ కర్త బుల్లిబాబు, నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు నామినేటెడ్ పదవులివ్వాలి

● ముదిరాజ్ మహాసభ గౌరవాధ్యక్షుడు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వెంకట నారాయణ ముదిరాజ్

నెల్లూరు(హరనాథపురం), నవంబరు 27(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని ముదిరాజ్‌లకు ఎమ్మెల్సీ వంటి నామినేటెడ్ పదవులలో తగిన ప్రాధాన్యమివ్వాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెంకట నారాయణ ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నెల్లూరులోని ఆ మహాసభ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 23 లక్షల మందికిపైగా ముదిరాజ్ కులస్తులు ఉన్నారని, వారి ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజ్‌లకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీరికట్టు వెంకట అభిలాష్‌ను నెల్లూరు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా నియమించారు. సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నారాయణమ్మ, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనకట్ల మోహన్, ఐ క్రాంతి, శ్రీనివాసులు, అంకయ్య, హరి, మల్లి పాల్గొన్నారు.

డిసెంబరు 22న 'హలో బీసీ-చలో విజయవాడ'

నెల్లూరు(హరనాథపురం), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీసీల హక్కుల సాధన కోసం డిసెంబరు 22న హలో బీసీ - చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బీసీ నవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శీలం వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం నెల్లూరులో బీసీ సంఘాల చర్చావేదిక జరిగింది. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బీసీ కులాల లెక్కలు లేకపోవటంతో 60 శాతానికిపైగా జనాభా ఉన్న బీసీ కులాల వారు నష్టపోతున్నారని చెప్పారు. జనగణనతోపాటు కులగణన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 50శాతం సబ్సిడీ రుణాలివ్వాలన్నారు. ఈ సమావేశంలో జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున, బీసీ నవచైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి దోనెపూడి కోటేశ్వరరావు, మోడెం నాగరాజు, డాక్టర్ మారెం సుధాకర్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కనకట్ల రఘురాం ముదిరాజ్ పాల్గొన్నారు.

మన్నేరులో పడి ఒకరి మృతి



ఒడ్డుకు తీసుకువచ్చిన మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ అంకమ్మ

ఉలవపాడు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మూడు రోజులుగా కనిపించడం లేదని గాలిస్తున్న వ్యక్తి గురువారం గ్రామానికి పక్కనే ఉన్న మన్నేరులో శవమై తేలాడు. పోలీసుల కథనం మేరకు...మండలంలోని మన్నేటికోట ఎస్సీ కాలనీకి చెందిన బక్కా ప్రభుదాసు (48) ఇంట్లో నుంచి వెళ్లి మూడు రోజులు అయింది. తన తండ్రి ఇంటికి రాలేదని కూతురు కళ్యాణి హైదరాబాద్‌లో బేల్దారి పని చేసుకుంటున్న తన అన్న కోటయ్యకు బుధవారం సమాచారం అందించింది. దీంతో కోటయ్య గురువారం ఉదయం గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులు, కాలనీవాసులతో కలిసి వెతుకులాడారు.ఈ క్రమంలో గ్రామానికి ఆనుకొని ఉన్న మన్నేరులో నీటిపై తేలాడుతున్నట్లు కనిపించడంతో కాలనీవాసులు మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. ఆ మృతదేహం తన తండ్రిదేనని కోటయ్య గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనాస్థలానికి వచ్చిన ఎస్సై అంకమ్మ మృతదేహాన్ని పరిశీలించి, జరిగిన సంఘటనపై కుటుంబ సభ్యుల నుంచి సమాచారం సేకరించారు. మృతుడు కొడుకు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి , మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం స్థానిక సీహెచ్‌సీకి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

నకిలీ కరెన్సీ రాకెట్ గుట్టురట్టు

నెల్లూరురూరల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : నకిలీ కరెన్సీ నోట్ల మార్పిడి భారీ రాకెట్‌ను నెల్లూరురూరల్ పోలీసులు రట్టు చేశారు. నలుగురు నిందితులతోపాటు భారీగా గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆ వివరాలను రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ గుంజి వేణు గురువారం రూరల్ పోలీసు స్టేషన్‌లో వివరించారు. నెల్లూరురూరల్‌లోని ధనలక్ష్మీపురం సమీపాన ఓ ఇంట్లో గంజాయి, నకిలీ కరెన్సీ నోట్ల మార్పిడి జరుగుతున్నట్లు అందిన సమాచారంతో పోలీసులు రెక్కీ నిర్వహించారు. అల్లూరు మండలం ఇస్కపల్లి పంచాయతీ కుర్రుల్లబ్బిపాలెంకు చెందిన ప్రధాన నిందితుడు మున్నా అలియాస్ అశోక్‌రెడ్డి అలియాస్ కార్తీక్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. మున్నా ఇచ్చిన సమాచారంతో ధనలక్ష్మీపురం వద్దనున్న ఓ ఇంట్లో ముత్తుకూరు బీసీ కాలనీకి చెందిన షేక్ రియాజ్, షేక్ ముస్తఫా, పిడతాపోలూరుకు చెందిన బెల్లంకొండ అనిల్ ఉండటాన్ని పోలీసులు గమనించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఇళ్లంతా సోదాలు చేయగా మార్పిడికి సిద్ధంగా ఉంచిన రూ.37.50 లక్షల నకిలీ కరెన్సీ నోట్లు, ప్యాకెట్ల తయారీకి సిద్ధంగా ఉంచిన 22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఓ కారును స్వాధీనం చేసుకోవాల్సి ఉండగా, కొన్ని స్కూటర్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులకే మస్కా!

● రక్షక భటులనే ట్రాప్ చేస్తున్న గ్యాంగ్‌లు
● సామాన్యులకు ఆశచూపి రూ.కోట్లు దోపిడీ
● నెల్లూరు, కావలిలో పెండింగ్‌లో కేసులు
● నాన్ బెయిలబుల్ కేసుల్లోనూ జరగని అరెస్టులు
● నెల్లూరు రూరల్ కేసులో రూ.6 లక్షల రికవరీ
● మిగిలిన డబ్బు ఇస్తామంటూ దొరకని వైనం



నెల్లూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : సామాన్యులు కష్టపడి సంపాదించుకున్న డబ్బును చిన్న ఆశచూపి నిలువునా దోచేస్తారు... ఆ డబ్బుతో విలాసంగా తిరుగుతారు... డబ్బులు అయిపోగానే మరొకరికి గాలం వేస్తారు... జిల్లాలో గత కొన్నేళ్లుగా 'ట్రాప్' గ్యాంగ్‌లు సామాన్యులను దోచుకోవడమే వృత్తిగా పెట్టుకున్నాయి. జిల్లావ్యాప్తంగా పోలీసు స్టేషన్లలో అనేక కేసులు నమోదయ్యాయి. జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలు, తెలంగాణల్లో కూడా ఈ ట్రాప్ గ్యాంగ్ ఆగడాలు శృతిమించుతున్నాయి. ఎన్ని కేసులు నమోదైనా ఈ గ్యాంగ్‌ల దోపిడీలు మాత్రం ఆగడం లేదు.

● నాన్ బెయిలబుల్ కేసుల నమోదు

ప్రస్తుతం నెల్లూరు, కావలిల్లో పలు నాన్ బెయిలబుల్ కేసులు ఈ దోపిడీ ముఠాలపై నమోదయ్యాయి.కొన్ని నెలల నుంచి ఆ కేసుల్లో పోలీసులకు దొరక్కుండా తిరుగుతున్నాయి. అత్యంత క్లిష్టమైన నేరగాళ్లను కూడా పట్టుకుంటున్న జిల్లా పోలీసులకు ఈ ట్రాప్ గ్యాంగ్‌లు ఎందుకు దొరకడం లేదన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ గ్యాంగ్‌లు పోలీసులకు కూడా 'ట్రాప్' వేశాయా..? అన్న చర్చలు జరుగుతున్నాయి. దోచుకున్న డబ్బు రికవరీ కాకపోతుండడంతో బాధితులు బోరుమంటున్నారు. ట్రాప్ గ్యాంగ్ చేతిలో రూ.50 లక్షలు మోసపోయిన ఓ బాధితుడు ఇటీవల ఆత్మహత్యకు ప్రయత్నించడం కలవరపెడుతోంది.

● రూరల్‌లో దోబూచులాట

నగర పరిధిలోని నవలాకులతోటలో పక్కా స్కెచ్ వేసిన ఓ ట్రాప్ గ్యాంగ్.. తిరుపతికి చెందిన ఓ డాక్టర్ నుంచి రూ.14.50 లక్షలు దోచుకుంది. డబ్బు దోచుకోవడమే కాక సదరు బాధితుడిని కొట్టి ఇంట్లో నుంచి బయటకు నెట్టేశారు. బయటకు చెబితే చంపేస్తామంటూ బెదిరించారు. ఈ విషయాన్ని సదరు డాక్టర్.. తనకు సన్నిహితులైన ఓ పోలీసు అధికారికి చెప్పడంతో అనధికార విచారణ జరిగింది. ఎవరెవరు డబ్బును దోచుకున్నారన్న విషయాన్ని పోలీసులు గుర్తించడంతో పాటు మీడియేటర్ ద్వారా రూ.6 లక్షలు కూడా రికవరీ చేశారు. ఆ తర్వాత నెల్లూరు రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇది జరిగి ఇప్పటికి రెండున్నర నెల కావస్తోంది. కానీ ఇంత వరకూ ట్రాప్ గ్యాంగ్‌లో ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదు. మిగిలిన డబ్బును కూడా రికవరీ చేసి బాధితుడుకు అందించలేదు. మీడియేటర్ ద్వారా సదరు గ్యాంగ్.. మిగిలిన డబ్బును తిరిగి ఇచ్చేస్తామంటూ బేరసారాలు ఆడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కానీ నెలలు గడిచిపోతున్నా డబ్బులు తిరిగి ఇవ్వకపోగా, ఇదే సమయంలో వేర్వేరు చోట్ల మరికొంత మంది సామాన్యులకు ట్రాప్ వేసినట్లు సమాచారం. ఇదే మాదిరిగా నెల్లూరు, కావలి పోలీసు స్టేషన్లలో మరికొన్ని కేసులు కూడా ఉన్నాయి. అయితే నెల్లూరు రూరల్ స్టేషన్‌లో నమోదైన కేసును లోతుగా విచారిస్తున్నామని రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు తెలిపారు.

● దృష్టి పెడితేనే..!

నెల్లూరులో రౌడీషీటర్ల వ్యవహారాలు రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేగడంతో పోలీసులు కఠినంగా వ్యవహరించారు. రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపడంతో పాటు వీరందరినీ జైళ్లకు పంపారు. రెండు నెలల పాటు ఈ ప్రక్రియ నిర్విరామంగా సాగడంతో ఇప్పుడు నెల్లూరు ప్రశాంతంగా ఉంది. అయితే ఇప్పుడు తక్కువ ధరకు బంగారం పేరుతో ఆశచూపుతూ సామాన్యులను నిలువునా దోచుకుంటున్న గ్యాంగ్‌లు పెచ్చుమీరుతున్నాయి.

పొలం వివాదమే హత్యకు కారణం..!?

● హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



కావలి ఏరియా ఆసుపత్రిలోని మార్చురీలో ఉన్న ప్రసాద్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తదితరులు

జలదంకి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతలపాలెంలో బుధవారం జరిగిన టీడీపీ నేత గొట్టిపాటి ప్రసాద్‌నాయుడు హత్యకు పొలం వివాదమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కేసును పోలీసులు పలుకోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు సుపారీ గ్యాంగ్‌ను ఉపయోగించినట్లు ప్రచారం జరుగుతుండగా, వీరిలో కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కోళ్ల కోసం వచ్చిన ఇద్దరు వ్యక్తులే హత్యకు పాల్పడ్డారని పోలీసులు ప్రాథమిక నిర్ధయానికి వచ్చారు. వారిని గత రాత్రి ప్రకాశం జిల్లా పరిసరాల్లో అదుపులోకి తీసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించి, అదుపులోకి తీసుకున్నారని సమాచారం. హత్యకు పాల్పడిన ఇద్దరుతో పాటు, వారికి కాపలాగా మరో నలుగురి వెంట వచ్చారనే ఆరోపణలు వినవస్తున్నాయి. వీరందరినీ అదుపులోకి తీసుకుని విచారించిన అనంతరం పోలీసులు హత్యలో ప్రమేయం ఉన్న వారందరినీ మీడియా ముందు హాజరుపరిచే అవకాశం ఉంది. కావలి ఏరియా వైద్యశాలలో గురువారం ప్రసాద్‌నాయుడు మృతదేహానికి పోస్టుమార్టం జరిపారు. అనంతరం మృతదేహాన్ని మార్చురీలో ఉంచారు. ప్రసాద్ కుమార్తెలు విదేశాలలో ఉండడంతో వారు శుక్రవారం ఉదయానికి గ్రామానికి చేరుకున్న అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

● ఘటనాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రసాద్ హత్యకు గురైన కోళ్లఫారం ఉన్న ప్రదేశాన్ని గురువారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పోలీసు అధికారులతో కలసి పరిశీలించారు. హత్యోందతాన్ని కలిగిరి సీఐ వెంకట నారాయణ, ఎస్ఐ లతీఫున్నీసాలు ఎమ్మెల్యేకి వివరించారు. తదుపరి అక్కడి నుంచి ఎమ్మెల్యే కావలి ఏరియా వైద్యశాలకు చేరుకుని మార్చురీలో ఉన్న ప్రసాద్ మృతదేహాన్ని పరిశీలించారు. ప్రసాద్ సోదరుడు వెంకటేశ్వర్లునాయుడుని ఓదార్చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లునాయుడు హత్యోందనాన్ని, జరిగిన తీరును వివరించారు.

● వంటేరు విచారం

టీడీపీ నేత ప్రసాద్‌నాయుడు హత్యకు గురవడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ హత్య వెనుక ఎంతటివారున్నా తగిన శిక్ష పడేలా పోలీసులు కఠిన చర్యలు బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

డీసీసీబీలో పలువురికి పదోన్నతులు

నెల్లూరు (హరనాథపురం), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో (డీసీసీబీ) పనిచేస్తున్న పలువురికి పదోన్నతులు కల్పించారు. చీఫ్ మేనేజర్‌గా పనిచేస్తున్న పి. శ్రీనివాసమూర్తికి ఏజీఎంగా, మేనేజర్ ఏ.ఫణీంద్రకు చీఫ్ మేనేజర్‌గా, స్టాఫ్ అసిస్టెంట్ షేక్ షఫీకి అసిస్టెంట్ మేనేజర్‌గా పదోన్నతులు లభించాయి. పదోన్నతులు కల్పించే విషయంలో పారదర్శకత పాటించిన చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డికి, సీఈఓ శ్రీనివాసరావుకు నెల్లూరు జిల్లా కేంద్ర సహకారబ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కుమార్‌పాల్, నాయకులు గౌస్‌బాషా, మహేష్ తదితరులు అభినందనలు తెలిపారు.

30న అండర్-12 క్రికెట్ జట్ల ఎంపిక

నెల్లూరు(విద్య), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఉన్న క్రికెట్ క్రీడా ప్రాంగణంలో ఈనెల 30వతేదీ అండర్-12 జిల్లా బాలుర జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాజశేఖర్‌రెడ్డి, కే.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు 2013 సెప్టెంబరు 1 తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. ఆసక్తి కలిగి హాజరయ్యే క్రీడాకారులు తమ సొంత క్రికెట్ కిట్‌లతో వైట్‌డ్రస్ కోడ్‌తో ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 8 గంటలకు హాజరు కావాలన్నారు.

కొబ్బరి అభివృద్ధి సంస్థ సభ్యుడిగా ఉద్యానశాఖ డైరెక్టర్

అమరావతి, (ఆంధ్రజ్యోతి): కొచ్చిలోని జాతీయ కొబ్బరి అభివృద్ధి సంస్థ అధికారిక సభ్యుడిగా రాష్ట్ర ఉద్యానశాఖ డైరెక్టర్‌ను ప్రభుత్వం నామినేట్ చేసింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

విద్యార్థుల అభ్యాసన పెంపునకు పాల్‌ల్యాబ్‌లు దోహదం



హెచ్ఎంలకు ట్యాబ్‌లు అందిస్తున్న ఏపీసీ

నెల్లూరు(విద్య), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల స్వీయ అభ్యాసన సామర్థ్యాలను పెంపునకు పాల్ ల్యాబ్‌లో ఎంతో దోహదం చేస్తాయని సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డీ.వెంకటసుబ్బయ్య అన్నారు. జిల్లాలోని పదకొండు పీఎంశ్రీ పాఠశాలలకు నగరంలోని దర్గామిట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలకు గురువారం ట్యాబ్‌లను, మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడతూ తరగతి గది బోధనలో సమస్యలను అధిగమించి స్వీయ అభ్యసనం ద్వారా వెనుకబడిన విద్యార్థుల విద్యా సామర్థ్యాల పెంపుకోసం పర్సనాలిటీ అడాప్టివ్ లెర్నింగ్ పాల్ ల్యాబ్‌లు ఉపయోగపడతాన్నారు. జిల్లాలో తొలి విడతగా 72వ రెండవ విడతలో 33 పాల్ ల్యాబ్‌లు అమల్లో ఉండగా, మరో పదకొండు పీఎంశ్రీ పాఠశాలలకు నూతనంగా జిల్లాలో మంజూరు చేశామన్నారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు గణితం, తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లలో బోధనకు పూర్తి సమాచారం నిక్షిప్తమైన 330 ట్యాబ్‌లను నేడు పాఠశాల్పజీఅందించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఈఓ నాయక్, పాల్ డీఎన్‌వో సుధీర్‌బాబు, ఎంఈవో మురళీధర్, ఏపీవో ప్రసాద్, ఏఎస్‌వో ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉలవపాడు, (ఆంధ్రజ్యోతి): ఉలవపాడు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు సంబంధించిన 11కేవీ ఫీ డర్ మరమ్మతు పనులు శుక్రవారం చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉలవపాడు, కొల్లూరుపాడు పరిసర ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు ఉండదన్నారు.

బడిపిల్లలకు రవాణా భత్యం

● ప్రభుత్వ స్కూళ్లలో హాజరు పెంచడమే లక్ష్యం
● 1380మంది విద్యార్థులకు రూ.41.40లక్షల విడుదల



మనుబోలు ఉన్నత పాఠశాలకు ఆటోలో వస్తున్న గ్రామీణ విద్యార్థులు

మనుబోలు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల విద్యార్థుల రవాణా సౌలభ్యం కోసం ప్రభుత్వం 1380మంది విద్యార్థులకు రూ. 41.40లక్షలు తొల్లి విడతగా విడుదల చేసింది. ఈ నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి జమ అవుతాయి. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నిరంతర చదువుకు ఈ పథకం ఎంతో దోహదపడుతుంది. గ్రామీణ ప్రాంత, వెనుకబడిన కుటుంబాల ఆర్థిక పరిస్థితుల కారణంగా బడులకు దూరంగా ఉండేవారు. గ్రామీణ ప్రాంతాల్లో బడులకు దూరంగా ఉండేవారిని, డ్రాప్‌అవుట్స్‌ను తిరిగి బడుల్లో చేర్పించేలా, ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచేలా ఈ పథకంను ప్రభుత్వం తీసుకువచ్చింది. దీంతో విద్యార్థులకు రవాణాభారం తగ్గి, నిరంతరం చదువుకునేందుకు ప్రభుత్వం ఈ అవకాశాన్ని కల్పించింది. పేదవిద్యార్థుల బాగోగుల కోసం ప్రభుత్వం తల్లికి వందనం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, ఉచిత మధ్యాహ్న భోజనం, రవాణాభత్యం ఇలా ప్రతి ఒక్కటి విద్యార్థులకు ఉచితంగా అందిస్తూ వారి భవిష్యత్తుకోసం ఎన్నో పథకాలను తీసుకువస్తున్నది.

● తొలివిడతగా...

జిల్లాలోని 1380 మంది విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి రూ. 3 వేలు చొప్పున వారి తల్లుల ఖాతాలకు జమ చేశారు. స్థానిక ఆటోల సహకారంతో పిల్లలు చదువుకునేందుకు మనుబోలు బాలుర ఉన్నత పాఠశాలకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వస్తున్నారు. మండలంలో ప్రాథమిక పాఠశాలలే కాకుండా, ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు రవాణాభత్యంను పొందుతున్నారు.

ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తున్నాం

ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేట్ పాఠశాలల వైపు చూసే విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఉత్తమ విద్యాబోధన,వివిధ సంక్షేమ పథకాలతో ప్రభుత్వ బడుల వైపు ఆకర్షితులవుతున్నారు. ప్రతి తరగతిలో హాజరు సంఖ్య పెరిగింది. ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి పథకాలను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, చక్కగా చదువుకుని భవిష్యత్తులో వారి ఆశయాలను నెరవేర్చుకోవాలి.

- వెంకటసుబ్బయ్య, ఏపీసీ, ఎస్ఎస్ఏ

సైబర్ నేరగాళ్ల ఉచ్చు

● బాధితుడు ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకుడు
● నాలుగు విడతలుగా రూ.35 వేల జమ
● ఆపై పోలీసులమంటూ హెచ్చరిక
● ఖాతాలో కనిపించని నగదు



సీసీ పుటేజీలో రికార్డు అయిన యువకుడి (ఫైల్)

సంగం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గాంధీ జనసంఘంలో ఓ ఇంటర్‌నెట్ సెంటర్ యువకుడు సైబర్ నేరాలకు మోసపోయాడు. బాధితుడి వివరాల మేరకు, గ్రామంలో కే. కృష్ణ ఇంటర్నెట్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. గురువారం ఉదయ 8 గంటల సమయంలో ఓ యువకుడు వచ్చి ఫోన్ పే చేస్తా నగదు ఇస్తావా.. అని అడిగాడు. నాలుగు విడతలుగా రూ. 1500, రూ.27వేలు, రూ.3వేలు, రూ. 3500 చొప్పున రూ.35 వేలు వేశాడు. ఆ తర్వాత కృష్ణ సదరు యువకుడికి రూ.35 వేల క్యాష్ ఇచ్చాడు. యువకుడు వెళ్లిన కొంతసేపటికి గుర్తుతెలియని ఓ యువకుడు 96208 71276 నంబరుతో ఫోన్ చేసి మీ ఖాతాకు క్యాష్ వేశారు. డబ్బులు వెనక్కి వేయకపోతే పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదవుతుందని బెదిరించారు. అయితే బాధితుడు ఫోన్‌పే వేశారు, క్యాష్ ఇచ్చానని చెప్పాడు. మధ్యాహ్నం తరువాత ఖాతాలో బ్యాలెన్స్ చూడగా గతంలో ఉన్న రూ.9000 మాత్రమే ఉంది. యువకుడు వేసిన రూ.35 వేల నగదు మాయమయింది. ఏదో మోసం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేయడానికి బయలుదేరుతుండగా సాయంత్రం 4 గంటల సమయంలో అదే ఫోన్ నెంబర్ నుంచి ఫోన్ చేసి మీ మీద కేసు నమోదయిందంటూ బెదిరించాడు. తన ఖాతాలో డబ్బులు జమ కాలేదని, తానే పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళుతున్నా.. అక్కడే తేల్చుకుందాం రా... అని కృష్ణ చెప్పడంతో ఫోన్ కట్ అయింది. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పొగాకు సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

లింగసముద్రం, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): పొగాకు సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కందుకూరు పొగాకు బోర్డు రెండవ వేలం కేంద్రం నిర్వహణాధికారి చంద్రశేఖర్ చెప్పారు. పొగాకు నారు, పంటపై మాగుడు, నారుకుళ్ల తెగుళ్ల ఆశించకుండా అధికారులు సూచించిన విధంగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సీనియర్ గ్రేడింగ్ అధికారి రాజగోపాల్ మాట్లాడుతూ పొగాకు రైతులందరూ అంతర్జాతీయ పొగాకు మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొని యాజమాన్య పద్ధతులు పాటిస్తూ తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ నాణ్యమైన పొగాకు పండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ మేనేజరు విజయ్‌కుమార్, జీపీఐ మేనేజరు సుబ్బానాయుడు, క్షేత్ర సాంకేతిక సహాయకులు కార్తీక్, రైతులు పాల్గొన్నారు.